గూడితనకుఁగల, కోర్కె హాలాస్యేశుసన్నిధియం దిట్లు,విన్నవించెఁ ।
బరమేశభాస్కర, పద్మాసనకపాలరాజితహస్తప, రాపరతర । జం
గమస్థావర,సకలభూతోద్భవస్థితిలయకారణ, దేవదేవ ॥ (గీ) కాం
చనసభాస్థలమ్మున, ఘననటనము । నియతిమై నవలోకించి, నిత్యమే
ను । గుడుచువాఁడను బోనమి,య్యెడను స్వామి । యేమిసేయుదు
ననుడును,మేశ్వరుండు॥ ౬౧॥(సీ) అరయునీహాలాస్య, మధికంబ దెట్లన్న
విశ్వరూపుఁడగున,వ్విధికి ద్వాద । శాంతమైతగియుండుకా నాచిదంబ
రముహృదాకాశనామక, మనివచింపఁ ।బడియెఁ గావునఁజిదం, బర
మునకంటె నీక్షేత్రమెక్కువయయి, చెలఁగునిందు । భుక్తి ముక్తిక
రమ్ము,పూర్ణేష్టసిద్ధి దమ్మద్భుతతాండవ, మయ్యోవరము॥ (గీ) ద్వాద
శాంతకదంబపాదపవనమునఁ। గానుపించెదఁ గనుభావ్య, కార య
నుచు । భవుఁడు పల్కఁబతంజలి, పరమభక్తి । విన్నపముచేసె నీ
రీతి,వినతుఁడగుచు॥ ౬౨॥(వ) జీవన్ముక్తిపురీశ్వరా విశ్వరూపబ్రహ్మకు
హాలాస్యక్షేత్రంబు ద్వాదశాంతస్థం బనియుఁ జిదంబరంబు హృత్పుం
డరీకంబనియు నానతిచ్చితిరి కైలాసప్రముఖముఖ్యక్షేత్రంబులవ్విధాత
యందే యాధారంబుమై నున్నయవి మాకుం గృపతో నెఱింగింపు మన
సుందరేశ్వరుం డిట్లనుఁబతంజలీనీవడిగినప్రశ్నంబు జగద్ధితంబు దానిం గ్ర
మంబునఁ దెలియం జెప్పెదబుద్ధిమంతుఁడవు బ్రహ్మాండంబంతయు బ్రహ్మ
స్వరూపంబుగ నెఱుంగునదియందుఁ గట్యధఃప్రదేశంబునఁ బాతాళా
ది సప్తలోకములును దనూర్ధ్వంబున భూరాది సప్తలోకమ్ము లున్న
యవివానివివరించెద నంగుష్ఠమం దతలము ప్రపదమందు వితలము గు
ల్ఫమందుసుతలము జంఘయందుఁదలాతలము జానుదేశమందు మహాత
లము నూరుమధ్యమందు రసాతలము నూరుమూలమందుఁ బాతాళంబు
నున్నవి మూలాధారమందు భూలోకమ్మును స్వాధిష్ఠానమందు భువ

ర్లోకమ్మును మణిపూరమందు సువర్లోకమ్మును హృత్పుండరీకమందు మ
హర్లోకంబును విశుద్ధస్థానమందు జనలోకము నాజ్ఞాస్థానమందుఁ దపో
లోకము బ్రహ్మరంధ్రస్థానమందు సత్యలోకమునున్నయవి సర్వలోకం
బులందున్నమల్లింగంబులు భక్తానుగ్రహార్థంబై మూలాధార మందున్న
భూలోకమందు నాయాసతిమెయి నెల్లప్పుడు దర్శనంబిచ్చునవి బుద్ధిమం
తుండగువాఁడు భూరాది సప్తలోకములయందాయా యాధారముల
యందున్నమదీయలింగంబులనుదనశరీరమందట్లనెయున్నట్లుభావించునది
బ్రహ్మకుమూలాధారస్థానమ్ము కమలాలయమ్మని నుతికెక్కినచ్చట నేను
త్యాగరాజ నామధేయుండనై యాదరంబునవసించుచున్నవాఁడ విధా
తకుస్వాధిష్ఠానమ్ము గజారణ్యంబయ్యెనమ్మహాస్థలంబున జంబునాథుం
డనైనివసించుచున్నాఁడను ద్రుహిణునకు మణిపూరస్థానంబరుణాచలం
బయ్యెనయ్యెడభక్తాభీష్టసిద్ధిపొంచె ననలాచలనాథుండనై వసించువాఁ
డధాతకుహృత్పుండరీకస్థానంబుచిదంబరంబయ్యెనందు సభాపతినైయ
భీష్టములొసంగువాఁడ విరించికివిశుద్ధస్థానంబు దక్షిణకైలాసంబయ్యెన
చ్చోఁగాళహస్తీశ్వరుండనై యున్నాఁడ హిరణ్యగర్భుని యాజ్ఞాస్థాన
మ్ముకాశినాఁబడునందు విశ్వనాథుండనై ముక్తినిచ్చువాఁడ బ్రహ్మకు
బ్రహ్మరంధ్రింబుకైలాసం బనిపల్కంబడెనచ్చోట శ్రీకంఠపరమేశుండ
నైనిరంతరంబుదర్శనం బిచ్చువాఁడబ్రహ్మకు నీహాలాస్యక్షేత్రం బాధా
రాతీతమ్ము నవ్యక్తమ్ము ద్వాదశాంత గతమ్ము నయ్యెనందు సర్వాను
గ్రహతత్పరుండనై సోమసుంద రాఖ్యచే వసించువాఁడ జీవన్ముక్తిపుర
మ్ముశివస్థానములలో నాదిభూతంబయిన కతంబునవిశిష్టంబుం బరమా
ద్భుతంబునయ్యె నయ్యాదిబ్రహ్మప్రళయమందు మదీయస్థానంబునందుం
డెడినిజగత్తునకునాయట్ల మదీయ క్షేత్రంబులకు హాలాస్యంబుమూలకా
రణంబుమఱియు మదీయమూర్తులలోఁ దాండవ పండితయను నదిస్థాన

విశేషంబు వలనఁ బరమపావనిగాఁ బిల్కంబడె నాయది యత్యంతమహతియు శుద్ధయు వేదాంతప్రతిపాదితయు నయ్యె నిఖిలాధారంబులలో ద్వాదశాంతంబు మహత్తరంబు ద్వాదశాంతం బయిన హాలాస్యమండలితాండవం బెక్కుడయ్యె ద్వాదశాంతస్థంబు నవ్యక్తంబు జ్యోతిర్మయంబునవాదియు యోగిధ్యానగమ్యంబునగు మత్తాండవంబచ్చోట భావించునదియిట్టి మహాన్నృత్తంబు తత్త్వాతీతరంబుఁబరతరంబు నిష్కళంబుసకళంబున య్యెడిని బతంజలీదర్శింపు దగ్నింపుమనివచించి సుందరేశ్వరుండు తాండవతత్పరుండై ప్రాసాద పురోభాగంబున మంటపమందున్నసభను సంకల్పమాత్రమ్మున రజతమయంబుగా నొనర్చి రత్నవిచిత్రవేదికపయింగ్రాలు మణిఖచితసువర్ణపీఠంబున రోషారుణితాక్షుసపస్మారరాక్షసునిబోరగిలం బడవైచివానిపై లోకభయప్రదమ్మగు దక్షిణపాదంబిడి యనుగ్రహాకరంబైన వామపాదంబించుక వంచిపైకెత్తినటియించుచు నత్యంత సుందరాకారుండు దశభుజవిరాజితుండునై యభయహస్తమ్ముచే శూలమ్మునువరదహస్తమ్ముచే సర్పపాశమ్మును డమరువుశరముఖడ్గముఁ బరశువు దక్షిణకరంబులధరియించి యగ్నియుఁగార్ముకమ్ము ఖేటమ్ము దండమ్ము వామకరంబులందాల్చి గంగాచంద్రకళావిరాజితకపర్దవంతుండు భుజంగయజ్ఞోపవీతుండుఁ ద్రిలోచనుండు శరచ్చంద్రాంశుధవళుండు సర్వాభరణ భూషితుండునై మహాదేవుండు తాళమ్ము ఘటించుదేవితోడఁ బతంజలివ్యాఘ్రపాద ప్రముఖమునీశ్వరులకుం బ్రత్యక్షంబుగ నిజతాండవమ్ముఁజూపె వారును బులకితగాత్రులు సానందజలలోచనులునై రందుఁబతంజలి భక్తిమెయినిట్లు వినుతించె ॥ (పంచచామరవృత్తపంచకము) నుతంగజాసురప్రశస్త,మస్తఖండనక్షమా । ప్రతాపవహ్నిదగ్ధశత్రు,పట్టణేంధనవ్రజా । రతీశదాహకృద్దృగంశు,రాజిరాజి తాళికా । సతీశ నీకుఁ గేల్మొగుడ్తు,

సంతతంబు శంకరా॥ ౨౩ ॥ స్వతఃపవిత్రగాంగభంగ,చంద్రఖండశే
ఖరా । పతంగపంకజాతవైరి, పావకోజ్జ్వలేక్షణా । శతారిఘోర
పాపగర్వ,శాంతికృత్కృపారసా । సతీశ నీకుఁ గేల్మొగుడ్తు, సంత
తంబు శంకరా॥ ౨౪ ॥ చతుర్ముఖానసాబ్జవేద,చారుగీతభూతపుఁ
డా । చతుర్భుజానుజాశరీర,సక్తరమ్యగాత్రుఁడా । చతుర్విధార్థ
దానశౌండ,సౌమ్యనృత్తరూపుఁడా । సతీశ నీకుఁ గేల్మొగుడ్తు, సంత
తంబు శంకరా॥ ౨౫ ॥ అతిప్రగల్భవీరభద్ర,హస్తివైరినాదగ। జిత
త్రపభీతదక్షయాగ,సేవ్యదేవతావళీ । గతిప్రదాయశేషలోక,కాండ
నిత్యసాక్షి యో । సతీశ నీకుఁ గేల్మొగుడ్తు, సంతతంబు శంకరా ॥
౨౬ ॥ పితామహాదిపూజితాతి, పేశలాంఘ్రిపంకజా । హితోప
దేశరక్తతావ, నీశపాండ్యసంతతీ । జితేంద్రియాఘతాపసేంద్ర, చి
త్తవారిజాలయా । సతీశ నీకుఁ గేల్మొగుడ్తు, సంతతంబు శంకరా॥
౨౭ ॥ (సీ) అని మహాదేవున,త్యంతసుందర తాండవుని బతంజలి భ
క్తి, వినుతి సేసి । సాఁగిలి మ్రొక్కి,ని,శ్చలుఁడయియున్నంతఁ దాండ
వమూర్తి యా,తపసి కనియె । లెమ్ము లెమ్ము పతంజ,లీ కోర్కె
లొసఁగెద వేఁడుము వేఁడుము, వేఁడు మంచుఁ । బలుకుడు నాతం
డు,భవుని వాక్యము విని యతివేగమున లేచి, యనియె నిట్లు॥ (గీ) దే
వదేవమహాదేవ, దేవవంద్య । తత్త్వమై నట్టి నీచిత్ర,తాండవంబు। గా
నఁ గోరెద నెప్పుడుఁ, గన్నులఁగక । దర్శన మొసంగు మీరీతిఁ,
దాండవేశ ॥ ౨౮ ॥ (సీ) మున్ను చిదంబర,మున వ్యాఘ్రపాదుం
డునేశివగంగను, నీళ్ల నాడి । నిత్య కృత్యంబులు, నియతిమైఁ దీర్చి
మూలనాథంబైన,ముఖ్యలింగ । మర్చించి చిరకాల,మాసభానాథుని
హృదయాంబరమున ధ్యా,నించిసుఖము । పడియుంటిమప్పుణ్య,పరిపాక
మునఁ జేసినీచేయఁబడినయీ,నృత్యవరము॥ (గీ) నేనునాసఖుండు,నీతర

మునీంద్రులు। నేఁడుగంటిమిచోట, నీదుకృపను । గాన నేము దీనఁ, గడుఁ గృ
తార్థులమైతి। మింకఁ గోరుదగ లేదొ, కించుకైన॥ ౭౯॥ (చ) అనవిని సుందరే
శుఁడు ద,యాయుత మానసుఁడై పతంజలిం । గనియనె నీవరించిన
ది,గల్గిను సందియ మేలనీవుమ । ధ్యనపదభక్తి గల్గి సత,తంబును భ
క్తవరుండవౌదు గో । రినదిమదీయ భక్తులకుఁ, దృప్తికరంబుగ నిత్తు
నెద్దియున్॥౮౦॥ (గీ) నాకువ్రతమిది సతతంబు, నాదు నృత్త । త
త్పరంబగుమూర్తిని, ద్వాదశాంత । పదములోపలఁ గుదిరిచి, ముద
ముతోడ । నీవునాదండ నుండుము, నిర్మలాత్మ॥ ౮౧ ॥ (వ) వెం
డియు నెల్లజగంబులలో హిరణ్యగర్భుండు వరేణ్యుండు బ్రహ్మకంటె
విష్ణువు విష్ణునికంటె హరుండు హరునికంటె నీశ్వరుండు నీశ్వరునికం
టె సదాశివుండు సదాశివునికంటె బిందువు బిందువుకంటె నాదం
బు నాదంబుకంటెఁ బరశక్తియుఁ బరశక్తికంటె శివుండు నుత్తరోత్త
రంబుగ శ్రేష్ఠులై రీనవతత్వమ్ము లేవస్తువునందు లీనంబు లగుచున్నవో
యయ్యది ద్వాదశాంతస్థంబుఁ బరమానంద తాండవంబు దానం జేసి
తాండవమూర్తికంటెఁ బరంబెందునొకింతయు సత్యంబుగ లేదయ్యె న
నిబుద్ధిమంతుండు తలంచి పెఱవాని నెల్లవీడ్కొని భుక్తిముక్తుల పొంటె
దానిభావించునది సూక్ష్మపంచాక్షరాహ్వయంబైన ప్రణవరూపమహా
మంత్రంబునకును సృష్టిస్థితిలయానుగ్రహతిరోధానంబు లని యెడుపంచ
కృత్యంబులం జేయు తాండవమూర్తికిని వాచ్యవాచక సంబంధంబు ని
త్యంబిందుసందియంబు వలదు గావున సమష్టిభూతంబైన వేదమూ
లమంత్రంబున కర్థంబేనయైతి నింక వ్యష్టిభూతమంత్రంబుచే బ్రహ్మాది
దేవతలువచింపఁ బడిరి ద్వాదశాంతమైన మత్క్షేత్రమందీనా తాండవంబు
క్షణకాలంబు ధ్యానించు వారందఱుజీవన్ముక్తు లయ్యెదరు మఱియు నె
వ్వాఁడేని జన్మమధ్యంబున నేకవారంబు దీనిం గాంచునో వాని కాయు

రారోగ్యసంపదలం దద్దయునొసంగువాఁడ మాసోత్తమంబగు మార్గ
శీర్షమందునస్మదీయంబైన యార్ద్రియందుభానూదయవేళ హేమాబ్జి
నినాప్లవించి యుచ్చోదీనింగనుఁగొన్నయన్నరుండు సర్వపాపవిముక్తుం
డైయిహంబందెల్లభోగంబులంగుడిచియంతంబున సాయుజ్యంబుఁగొంచుఁ
గలండు॥ (చ) అనుదినముఁ హిరణ్యకమలాకరమందు మునింగిమీన
లో । చననుమదీయలింగమును శ్రద్ధసెలంగఁ బ్రదక్షిణాదులం । దే
నువుచుమంతుపాంతరము నంగల వెండిహజారమొంది మ । ద్ఘనవిను
తస్వరూపమగు తాండవరూపము గాంచిమ్రొక్కుచుఁ ॥౮౨॥ (క)
వేయునుమతి నెనిమిదిప । ర్యాయములటు నాదుమంత్రరాజము భ
క్తి । న్నామెదురఁ జపియించిన । నాయురుమతి యపహ్యతాఘ
లాఘచయుఁ డగుఁ ॥ ౮౩ ॥ (వ) వెండియుఁ బుష్యమాసగతా
ర్ద్రానక్షత్రమందు స్నానాదినియమంబు ప్రక్రమించి సంవత్సరాంతం
బునంతయుసమాప్తిం జేసెనేనివిద్యార్థికి విద్యయుఁ గన్యార్థికిఁ గన్య
యుఁబుత్రార్థికిఁ బుత్రుండునులభించు రోగియు నరోగి యగ్యెడిని ॥
(క) ఏదైనకామము గోరుచుఁ । బాయని నియమంబుతోడ వర్షవ్రత
ముం । జేయునొ యానరుఁ డంతట । నాదైనకామంబుఁ బడయు
హర్షముతోడఁ॥ ౮౪ ॥ (క) పావనచరితా యీమ । జ్జీవన్ముక్తి
పురమంద శేష సుఖంబుల్ । నీ వనుభవించి తద్దయు । నావలము
క్తుండవౌదు వలమర లేమిఁ॥ ౮౫ (సీ) అతిరహస్యంబైన యుత్తమ
త్తాండవమిదియొకపరి కాంచి రేని జనులు । సంసారభీకర సాగరం
బుతరించి యఖిలసుఖంబుల నందు వారు । నీచేఁగనంబడు నిరతం
బు నిద్యోడనియ్యది యనివచియించి సదయ । దృష్టిం బతంజలి నీ
క్షించియత్రటి నందఱ భుజియింప ననిపెశిపుఁడు॥ (గీ) వాటుచ్ఛో
తఁగదంబవనమ్ముసందు । రజతసభఁ జిత్సదానందరమ్యమైన । యు

ద్భుతవు తాండవముగన, నద్యోమానీ । వృషభులార గతాశేష,వృ జీనులార ॥ ౮౬ ॥ (క) వినువారు సదువువారగు । మనుజుల కఖిలార్థ ములను ,మానకొసఁగు శం । భునియాఅవలీల నునే । వినిపించితి మీకు వేద,విత్తములారా॥ ౮౭॥

—* ఏడవలీల. *—

సీ॥ ఏలీలచే సుంద,రేశుండు పక్వంబు లైనవి కానివి, యగు పదార్థ । రాసుల వివిధాన్న, రాసుల భుజియింపఁ గుండకుడికితుత్తు, గూర్చె దాని । నెఱిఁగింతు వినుఁడు మా,నీంద్రు లమ్మెయిఁ బతంజలిలోనుగా శివ,జ్ఞానదక్షు । లవని పాలురు పన్న, గాధీశ్వరులు ముని శార్దూలురు సమస్త,సచివు లితర ॥ (గీ) జనములు తదుత్సవమున భో,జన మొనర్ప । నర్హులగు వారు స్వస్వోచి,తాసనములఁ । గూరుచుండఁగ వారికిఁ, గూరలన్న । మాదిగాఁ దెచ్చియిడిరప్పు,డాదరమున॥౮౮॥ (ఉ) పాయసముఖ్యభక్తములు, పాత్రములంగొని తెచ్చి పెట్టఁగా । నాయవి షడ్రసాన్వితము, లాజ్యము తోడను గూర్చి మెక్కివా । రాయతపుణ్యులార చెలు,వైన విడెంబుల నందితృప్తులై । పాయని తావిగంధమును, బాగుగఁబూసిన మేను లొప్పఁగన్ ॥౮౯॥ (ఉ) వారలు శంభుదేవునికి, వందనముంబొనరించి తద్దయుం । జారువిభూష ణాదులను, సత్కృతులై తమయిండ్ల కేగుడున్ । సారస సన్నిభాననల, సచ్చపలాంగిమహావిభూత్యహం । కారసమేతశంకరుని, కాంతతటాతక వేడ్కమీఱఁగన్॥౯౦॥(గీ) మణిమయంబైన మంటపము మధ్యమందు । జననితోడ సుఖంబుండు,సమయమందుఁ । బాకశాలాధికారు ల,ప్పుడఁటి యెదుర । నిలిచి కేల్మోడ్చి వినతులై, పలికిరిట్లు॥౯౧॥(సీ) చంద్రాన్వయలలామ, శంకరస్వామా హనాకారయేము నీ,యాజ్ఞఁజేసి । బహుళ ధాన్యంబులఁ, బప్పుతోఁ గూడను వండితిమ

ద్దియె,వ్వరుగుడిచినఁ । దఱుఁగాకయున్నది, తాను భూతేశుండు హి
తసేవకులతోడ, నిటకువచ్చు । నని తదర్థంబుగ, నతికుతూహలమున
సోపస్కరంబుగ, నేవుమీఱఁ॥ ౯౧॥(గీ)జేసినట్టియన్న,రాసులుగొప్పలై।
యున్న వెలమిఁగుడువ,నొక్కకొంద। తైనఁబురుషులిటకు,వరుగుదెంచు
రెంచుంక।ననుడువారివాక్య,మాలకించి॥ ౯౨॥(క)ఉల్లసితాస్యతటాతక।
వల్లగువేగమున లేచి,పిఱుఁదం జెలిపిం । డల్లన రాఁజని వంటక । మె
ల్లన్నిగులుట్లనుజూచి, యెదఁజింతిలుచున్॥ ౯౩ ॥ (వ) అట్లద్దేవి ధ
వునికడకేగి మృదువచనంబులతో స్వామీమునీంద్రు లెల్లరుంగుడిచి చని
రిభవదీయగణంబుల కొంచె బహువిధాన్నంబులు పచితంబులయ్యె న
య్యవియెవ్వనికిడు దానఁ దోడ్తోఁ బదార్థంబెల్లఁజెడియెడి నావుడునో
సుందరియూత్పీడితుండు మదీయుండేవాఁడు లేఁడు నీవైశ్వర్యాతిశయం
బునఁబచింపించిన యోదనంబంతయు నెవ్వనికింబెట్టింపఁ జాలుదును॥
(గీ) అనివచించి యీశుఁ, డాత్మభక్తుండగు । కుండకుక్షిఁగాంచి,
కుత్సితముగ । వాని జఠరవహ్ని,వర్ధిల్లఁజేసిన । వాఁడుదాన మిగు
లఁ,బీడవడుచు॥ ౯౪ ॥ (ఉ) ఆఁకలిదప్పి నొంది యతఁ, డాక్షణమే
యతికంపితాంగుఁడై । లోకపతీయనాథజన,లోకముఁ బ్రోచెదు సా
మియన్నము । న్నాకిపుడే యొసంగుముపి,నాకధరా యనియార్చుచు
న్గ్రహా । శ్రీకరుఁడైన శంకరునిఁ, జేరినమస్కృతిఁజేసి క్రమ్మఱన్॥
౯౫ ॥ (శా) కల్యాణోచితసుందరాంగ మధురా,కాంతా యుమా
నాయకా । కల్యాణాద్రి ధను ర్ధరా భవహరా, కంజాసనాదిస్తు
తా । కల్యాణార్థము మీర లివ్వెడకు రాఁ,గా నాతపత్రంబు ని ।
ర్మాల్యంబైతగుదానిఁ బట్టిపిఱుఁద, న్మోదంబుమై వచ్చితిన్ ॥ ౯౬ ॥
(గీ) ఏనుమున్నుభుజింప లే,దీశయిపుడు । శ్రమముతోఁ గూడనాఁక
లి,చాలఁబొడమె । భోజనం బొసరింపఁగఁ,బొమ్మఁటంచు । సోన

తిరుమొసంగుమనుడు మహాలాస్యవిభుండు॥ ౯౭ ॥ (సీ) ఐశ్వర్యగర్వ
ప్రమావృతయౌ తటాతక ప్రాభవంబును, దలంచియట్టు । లొనరిం
పం బొమ్మని కను గిఱిపినమాత్ర నద్దేవదేవుని, యాజ్ఞ వడసి । వామ
నాంగుండు ధూమ్రవర్ణుండు ప్రోన్నతదంష్ట్రుండు రక్తనేత్రద్వయోద్దండుం
డు । ధూమ్రకుటికలితుండు, ధూతాగ్ర గణ్యుండు కుండోదర, ధను
డు నుండువారి॥ (గీ) కదరుపుట్టించు వాండఘు యపుడు తాను
మొలంపునం దటాతకా, జ్ఞ స్త్రీ నెఱిఁగి । యంతనురువడిగాను బా, కా
లయుంబు । చొచ్చిడగ్గఱి యన్నరా, సులనతండు॥ ౯౮ ॥ (గీ) ల
క్షశైల్యాన్విత హిమాచ, లంబు మాడ్కిఁ । బాండరాద్రులఁ గూడిన,
కొంకవవెలి । గొండగతి నున్నయన్నపుం, బిండు గాంచి । యద్భు
తంబందెఁ గుండోద, రాహ్వయుండు ॥ ౯౯ ॥ (మ) కం[illegible]దోయి
న్నిఖిలాన్నరాసులను వే, గన్ముద్ద గావించి యా । పయి ఘోరాస్య
బిలంబువిచ్చిముద మొ, ప్పందానుబోనంబు నం । తయుభక్షించెనుద
క్షణంబున నెల, ద్భక్త్యాధికుం డాంకటన్ । లయకాలంబునఁ బద్మజాం
డములనె, ల్లన్మ్రింగు రుద్రుండునాన్ ॥ ౧౦౦ ॥ (క) పప్పనుగూర
లు నేయియు । మెప్పంగను పాలుఁ బెరుఁగు, మీఁగడ మధువుం । ద
ప్పకయప్పాత్రలతో । నప్పుడ భక్షించె వాఁడు, హర్షముతోడన్ ॥
౧౦౧ ॥ (క) క్రమ్మఱఁ బక్వ మొనర్పని । గుమ్మడి పండ్లాది గాఁ
గఁ, గొనిగొనితిని కొం । చెమ్మెనియుఁ దనివిందా । నెమ్మెయినెన
యకయయుండె, నీశ్వరమహిమన్ ॥ ౧౦౨ ॥ (వ) వెండియునతం
డు నానావిధతండులరాసులను గో[illegible]ధూమముద్గమాషాదిరాసులను శు
ద్ధాంతంబునందున్న నానావిధధాన్యరాసులను భక్షించియు భక్షింప
నిచ్చానిక్రియనుండెనంత ప్రహస్వరూపభూతంబు చెద్దయంబు విలోకించి
యవరోధజనంబు లందఱు నివ్వెఱపడిరి తటాతక లజ్జావిస్మయం

బులుమనంబునఁ బెనంగొన [illegible] గు కెంపు తలకంబి [illegible]
ద్వజ్ఞుండు సాంబుండు తదుదంతంబెల్ల గిరియు నెఱుంగ [illegible]
వంబాలోకించి యిట్లనియె ॥ (మ) ఘనవేణీ భవదీయ [illegible]
నొనర్చియున్నట్టి వ్యం జనయుక్తంబగు భక్ష్య [illegible]
ద్భూతజాలంబు ర మ్మన నైతిక ధవళాతపత్రము మద్య [illegible]
దాసక ధరిం చినను స్వేడక యొక్క భక్తుఁ డరుదెం చెం గాతు [illegible]
తుఁడై ॥౧౦౩॥ (క) వామభుజింపఁగ మిగిలిన । కూడుం గుడుచు [illegible]
నీదు కూర్మికి నేఁ డో । డ్రోడుం బూచులఁ బల్కెద । వేడుక [illegible]
తునన్న, విని సస్మితయై ॥౧౦౪॥ (సీ) కోకిలాలాపయా, లోకేశ్వరునితోడ
ననియె సర్వజ్ఞుఁడ, వయ్యు సామి । పల్కెద విట్లేల, భవదీయ [illegible]
భూతాకారంబు దాపింప, వలదు వలదు । కృపచేమనవి చిత్తగించు
మీ యద్భుత చరిత్ర మీ, పుడమి వారి । కత్యద్భుతంబయ్యె
నన్యంబులు [illegible] కరుడెంచె నేని సంహారరుద్రుఁ ॥ (గీ) డనెదు నామం
బిపుడసార్థమగును నీకు । నతని చేఁతలు జ్ఞాతమ్ములయ్యెఁ గాన ।
నేనుదువనోప నతఁడె నీ, కెలుకపలుకు । ననినుడివి యాయమ మనం
బునందు నిట్లు ॥౧౦౫॥ (వ) ఎట్లు మీనికిఁ దనివిసనునని పల్మఱు చింతించి
కాంతు మోము నాలోకించుచుండె నంత ॥ (సీ) మధురసు వసియించు,
మానవు లందఱు గనుఁగొని యాభూత, కార్యములకు । నివ్వెఱపడి
[illegible] నికరంబులై యొండొరులతోడఁ బరమేశ్వరుని మహిమను । భూ
తము యొక్కండ యపూర్వకృత్య మొనర్చె నిట్టివాఁ డెంకొక్కఁ, [illegible]
[illegible]దె । నేనిజనమ్ముల, నెల్లభక్షించెడి ననివగచిరి [illegible]
[illegible] (గీ) యుద్దిసతోప్పమసుందరు, నేడవదగు । లీలయొక [illegible]
[illegible] । నట్టివారల సిబుగుల, నెట్టిపాప । [illegible]
[illegible]॥౧౦౬॥ ... ...

—(*) ఎనిమిదవలీల (*)—

సీ॥ వలీలచేసుందరేశ్వరుం డోదనగర్తమ్ము లన్నదిం, గలుగఁజే
సె । సద్దానివినరయ్య, యఖిలపదార్థము ల్గుడిచిన యాకుండ, కుక్షి
తృప్తి । తీఱదయ్యె మఱియు, నాఁటి జఠరాగ్ని బడబానలము గతిఁ,
బ్రజ్వరిల్లెఁ । దత్తాపదీనాస్య, తను శోభుఁడై వాఁడు ముక్కంటిదగ్గ
ఱ మొక్కి నిమ్న ॥ (గీ) గర్భుఁడగువాఁడు భావునకుఁ, గనికర మెద ।
సాదవవేఁడెఁగృపాబ్ధిదే, వోత్తమేశ । రాజశేఖర హారమహా, రాజ
రూపశ ।। వినుముమాప్రాణ నాథనా, విన్నపంబు [illegible]॥(వ) దేవా
తాలసంపాతంబునం దైలబిందు సేచనంబున జ్వలదగ్ని వోలె నత్యల్ప
పుంగుముపునబుభుక్షు నాకుంబెంపయ్యె మద్భక్షితాఖిల పదార్థంబులు
తనివిసేయవు కారణంబేమొకో యెఱుంగ దవవహ్నిం గానసం బెట్లట్ల
జాఠరాగ్ని నింద్రియామ్నాయంబు దగ్ధంబయ్యెడినిదొల్లి భవత్ప్రాణంబు
నఁ బురత్రయంబుచందంబున మదుదరస్థానలంబునఁ బీడవడుచున్నాఁడ
నన్నుంగావుకావు సుందరేశ్వరా కావుకావు మహాదేవాయనియత్యా
కులాత్ముండై కుండోదరుండు వాపోవుచుండనప్పుడు॥ (ఉ) తీరనియాఁ
కటం డవిలి, తేజము దప్పిన మోమువాని దు । ష్పారవిశాలగర్భతలు,
భుక్తిహీనుని హ్రస్వభూతముఁ గని । సారెకు సారెకుం గని వి, షారవిలో
లనవాని యాఁకటికి । దారఁగఁ జేయనెంచికొని, తా జగదీశ్వరుతో
డుసిల్లెనుగ ॥౧౦౮॥ (ఉ) భూతపతీదయాపర త, మోహర యేగతినేనివీని
తోడు । ద్భూతబుభుక్షఁ దీఱుపుము, తూర్ణము గానసుధుం దటాతకా
ప్రీతిదలిర్ప దైవతవ, రేణ్యుఁడు భక్తజనార్తిభేది యు । స్వేతరసన్ను
తుఁ గ్నేఁగేము, నింపగు శక్తి నెవం దలంచుచుఁ ॥౧౦౯॥ (గీ) ఒక్క యూత
ముగనుదయింగని, యోదనముచు । గర్తముల సాల్గు దధ్యన్న, కలితముల
ను । ముందుఁదిలకించి యగినిమ్నాతుంచ చేశ । [illegible]

న్న కుండోదరుఁ గనిరి ॥౧౧౧॥ (శ్రీ) విలిఖితాక్షికిఁ గుడువంగ, [illegible]
కుడు । దేవదేవుని యానతిం దెలిసి యున్న । గర్తములు [illegible]
గి [illegible] దమునఁ । గూరుచుండి వేగిరమునఁ, గుడువఁ [illegible] ॥
(ఉ) [illegible] రటు విచ్చి పాణులనే [illegible] నముతో నిఖిలాన్నరాసులన్ । [illegible]
రినగోపమంబులగు ముద్దలనాల్గిటఁ జేసి మ్రింగుచున్ । [illegible]
చేసరస, నూతుల లో పలనిండియున్న [illegible] । వాటిని గ్రోలినం దృష
యు, వారితయ్యెను గుండకుక్షికిన్ ॥౧౧౨॥ (వ) అట్టియెడ నీరంబు [illegible]
రంబని కుండోదరుండు సుందరేశ్వరుం బ్రార్థింప సర్వజ్ఞుండు సర్వశ [illegible]
సంపన్నుండు సర్వభూతానుగ్రహతత్పరుం డీశ్వరుండు నదీప్రవాహం
బునం దక్క [illegible] దూప యాఁపరాదు మధురాదేశవాసులకును సుఖంబు
[illegible] బెల్లదని మది న్నిశ్చయించి సర్వలోకోపకారంబు పొంటెఁ గుండోద
రహితమ్ము పొంటె న్నిజగంగంగు తెచ్చి మహేశ్వరుం డిట్లనియె ॥౧౧౩॥
(శా) శ్రీ దేవీసుభగా సమస్తశుభదా, యోమత్ప్రియా సానుకం । పా
దివ్యామృతపూర్ణ రమ్యమధురా, ప్రాంచత్పురీమాళికిన్ । మోదంబొ
ప్పమహాఝురాకృతి వడిం దోతేరు మిప్పాటనాఁ । గా దేవేశుని వా
క్కు గంగ విని వి, జ్ఞాపించె నిట్లంగిఁ గన్ ॥౧౧౪॥ (ఉ) తొల్లి భగీరథార్థమ
యి, దుష్కృత శాంతికి యుష్మదాజ్ఞ పైఁ । బెల్లుగ ప్రోయుచుం [illegible]
తిఁ బృథ్వికిఁ గ్రమ్మ గుండకుక్షి కై । యెల్లరలగ్గ పొంటె నిపు [illegible]
[illegible] నతిదీనఁ జేసి యే । నెల్లెడఁ బాపకోటసమయించెదు దావఁగ [illegible]
[illegible] శంకరా ॥౧౧౫॥ (వ) మఱియు వారణాసిని భవత్స్వరూపవ్య [illegible]
గుచున్న దాన నట్టిచోఁ గరుణించి యొనర్చవే నావుడు [illegible]
[illegible] వధు తంబు లెస్స లెస్స ॥ (మ) వినుసంసారపయోధి [illegible]
[illegible] వాక్యంబు స । ద్వినుతా యీ మధురాసమస్తజన [illegible]
[illegible] మా । కవ నే యెల్లెడ సర్వపాపహర, [illegible] గమ్మి [illegible]

దీయాంబువు । జనమాత్రంబున సర్వభాగ్యదవునుక్, సత్యమ్ముగాఁ
గొమ్ముగిక్॥౧౧౬॥(క) స్వాయంభువలింగమ్మును । గేయంబును లిం
గవరముఁ, గీర్తితసాంబా । ధ్యేయమునకు దీనికడం । బాయక వని
యింతువు మీవు, పరమముదమునక్॥౧౧౭॥(సీ) కనుఁగొన్నమాత్రన, కా
మంబునర్థంబు ధర్మంబు నొదవించు, దాన వగుము । స్నానమాత్రనె
సాధు, సాయుజ్యము నొసంగు దానవు నగుమీవు, పూని దరిని । విష్ణు
త్తకర్మవు, త్వాలయఁ జేయంబడి సాయుజ్యమోక్షంబు, సత్యముగను ।
ఘటియింపఁజేయుదుగాపుతఁ, గాశీపురిని విశ్వనాథాహ్వయమ్మునం, దనరున
ట్టి॥(గీ). నా యెదురనుండు నీయందుఁ, జేరఁ బడిన । స్నానము ఫల
ముకంటెఁ బూర్ణమగు నిచట । నీపవిత్రజలంబుల, నీశ్వరుడు । ఫల
మనికదంబవనపతి, వలికి యపుడు॥౧౧౮॥(క) క్రమ్మఱ రవిమ్మ చటికి వే
గమ్మునననియానతీయ, గంగ శివునివా । క్యమ్మునఁ బ్రవాహ మయి
చిత్రమ్ముగఁ జనుదెంచె వెడలి, తత్క్షణమందుఁ॥౧౧౯॥ (ఉ) తుంగత
రంగహస్తములఁ, ద్రోయుచుఁ బుష్పితపార్శ్వగద్రుమా । భంగస
మాజముండిరుగఁ, బల్మఱుఁ ద్రిప్పుచు శుభ్రవర్ణయా । గంగ సరిద్వ
రేణ్యాజన, కాండ మహత్తరపుణ్యవచ్చెను । ప్పొంగి ముదంబున న్మను
జ, పూగములెల్లెడఁ గాంచుచుండఁగన్॥౧౨౦॥(సీ) ఝరివేగబలమున,
జనియించు నుబ్బుల పయినివసించు స్వర్ణద్యుతులను । డత్ఫణామణి
వర్ధామంబులను సరస్వతితోడ యమునతో, సంగతి గని । నట్టులవిల
సిల్లు, నదియును దీరద్రుమావళిపతితసు, మౌఘమునను । సాంద్రశై
తారకా, సముదయరాజితగగనంబు చెలువునఁ, గ్రాలు నదియు॥(గీ)ను
భయతీరస్థవసుమతీ, జౌఘపతిత । కుసుమముల మల్లికాదులఁ, గుప్త
ళించు । సౌరభములను శీతల, శ్వసనములను । బరిమళించెడు...
...యై, పర్వ గంగ॥౧౨౧॥(గీ) కూలనుములఁగూలఁ ద్రోయుచు, ఘోర

నాథ । కలితమై యుది కను పింపంగాల గళుండు । సుందరేశుండ ఖిలభూతసుకృతకరుండు । కాంచి కుండోదరాహ్వయుండు గనుచు నగుచు॥౧౨॥(వ) తన్నదీప్రవాహంబానం గ్రోలంగంటె దానవిద్యుడు నతండు॥(ఉ) అచ్చెరువంది యీశ్వరుని, కానతుంగై వడిం గొంగలించు చుక్ । వచ్చినదీప్రవాహమును, వాంఛనెదురొగ్గని నిల్చితద్దయుం, హెచ్చగుమేనం బాపలకు,నివ్వెఱ పుట్టంగనాస్యగహ్వరం । బచ్చగ విచ్చిబాహువుల, నన్నదినున్నతి నడ్డగించుచుక్॥౧౩॥ (గీ) జగములకునచ్చెరువుపొందు, చోదముగను । నది సలిలమెల్ల తృణముల్లొనతండుదూప । వాలుకాశేషముగం చాను,గ్రోలి యవుడు । తనివిసనిహరసన్నిధి,దరియం జొచ్చి॥౧౪॥(గీ) కుండకుక్షిని బెడవాసి, కొలంది నొప్పు । సుదర తలమును జూపుచు, నుత్తమజల । పాన మున జ్ఞాని నైహస్త,పద్మములను । మోడ్చి యిట్లనినుతియించె, ముదముతోడ॥ ౧౫॥ (శార్దూలవిక్రీడితపంచకము) మాలాకల్పిత దందశూకఫణ,సన్మాణిక్యభాస్వత్తనూ । మూలస్థానజనార్దనేక్షణదళ,త్పుష్పార్చితాంఘ్రిద్వయా । సాలాకారభుజాసహస్ర గిరిశా,శ్రద్ధాళువై ప్రోవుమా। హాలాస్యేశ భవత్కృపేక్షణమున, న్నాపన్నునిక్ దీనునిక్॥౧౬॥చాలాదిత్యసహస్రకోటితులితా,భావేగవత్యాపగా । వేలాభూమి విహారతత్పరపరా, విశ్వేశవిశ్వంభరా । కైలాసాచలవాస భక్తశరణా, కాపాడుమా నిచ్చలుక్॥హాలా॥౧౭॥ కీలాలాంబరవహ్ని వాయువురుష,క్షిత్యర్కచంద్రాకృతీ । జ్వాలానేక సహస్ర సంకులశిఖి, స్తంభస్వరూపామితా । చోళాదీష్ట గృహాంగనా విభవదా, శోభిల్లంగా శ్రీ ప్రోవుమా॥హాలా॥౧౮॥ హాలాస్యాగత దేవదైత్యమునిని, త్యానందదా త్యాగితా । లాలోలాతి మనోహరాంఘ్రికమలా, యార్యాపవర్గప్రదా । శ్రీలీలాకరపద్మనాభవరదా, సిద్ధమ్ము గాం బ్రోవుమా ॥హాలా॥

ఉ॥ లీలంగాంచును భక్తిచేని మతి నె, క్ష్మాని ర్జరుండౌటదీ । హాలా
స్యాధిపతిప్రపంచకము సర్వార్థప్రదంబౌట దు । ష్టాలాపంబుల మా
నిరీనినపనిశంబు నగ్గించు వారీమోడక్ । జాలం గంజదళాయతేక్షణలతో,
సౌఖ్యంబులం గాంచిలర్॥ ౧౩౦ ॥ (వ) అని యిట్లు కుండోదరుండు
ఫాలతాడి లలాటఘటితాంజలియై పరమేశ్వర పదారవిందంబుల దృష్టి
నిల్పి యున్నకుండె నత్తఱి దేవతాసార్వభౌముండు వానిం గాంచి ప్రీ
తమానసుండై గంభీరవాక్యంబుల నిట్లను నో కుండోదరా నీభక్తిస్తుతుల
కు మెచ్చి ప్రసన్నుఁడ నైతి నా భూతగణంబులలో ముఖ్యాధిపతివగు
ము నీనామస్మరణంబున నరులకు క్షుత్పిపాస లడంగు మత్సన్నిధి నెల్ల
ప్పుడు సర్వగణనాయకుండవై యుండుమా యని యనుగ్రహించి వానిం
బంచి యుమాధవుండు తటాతకసాంబడు మీనాక్షీదేవితోఁ గూడి నృ
త్తగీతవాద్య వినోదంబుల నిచ్చలు సుఖంబుండె నిట్లు దేవదేవుండైన
పాండ్యభూపతి పరిణయంబు సంపూర్ణంబుఁ జేసి వేదశాస్త్రోక్తభం
గి నయతత్పరుండై రాజ్యపాలనంబు సేసె నిట్లు వేగవతీజననం బెఱిం
గించితి నన్నదిం గొందఱు మునిపుంగవులు శివగంగయనియుఁ గొంద
ఱు వేగవతి యనియుఁ గొందఱు శివజ్ఞాననదియనియుఁ గొందఱు వి
శంబిత యనియుఁ గొందఱు కృతమాలి యనియు వచింతురిద్దాన నె
వ్వం డేనొక్కఁడు తన నీళ్లనాడ శివజ్ఞానంబుం బెరసి తోడ్తో సంసా
రాబ్ధిం దరియించి పరమేశ్వరసాయుజ్యం బొందు నిందు సందియంబు
దోఁపకుండు॥ (క) ఈ యష్టమలీల నెవ్వఁడు । పాయక యొక తేపయైన
నిభక్తిన్వినునో । యా యమలుఁడు తృప్తుఁడై । ధాత్రి యుగమున
కగపడండు, తద్దయు నిచటన్ ॥ ౧౩౧ ॥ (క) అందని యశేషభాగ్య
ము । లొంది యతం డనుభవించి, యురుభోగములం । బొందును
దాఁ గైవల్యం । బిందుకిరీటాంఘ్రికమల, హితమతులారా॥ ౧౩౨ ॥

—(*) తొమ్మిదవలీల. (*)—

(సీ) ఏలీలచే సుందరేశ్వరుం డబ్ధుల రావించె మధురకు, శత్రుమణతోడ । నద్దానిఁ బల్కెద, నాపాండ్య భూపతి సోమసుందరుఁ డట్టి భూమినేలు । నపుడు ధారాధరం, బదను దప్పక వానలను గురియ కెదరసస్య, వతిగ సస్యో । నిఖలజనంబులు, నిజధర్మ నిరతులై పావన చిత్తంబులఁ, బ్రోపు సేసి॥(గీ) సుందరేశ్వర సేవను, సొలయకెపుడు । నడుపుచు నశేషసంపదల్వడసి పూర్వ । సుకృతమున మధురాపురి,సుఖముపడుచు । నుండి రెన్నఁడు సిడుమల, నొందకుండ ॥౧౩౩॥(క) అతివృష్టియైనా వృష్టియు । మతిఁగలయాధియును వ్యాధి, మధురపు లేదా। మృతిఁబొందఁడు సుతుఁడెక్కడఁ । బితయుండ నకాలమృత్యు,పీడితుఁ డగుచున్॥౧౩౪॥(ఉ) అంతమునందు సర్వజను,లంచుచు నుండుదురీశ విష్టపం । బంతకిలోకవార్తయును, నచ్చోట వీనులఁజేర దంతరం । బెంతయులేదు పాండరగిరీంద్రమున న్నెలకొన్న శూలికిన్ । సంతత సాధుసేవ్యుఁడగు, సన్మధురాపురనేత కెన్నఁగన్॥(ఉ) మీనవిలోచనేశునిసమీపమునం దెపుడుండు సేవకు । ల్మానవ దేహులై కొలువు, లంబొనరింపుచునుండ మోదముం । బూనిశివుండు పాండ్యనృప, పుంగవుఁడైఘనభద్రపీఠికా । సీనతఁ జెజరిల్లి మని,చెన్వసుధావలయంబు నీతితోన్॥౧౩౬॥(వ) మఱియు రాజ్యమ్మును శత్రురహితంబు గావించె నట్టియెడఁ బాండ్యదేవుని ధర్మపత్ని యగు తటాతకాదేవి పాతివ్రత్యమునకుఁ దద్ధర్మమునకుఁ జాంచల్యంబు వొడమదయ్యె నద్దేవి జననియైన కాంచనమాలయు విశేషజ్ఞురాలును దపస్వినియుఁ బురాణశ్రవణలాలసయునైయచ్చోటి కాదేవదేవుసన్నిధి దిలకింపనేగు చెంచు మునులవలనఁ బురాణమ్ములు వినుచుండె॥(వ) ఒకదినమందుఁ బ్రాజ్ఞుఁడు గౌతముఁడన్నతి శాంతచిత్తుఁ డాగౌతమాహ్వయుం । డకలుషుఁ డాకదంబవిపి,నాధిపుకొల్వ

నకేగు దేరఁగా । నకుటిలభక్తిమై నవ్రతవంతవిధంబుల నర్చసేసి శ్రీప్ర
కటిత పాదపద్మములపై శిరమానఁగ మ్రొక్కి యిట్లనుఁ ॥౧౩౬॥ (మ)
భగవంతుండ సమస్తధర్మవిదుఁడా, ప్రాజ్ఞుండ శ్రేయస్కరం । బగు
ధర్మంబుల నుగ్గడింపుము మునీంద్రా యన్న నధ్యస్తసన్నిగ మాం
తుండగు గౌతముండు వలికె, న్నిక్కంబుగా సర్వశా । స్త్రగధర్మంబుల
స్వార్థమాలకు ముహుర్గంభీరవాగ్గుంభనన్ ॥౧౩౭॥ (క) మలయధ్వజ
భూపాలక । లలనామణి వినుమునీవు, లలితగుణమణీ । యిలఁగల ధ
ర్మజ్ఞులెల్లను । దెలిసిన పుణ్యమతివైనఁ దెలిపెద నీకున్ ॥౧౩౮॥ (సీ)
వేదాంత వేదులు, వివరించిరి త్రివిధంబు లఖిలధర్మములని యాదరింత్రు
మముగ మానస, కాయిక వాచికములని ధరాస్థలి, వెలయునందు । స
త్యంబు క్షమయును, శంకరధ్యానంబు నిర్జితేంద్రియతయు, నిఖిలభూత
దయయును దృష్టియు, ధర్మచింతనము నార్జవమును రాగాదిరహితమ
నము॥ (గీ) నివ్వి మానసికములని, యెంచఁబడును । వీనికలవోఁ బంచా
క్షరీవిపులమనన । మదివరంబయ్యె నరయంగ, నమ్మననము । మాన
సశుద్ధి సేయుని, దాన మయ్యె॥౧౪౦॥ (వ) వెండియు మనశ్శుద్ధికార
ణంబుగాఁ దోడ్తో భోగమోక్షంబులు సిద్ధించు నట్టితర ధర్మాచరణంబు
నఁ జిరకాలంబులకేని సిద్ధింప నేరవు నమక చమకంబులును దముష్టుపు
హోమంబుఁ ద్రిసుపర్ణంబుఁ బంచబ్రహ్మహోమమును బురుషసూక్తం
బుఁ బంచశాంతిముఖంబులును వైదిక తాంత్రిక మంత్రంబులును వివిధస్తు
తులును నివీని జపమ్ములు వాచికంబులనంబడు॥ (సీ) శంభులింగార్చన,
ప్రదక్షిణనమస్కృతియును గుసుమాభిషేకతోయ । గంధమాల్యాది
సంగ్రహణము స్థలమార్జనంబును నుపలేపనంబు మఱియుఁ । బూజా
ర్థంబు, పుష్పవాటికలను గల్పించుట యుఁ బుణ్యకరములయిన । పుణ్య
క్షేత్రములకు నరుగుటయును దీర్ఘయాత్రయు గోనుగ, సన్నికృష్ట[illegible]॥

(గీ) కాయికములని ప్రఖ్యాతి, గాంచె నట్టి । త్రివిధములఁ గోరికా
వేగసిద్ధింపఁజేయు । తీర్థయాత్రయె ముఖ్యంబు, దీన నఘము । తొ
లఁగిసిరులబ్బునంధురు, ధర్మవిదులు॥౧౪౧॥ (చ) యమనియమాదియ
త్నముల,నైన మహాత్ముల కందనట్టి మో । క్షమునకు మూలకారణ
ము,గావునఁదోడుత దీర్థయాత్రయ । త్నమున నొనర్పఁగావలెహి
తజ్ఞుఁడుభోగములొందుపొంటె మో । క్షములభియించు పొంటెనని
కాంచనమాలకుఁ దెల్పె వెండియుఁ॥౧౪౨॥(శా) గంగాముఖ్యసమస్త
తీర్థమయుఁడై,గంగాధరుం డందఱ। రంగద్దుష్టహృషీకమోహితులఁ
దా,రక్షించుచున్నాఁడు త । ద్గంగాముఖ్యసమస్తతీర్థములఁ దోఁ,గం
జూడరెవ్వారును। త్తుంగోర్మిఁ జలధిన్సునుంగఁదగుఁ ద,త్పుణ్యాప్తికై
భక్తిమైఁ॥౧౪౩॥(ఉ) మేరువుచుట్టు తీర్థములు, మేదినిలోననదాదిరూ
పతఁ।జేరునవన్నియుంగడలి, నీరమునందునుగాన సాగరం। బారయఁ
బుణ్యతీర్థముల,నన్నిట నుత్తమమందుస్నానమే। వారలు సేయుదు ర్వ
డయు,వారలువార లనంతపుణ్యముల్॥౧౪౪॥(ఉ) నీవునుసాగరంబున
ము,నింగి సమస్తపవిత్రపుణ్యతీ । ర్థావళి నొఫలం బెనసి, యంతటభ
ర్తృసమేతవైమహా । దేవునిలోక మొందెదవు,దేవి యనన్విని గౌత
ముఁలస । చ్ఛీవసనాదికంబులను, జేడియసత్కృతిఁజేసి భక్తిమైఁ॥
౧౪౫॥(వ) అట్లు నమస్కరించి గౌతముం బంచి సాగరస్నానచికీర్ష
యై కాంచనమాల నిజతనయం గాంచి పుత్రీ జలనిధిందీర్థమాడి పుణ్యా
గ్నింగలుషంబుల నేర్చిభర్తతోడ శివలోకంబునకుం జను మనోరథంబు
నాకుంబొడమె ననవుడు॥ (చ)విని జననీప్రతిజ్ఞఁగని, వెగ్గలమైనతలం
పుపూనిసే । వనుబహుకాల మీశ్వరు న,వాప్తసమస్తఁ దటాతకాఖ్య
తాఁ । దనిపిరహస్యమందుఁ బ్రమ,థప్రభుతోడ వచించె దేవమ । జ్జ
ననిసముద్రతోయమున, స్నానముసేయఁగఁ గోరెఁగావునన్ ॥౧౪౬॥

(క) ఏమియొనర్పందగుఁ జెపు । మామీఁదట నాహాతురుఁడు, మునవివి
నిజగ । త్కామ్యప్రదుఁడు తటాతక । మోహముం దిలకించి పల్కె
మోదముప్పొంగఁగ॥౧౪౬॥(మ) ఒకసంభ్రమంబున స్నానము న్సలుపఁగా,
సుదృష్టభక్తయానీదు త । ల్లికిహర్షంబుగ సప్తసింధువుల నో,లీలావతీ నా
దువరం । దగఁ దెప్పింతునఁటంచు నొక్కట జగన్నాథుండు పాథో
ధిస । ప్తకము రా నెలవిచ్చె శక్తిమెయిఁ దద్భామామణిప్రీతికై ॥
౧౪౭॥(సీ) ఘనజంతుబృందసం,కలితములనుభంగమాలా పరంపరా,
మండితముల । సకలరత్నావళీ,సంకీర్ణముల సర్వశేఖరావిలంబుల,సప్ర
వాళ । వల్లీప్రతతుల నై,వలశోభితముల నావ తాళీతివేగపం,భ్రమిత
శైల । సమవేతముల మహా,సర్పమఖో చ్ఛ్వసకద్విగుణితతరం,గ
ముల ఘోష॥(గీ) సంయుతంబులఁ గల్లోల, జనిత ఫేన । విస్తృతము
లనువార్ధుల,వీటి వార । లెల్లఁదిలకించి విస్మయం, బెనసి రప్పు । డ
భవుమహిమంబు లెలుపంగ, నలవి యగునె॥౧౪౮॥(వ) తొల్లి పరమేశ్వ
రుపురోభాగమందు సిరధింబోనిసరస్సొకండు గలదుతజ్జలంబుల తోడ
సప్తాబ్ధిజలంబులు గలియుడుఁ బాపరజవఁబు లట్టాంబుధు లేగు దెం
చెనని యెడనెడం బ్రశంసింతు చుంతిరి నాఁడు దొడంగితత్సరస్స సప్తా
బ్ధియని పేర్కొనంబడె నిట్లు పెంపు గన్న యాసరస్సునందు వరుణప్ర
ముఖదేవతలనిశం బునికిం జేయుచుందురని ధీమంతులువల్కుదురు మఱియు
సప్తాబ్ధియనుతీర్థమందు స్నాతుండగుమనుజుం డిహంబున నిష్కలుషం
డై సంసారసాగరంబు తరించుఁ బర్వాదిపుణ్యకాలంబుల నందు సీర్ణ నా
డి జేవర్షిపితృతృప్తిపొంచెఁ దర్పణాదుల నొనర్చినవాఁడు ఋణత్రయ
ముక్తుండై సర్వకామంబులం బడయును॥(క) హాలాస్యేశ్వరదేవుని । మే
లిచ్చెడునవవరీల, మేదినినిదియే । పాలసుఁడేని వినినచోఁ । బోలంగా
సితకౌసఁగు,భుక్తిని ముక్తిని॥౧౪౯॥(క) తనయొదిరి తటాతకమ్మున ।

వనధుల నేడింటఁ జేర్చి, ప్రమదంబును నే । ఘనుఁడు తట్టాతక శ్రీ నవని
చె।నన యమునాళివుఁడు మనల,నర్థిం బ్రోచుక్॥౧౫౧॥

—* పదియవలీల. *—

(సీ) ఏలీల చేసుంద, రేశుండు వాసవ చిత్రరత్నాసనా,సీనుఁ డైన
మలయధ్వజాహ్వయ,మహిపాలు రావించి కనులకుఁ దోఁపించె, నిత్య
తు దాని।నబ్బులే తెంచెడు,నంతఃపురంబునఁ జాం డ్యేశ్వరుండు మా,భక్తి
వాని।యారవ బాలించి, యప్పుడయే చ్చోటు వెడలి దేవిని గాంచి, వెలపు
తోడఁ॥(గీ) గొలిచి నంద్యాదిగణములు, గూడ రాఁగ। రాజవేషధరుం
డగు,రాజమౌళి । పూఁగపున్నాగముఖవృక్ష,పూగశోభి। తంబునగు
నత్తటాకతీ,రంబుఁ జేరి॥౧౫౨॥(క) తన నేరుపు మెయి వేగము । చను
చెంచిన వారినిధుల,శంభుఁడు ప్రీతిరి । గనియత్తటిని దటాతక । కనెవ
చ్చిన సాగరముల, నరయుమఁటంచుక్॥౧౫౩॥ (క)నీకుఁ బ్రియముఁ జే
సెడిమది । నాకనిశము గలదుగావు,నన్నల నిధులక్। లోకనుత భవన్మా
తవి। వేకినిమునుఁ గుమని పల్కు, వెలఁది గొమీఁదక్॥౧౫౪॥ (క) స్నాన
మొనర్చిన తల్లిని। మానని మోదమునఁ గాంచి, మత్సన్నిధికిక్ । మానిసిర
మ్మని పల్కె యా। మానుషవిగ్రహుఁడు వంచె,మహిళామౌళిక్॥౧౫౫॥
(ఉ) అంతట సాగరంబుల మ,హాత్వరితంబున నాత్మశక్తిమై। శాంతియొ
నర్చి తత్తటవి,షక్తలతా మహిజాతవాసనా । నంతసుమాళిఁ గోసి
ముద,మందుచు వాసన చూచి వందివాకిన్పంతతి కుబ్బుచు న్మధుర,సాల
ముఖావనిజాత సాంద్రమై॥౧౫౬॥(వ) పెన్నిడగల్గి నిమ్నోన్నత రమణీయత
మై మందపవనసేవితమగు నొక్కప్రదేశమందు బుసఃపుచ్ఛుచుఁ బద్ధు
ముదంబున సంచరించుచుండెనంత లోకజననియు సర్వమంగళయునగు
తటాతకశివునానతి శిరంబున వహించి మహాప్రీతితోడ నల్లానగ్రైదనల్ని
పల్కుతోడ్తోఁ దల్లి చెంతకుం జని యిట్లనిరెను॥ (శా°) తల్లీనీవాక్యసాగరం

జనవైకా, దామజ్జనం బాడఁగా। నుల్లంబందును గోరియుంటిక్షణమం, దుగ్ర ప్రసాదంబునన్। గల్లోలావిలసత్తసింధువులు వే, గన్వచ్చె నివ్వీని ధ్యం। జెల్లందోఁగు యతీత్వభంగిఁ బ్రమదం, బేపారఁగానావుడున్ ॥
౧౫౭॥ (క) కాంచనమాలిక తద్వా । క్యాంచితసుధ కణఁ మనె ను, నంజలిచేఁగ్రై । కొంచాని తనదు పుత్రిక । సెంచుచుఁదాఁ గాఁగి లించి, యెంతయుఁ బ్రీతిన్॥ ౧౫౮ ॥ (మ) కమనీయంబగువక్త్రిమం డలమునా, ఘ్రాణించి సంప్రీతచి । త్తమున న్గాంచనమాల గల్గెనుగ్ర తా, ధర్మత్వంబు నాకంచు హ । ర్షమునంబొంగి పురాణవేత్తలను దా, రావించి పూజించి సం । ద్రము స్నానంబునకుం జైన విధి మీ, రల్ దెల్పుఁడీ నావుడున్ ॥ ౧౫౯ ॥ (ఉ) వారిరుహాక్షి పల్కు-వి ని, వర్ణితశాస్త్రము లెల్లఁ జూచి ధీయా । ధీరులు వల్కిరో సుగుణ, ధీయసహాయ వితంతు వహ్ని కా । దారయ వార్ధిమజ్జనము, నర్థి నొనర్పఁగఁ బుత్రితోడ నే । ధారుణి నాత్మవల్లభుని, దగ్గఱ నుండి యునేని సేయనా ॥ ౧౬౦ ॥ (గీ) చేయనొండు విధంబునఁ, జెల్ల దెవరు । లేక యుండినచో శుభ, లీల మెఱయఁ । గూడ గోవత్సము ను దాను, దోడితెచ్చి । సింధుమజ్జన మాడంగఁ, జెల్లు విధవ॥ ౧౬౧॥
(చ) అనవుడు నాలకించి కడు, నార్తిని జెంది తటాతకాముఖం । బు ను గని యేమిసేతు నిఁకఁ, బుత్రిక యేనని మిన్నకుండె శో । కనిచిత చిత్తయై యచటఁ, గాంచనమాల తదీయ శోకవా । క్కును విని య త్తటాతకయు, గొబ్బున శంకరుఁ జేరి మ్రొక్కుచున్॥౧౬౨॥ (సీ)మ ధురవాక్యముల నా, విధుమౌళి కిట్లనుఁ దనపుత్రుతోడ నే, ధవునితోడ । నేని యబ్ధిస్నాన, మొలమిఁజేయంజను విధవల కిదిశాస్త్ర, విధి యనిఘ న । పౌరాణికులు తారు, పల్కిరి సుతుఁడునా తల్లికి లేఁడయ్యె, ధ వుఁడు మున్నె । స్వర్గగతుం డయ్యె, సామియిం కెట్టంగిఁ జేయ ని

ప్పడుసను, నెల వాసంగు॥ (గీ) మనుడు నఖిలజ్ఞుఁ డీశ్వరుఁ, డాల
కించి । మంచి దనిపల్కుమను క్షణ,మాత్ర బాల । మఱుడు చింతిం
చి భక్తార్తిఁ,హరుఁడు హరుఁడు । తలఁచె మలయ ధ్వజునిఁ దటా,
తక జనకుని॥ ౧౬౩ ॥ (సీ) ఆత్మకమాఌనురూ,పాత్త తేజోరూప
యుతుఁడు స్వర్గస్థుఁడు, శతమఖార్ధ । సింహాసనస్థుఁడై, చెలం
గు తటాతకాజనకుఁ డప్పుడు తాను,సంభ్రమమునఁ । దన విమానం
బెక్కి తారాపథంబున నందృశ్యమానుఁడై, సకల జనులు । వెఱఁ
గందఁ గ్రిందికి, వేగంబుగా డిగ్గి గరకంఠు సన్నిధి, కరుగు దేర ॥
(గీ) నెమరుకొనిపోయి శంభుఁడు,నెలమి రాజు। సేయు మొక్కు-నువా
రించి,చేతనెత్తి । ప్రీతిమైఁ గౌఁగిలించి,తటాతకకును। జూపి మ్రొక్కిం
చెనామెను, భూపతికిని॥౧౬౪॥(క) అత్తయగు స్వర్ణమాలను। మత్తా
రింద మునివరామ, మలయధ్వజునిం।బొత్తునఁగూరిచి యబ్జుల। నత్తఱిసే
యించె స్నాన,మభవుఁడు విధిమైన్॥౧౬౫॥ (వ) అక్షణంబున దివ్యాం
బరధరులును దివ్యగంధమాలికాభరణలసితులునై యాదంపతులు శివ
సారూప్యంబుంబొంది శివలోకాగతవిమానంబు హాలాస్యేశ్వరు నాన
తి నారోహించి దర్శనమాత్రంబు రుషులకు భక్తులంగూర్చు మూలలింగ
హేమప్రాసాదంబు మగుడమగుడ వీక్షించి సంభ్రమాదరంబున నెఱం
గుచు బ్రహ్మాండోర్ధ్వగతంబై నిత్యంబైన శివలోకముం బొంది రయ్యో
డందటాతకసంతసించి నిజమనోరథంబు ఘటించిన శంకరుం బెక్కు-తె
అంగుల నగ్గించి తదనుగ్రహంబుమైఁ బూర్ణసర్వకామయై యుంతర్వ
త్నియయ్యె॥(శా) శ్రీమత్సుందర పాండ్యదేవుఁడు యశ,శ్శ్రీధీయుఁ డ
క్కుఁడులా।భూమిం బాలనసేసెనట్టి యెడఁద,ద్భూర్వాచలో యద్భు
తం । బామూలాగ్రముగాఁ గనుంగొని సమ,గ్రాశ్చర్యనిమగ్నులై ।
యామోదస్థితి సన్నుతించిరభవుక్, హాలాస్యసంవాసునిన్॥౧౬౬॥(క)

పదియవలీల నెవఁడువినిఁ ముదమందునాయానరో త్తముఁడభీష్టములింపొ
దవునిటఁబడసియాపైఁ, త్రిదశాలయమునకునరిగి, దేలుసుధాబ్ధి॥౧౬౭॥

—✻ పదునొకండవలీల. ✻—

(సీ) వీదపసుందరనాథు, ప్రియతనూజోత్పత్తికథ నెఱిఁగింతు సం,
గ్రహముఁజేసి। వినుఁడుమానులు శంభువెలఁది తత్కాలగర్భిణియై వె
వ్వి,కాంతిఁ జేయు। నావస్తువులను గ, ణాధిపుఁగాసఁగంగ దత్పారిగర్భ
సం,రక్ష సేయ। వైద్యవతంసులఁ, బసిచెగర్భాధాన మాదిగాఁగమణము,
లన్వహంబు॥(గీ) వృద్ధిపొందెను మునులతో, వేదవిహిత। మార్గముగఁ
జేసెనయ్యెయి, మాసములను। వరుసగాను దటాతకన్యావనిత కవుడు। దశ
మమాసంబుచనుదెంచెఁ, దపసులార॥౧౬౮॥(వ) అట్టితఱిఁ నార్ద్రా
నక్షత్రయుతసోమవారమ్మున బృహస్పతి సామ్రాజ్యపదసూచకంబైన
కేంద్రస్థానంబగు లగ్నంబునందుండ నూతికాగృహంబున శోభిల్లుచు
షణ్ముఖుండు హాలాస్యేశ్వరునాజ్ఞం జేసియొక్కమొగమ్ముతో జని
యించెఁదోడ్తోనతం డఖిలలోకంబులకు సంతోషకారియయ్యె నత్తఱిఁ
నమదాంధులు నతుల పరాక్రములునగు భూపాలురు కారాగృహ వి
ముక్తులైరిమఱియును॥ (ఉ) మేలువు దుందుభు ల్మ్రోయసె, వింతగరాజి
లెనెల్లదిక్కులు। న్మేలుగవీచెఁ జల్లనిస,మీరము మేఘముపారిజాతపుం।
బూలనువానగాఁ గురిసె,భూమిని స్వచ్ఛములయ్యె దీర్ఘికా। జాలములు
మ్మెయిన్ జనుల,స్వాంతము లయ్యెనువింతదోఁపఁగన్॥౧౬౯॥(చ) అ
నలుఁడుదాఁ బ్రదక్షిణము, భార్యలతో మెసఁగెన్ విస్ఫులన్ । బనుపడ
గోత్రభిన్ముఖసు,మస్తసుపర్వులు ప్రీతులైరటన్। బ్రణయమెలర్ప నుత్సవ
ప,రంపరఁజేసిరిపౌరు లెల్లెడన్। గనకమయంబు లౌతమఃను,గారములం
దును వేలువేలుగన్॥౧౭౦॥(సీ) పుత్రోత్సవార్థము, పొడమిన తూర్యని
నాదంబునిండెను, నాల్గుదెస్సల । మూల్లోకముల శోక,మునొకండు నె

నయులేదవ్యోంచమోగుణ,మడఁగె విరజ । మయ్యెరజస్సును, నదిగా
కసత్వంబుసత్వయుక్తం బయ్యె,సరగవసుధ।సుధయయ్యె నప్పుడు, శు
భవాణియెల్లెడఁ బ్రాణులనలరించె, భవ్యవస్తు॥ (గీ) సంచయంబును
గొనిపలు, తెంచిరూర్వ । శీముఖాప్సరసలు తుష్టిఁ,జెలఁగి యుత। నా
గగంధర్వకామినుల్, లేగుదెంచి। పాడిరి మనోజ్ఞ గీతము, లప్రవిధముల॥
౧౭౧॥ (ఉ) వచ్చిరి ఋశ్యశృంగముని,వర్యుఁడు లోనగు తాపసోత్త
ముల్।వచ్చిర్బ్రహ్మయు న్గరుడ,వాహనుఁడు న్సురుతోనసేరులు।న్వచ్చిర
వజ్రియాదిగను,పర్వ్యేలు నచ్చటికేప్పు డిన్ముల౯। ముచ్చటగా నౌనర్చె
ముని,ముఖ్యులతోడను జాతకర్మ మ౯॥౧౭౨॥ (గీ) ఋణవిముక్తిని
జెంది పాండ్యేశ్వరుండు। వర్షకాల్యంబుతుదమింట,వలలు మేఘు । జా
లమునసుండి వెలువడు,జలజవైరి।భాతివ్యక్తాంగఁడవు యోగి,భంగివెలిఁ
గె॥౧౭౩॥(గీ) దేవపాండ్యవిభుఁడు,భూవిబుధుల కిచ్చు । నెడమహీస్థల
మునఁ, బడెడు దాన । వారివలనవేగ,పతిగాకకొండొక । వేఁబుపాలు
చుండె, నేడయకెపుడు॥౧౭౪॥ (చ)అరయఁగ నేమనీషివరు,లర్థులు నే
శుభవాము లేగుదెం । చిరాయటకంద అన్యులను,జీరక పేఁడకయుండు
నట్టులం।బరములు హేమరత్నముల, వారిగఁ బాండ్య మహీశుఁ డిచ్చె
నా।వరతనయోత్సవంబునను, వారికి నుల్లము లుబ్బుచుండఁగ౯॥౧౭౫॥
(ఉ)పంగులుఁ జీఁకులు న్వికృత,భారశరీరు లనాథులు న్గరో । త్సంగవి
హీనులు న్మిగుల,ధన్యులు గానయి రప్డు దేవపాం । డ్యుం గని తత్క్ర
పేక్షణము, నొందనె ద్వాదశనాసరంబున౯ । సంగతమాని భూవిభు
పతి,సద్బుధమంత్రిపురోహితాళితో౯॥౧౭౬॥ (మ) తననామంబున కే
ర్పాడఁగా సుతునికిం,దాఁ బ్రీతిమై నుగ్రుఁడ। న్ఘననామం బిడె దేవపాం
డ్యుఁడమర౯, చాలోచితంబైన ర । క్షను గావించెఁ బితామహుం
డుగురుతోఁ,గంజాత్ముతో దేవతా। మునిబృందమ్ములతోడ నీపవనసో,

ముంగూర్చిచే మోద్పుచుఁ॥౧౭౭॥(వ) కంచుకితగాత్రుండై హంసం
బు వారోహించిచనియె నంతనెల్ల వారుం దమతమ నిలయంబుల కేగిర
య్యెడనిఖిలసజ్జనంబు లొండొరులతోఁ గుమారుమైఁ సోయగంబెన్నం
జతుర్ముఖునికేని తరంబగునే తటాతకా భాగ్యంబు కతంబున శరజ
న్ముండు తాన యావిర్భవించెనని నిరంతరంబుగ్గడించి రావలఁజతుర్థమా
సంబునగృహనిర్గమంబు సేసిషష్ఠమాసంబునం దన్నప్రాశనంబునుద్వి
తీయవత్సరంబునఁ జూడాకర్మంబును బంచమహాయనంబునఁ దేజోవృ
ద్ధిపొంజె నుపనయనంబును బొనర్చె సాక్షిమాత్రుండయిన యొజ్జవల
న వేదాదివిద్యాసమూహంబు నొకమఱి యాకర్ణించినతోనవానినెల్ల
నుగ్రుండుగ్రహించుచుండె॥ (క) అఱువదినాలుగు విద్యల । మఱియు
న్వివిధాస్త్రశస్త్ర,మంత్రము లెల్లం।గఱపెందన కొమరునికిఁ। గఱకం
ఠుఁడులోకహితము, గల్గునటులుగఁ॥౧౭౮॥ (క) వినయాదిసద్గుణం
బుల । ఘనియైయుగ్రుండు భక్తి,గడలుకొనంగఁ । జనకునివలన ధను
ర్వి । ద్యనుగఱచెనుదాను మంత్ర,తంత్రయుతముగఁ॥౧౭౯॥(గీ) ఇల
జనించినయదిమొద, లెనిమిదేండ్ల।లోన విద్యలనెల్ల న,నూనముగను।గ
ఱచిసర్వజ్ఞుఁడయ్యెను,గ్రతనయుండు । తల్లిదండ్రులసేవ సం,తతము
చేసి॥౧౮౦॥(చ) అతఁడు సమాహితుండగుచు, వాతలి దండ్రుల స
త్కృపారస । ప్రతతవిలోక నంబులకుఁ, బాత్రముదై చరియించెఁ
బాండ్యరా । ట్సుతుఁ డతిధైర్యశౌర్యగుణ, సుస్థిరచిత్తనృపాలపుత్ర
క । ప్రతతులఁ గూడి వేడ్కలల,రన్మధురాహ్వయ రాజ ధానిలోఁ॥
౧౮౧॥ (క) చందురుని వెలుఁగుగలిగిన । సుందరపాండ్యుజుని కవు
దు,సారిదిసి వచ్చెఁ । సుందరులకు రమ్యంబౌ । నందపు జవ్వనము
లోచ,నానందముగఁ॥౧౮౨॥ (సీ) విలసితద్యుతిపదు, వృత్తజంఘు
సుజాను వారణహస్తస, వెసరుయుగళుఁ । గంభీరవపృతీ, కాశావల

గ్నుని శాతోదరు నుదార,సత్వదేహుఁ । బరిఘాయతోల్లస,ద్బాహు
విపులవక్షుఁ గంబుసన్నిభకంఠు, తామ్రాధరాంసు । నాయతనేత్రుఁ బ,
ద్మాలయాపద్మాస్యు వనధరకచుని లావణ్యపూర్ణు॥ (గీ) సౌకుమా
ర్యాకరు నసము, సర్వకార్య । ధూర్వహుని సుగుణాన్వితు, దురిత
దూరు । నుగ్రనామునిఁగనిపొంగె, నురుయశుండు । పాండ్యభూవల్లి
భుఁడు జగ,త్పాలకుండు॥౧౮౩॥ (వ) మఱియుఁ బంచదీర్ఘంబును జతు
ర్హ్రస్వంబును బంచసూక్ష్మంబును షడున్నతంబును సప్తరక్తంబును త్రి
గంభీరంబును ద్వివిస్తీర్ణంబునను త్రయస్త్రింశన్మహాపురుష లక్షణంబు
లంబరికించె నెట్లన్న బాహునేత్ర స్తనాంతరంబులును గండస్థలంబులును
నాసికయు దీర్ఘంబులగుటను బంచదీర్ఘత్వంబతనియం దున్నయది జిహ్వ
యు మేఢ్రంబుఁ బృష్ఠంబును జంఘలును హ్రస్వంబు లౌటను జతుర్హ్ర
స్వత్వంబుగలదు దీననితం డత్యంతభాగ్యవంతుండు నయ్యెడి నంగుళిప
ర్వంబులును గేశంబులును దంతంబులును నఖంబులును ద్వక్కును సూ
క్ష్మంబగుటను బంచసూక్ష్మత్వంబు వెలయు దీన నితండు దీర్ఘజీవి
యగుఁ గక్షంబులుఁ గుక్షియు ఘాలంబు నంసంబులు నాసయు నురం
బు నున్నతం బగుటను షడున్నతత్వ మీచాలుని యం దొప్పు దీన నై
శ్వర్యభాజనం బగుఁ బాణిపాదతలంబులు నేత్రాంతములు నఖంబు
లుఁ దాలువులు జిహ్వయు నధరోష్ఠంబు నరుణంబు లౌటను సప్తర
క్తత్వంబితనియందుఁ గలదు దీనం జేసి యితండు సుఖియగు స్వరమ్ము
బలమ్ము నాభియు గంభీరంబు లౌటను త్రిగంభీరత్వం బితనియందు వె
లయు శిరంబు లలాటంబుఁ దనర్పుటను ద్వివిస్తీర్ణత్వంబు వీనియంద
లరును సర్వలక్షణంబు లిచ్చాలునందున్నకతంబున సామ్రాజ్యపదవి
నొంది యితండు మనంగల వాఁడని వెండియు॥ (మ) మహీభారం
బు సమస్త మశ్రీమముగా, మత్యూతిబాహుస్థలిన్ । వహింపన్,

తుమః దయ్యోఁగాన నిపుడు,ద్వాహాంబు గావించి యి । మ్మహి క ధ్యత్తు నొనతుణ నంచుఁ ద్రిజగ,న్మాన్యుండు శంభుం డుమా । మహి శావల్లభుఁ డాత్మలోఁ దలఁచి స్వా,మా త్యాళితో నవ్వలన్॥ ౧౮౪॥ (వ) పుత్రవివాహంబుం గుఱించి చింతించిన వాఁ డయ్యె॥ (క) సుత సంపద్దాయునిఁ జె । ప్పితి నేఁ బదునొక్కఁ డైన, భీముని లీలన్। శ్రు తమై యారోగ్యము ను । ప్పతిలం జేయు నది యిచ్చు,భాగ్య మురు వడిన్॥ ౧౮౫॥ ... ... ❊

—(❁) పం ద్రెం డ వ లీ ల. (❊)—

(సీ) ఏలీలచే సుంద,రేశ్వరుం డాయుధత్రయము నుగ్రుని కిచ్చె, దానిమీకు । నెఱిఁగింతు వినుఁడుమ్మ,నీంద్రులు పిమ్మట మధురాపురీశుం డు,మనమునందుఁ । దనయునికిం గన్య,తగిన దెవ్వత యని యరయుచు న్నంత భా,స్కరకులుండు । కల్యాణపట్టణ,కాంతుండుసోమ శేఖర నామ ధేయ ధూ,వరుఁడు గడఁగి॥ (గీ) యుగ్రచింతాపరుండయి, యుగ్రతప ము । చేత శుభలక్షణాన్విత,శ్రీసమాన । నేకకన్యకఁ బడసి యు,మేశ్వ రాజ్ఞ।స్వప్నమునఁ గాంచియాతఁడు,సంభ్రమమున॥౧౮౬॥ (వ) నిజకు మారి నొక్క విమానంబు నధిరోహింపించి బుధనికరమ్ముతోఁ గ్రచ్చఱ మధుర కేగుదెంచె॥(క) హరునాజ్ఞ సోమశేఖరుఁ । దరుదెంచెను మ ధురకిప్పు,డనివిని తా మ।బ్బురమందియవు డమాత్యులు । త్వరితంబుగ నెదురుకొని య,థాశాస్త్రముగాన్॥౧౮౭॥ (క) క్షేమమున నుంటి రా యని।సామోదప్రశ్నములను, హర్ష యుతుంగా।నామతిమంతు నొ నర్చుచు।సోముని సన్నిధికినతని, నొయ్యనఁ దేరన్॥౧౮౮॥ (వ) దేవదే వుండు నిఖిలాభీష్టదాయకుండు సచ్చిదానంద స్వరూపుఁడు హాలాస్యే శ్వరుండు రాజవేషధరుండు సింహాసనాసీనుండునైన సుందరపాండ్యే శ్వరుంగన్నులపండువుగ దర్శించి॥ (చ) కనకపుఁ బుష్పజాలములఁ,

కాంతి గుణాన్విత రత్నరాశిచే । ననువుగఁ బాండ్యదేవుని ప్రదాబ్జ
యుగంబును బూజసేసి ప్రేమ । క్కనసతని న్మహేశ్వరుఁడు, గేల్గవ
నెత్తి కవుంగిలించి కాంచనమణిభూషణాదుల నొసంగుచు నాతని గౌ
రవించుచున్ ॥౧౮౯॥ (ఉ) సంతసమంది యుండ నొకసద్మముఁ జూపి మ
హేశుఁడంపఁగా । నంతట మంత్రులెల్ల నుపయామ నిమిత్తము పూని
సర్వభూకాంతుల కంచి రాజ్ఞనటు, గానుకల న్మిగులంగఁ దెచ్చి శ్రీ ।
మంతులు వారు నించి రసమానముగా మధురామహాపురిన్ ॥ ౧౯౦ ॥
(మ) తరువాతం గుఱుఁ బిల్చి నీపవనసద్ధాముండు వంచెన్మహీ । వర
కన్యాతనులక్షణంబులు శుభవ్యాప్తిం బరీక్షింప నాం । గిరసుండమ్మే
యినేగి కాంతిమతి యన్న ఘృష్టాలకన్ స్నాత భాసురకాయం గని తాను
పహ్వారమునన్, శోధింపనుద్యుక్తుఁడై ॥ ౧౯౧ ॥ (క) ఆకేశపదాంత
ముగవి । లోకించి మెఱింగి వాని లోలక్షణముల్ । నాకాచార్యుఁడు
దెలుపఁబి నాకధరుని కడకు వచ్చి నయమునఁ బలికెన్ ॥౧౯౨॥ (శా) స్వా
మీ సర్వసులక్షణాంగయుత గా, సర్వజ్ఞ మీచేత నాభూమీశాత్మజజ్ఞా
తయ్యె నయినం, బోల్పుందు మీయాజ్ఞచే । శ్రీమంతంబులు లక్షణం
బు లవి దర్శింపంబడెన్ వాని నో । సోమా చక్కఁగ విన్నవింతు విను
శాస్త్రోక్తంపు మార్గంబునన్ ॥ ౧౯౩ ॥ (వ) తత్కన్యాసమా
న నాకలోకమందుం గానంబడదు కేశంబులు మూర్ధంబు లలాటం
బు లోచనంబులు నాసికయు శ్రోత్రంబులుఁ గపోలంబులు నోష్ఠంబు
లు రదనంబులు జిహ్వయుఁ జుబుకంబును గంధరంబు నురంబు భుజంబు
లుఁ గరంబులుఁ గరశాఖలుఁ గరరుహంబులు నురోజంబులుఁ గుక్షి
యు నాభియు జఘనంబు నూరువులు జానువులు జంఘలు గుల్ఫం
బులుఁ బ్రపదంబులు నంగుళులు నఖరంబులుఁ బదంబులు గంధంబు స్వ
రంబుఁ గాంతియు నను ద్వాత్రింశల్లక్షణ స్థానంబులు వనితలకు వె

లయునందు నీలంబులు స్నిగ్ధంబులు సూక్ష్మంబులు గోమలంబులుఁ గించిదాకుంచితంబులు నగు కేశంబులు సౌభాగ్యసూచకంబులు సువృత్తంబు సమున్నతంబు గజకుంభనిభంబు నగు మూర్ధంబు భర్తకు నాయువు సార్వభౌమత్వంబు నొదవించు నర్ధేందుసంకాశంబు సిరారోమవివర్జితంబు ననిమ్నంబుఁ ద్య్రింగుళోన్నతంబు నగు లలాటం బారోగ్యకారణంబు రక్తాంతంబులు శస్తంబులుఁ గృష్ణతారకంబులు గోక్షీరధవళంబులుఁ గోమలంబులు నీలపక్ష్మంబులునగు నయనంబులు శుభంబులు సమవృత్తపుటంబుఁ దిలపుష్పసమానంబు నగు నాసిక లగ్నుఁ గావించుఁ బ్రలంబంబులు శుభావర్తంబులు నగు కర్ణంబులు మేలు సమకూర్చుఁ దుందిలంబులు వృత్తంబులు సున్నతంబులు నగు కపోలంబులు మంగళసంపాదకంబులు పాటలవర్ణంబు వర్తులంబు మసృణంబు రేఖాభూషిత మధ్యతలంబు నగు నోష్ఠంబు గల వెలంది తేని కతిప్రియురాలయ్యెడిని మసృణంబులు గోక్షీరధవళంబులుఁ గించిదున్నతంబులు నగు నూర్ధ్వాధః ప్రదేశగతద్వాత్రింశద్దశనంబులు శుభకరంబు లరుణంబు మృదులంబు నగు రసజ్ఞ యిష్టభోక్త్రియయ్యెడిని చీనంబు మంజుళంబు ద్వ్యంగుళవృత్తంబు నగు చిబుకంబు మంగళకరంబు మాంసలంబు వర్తులంబు నగు చతురంగుళగళంబు త్రిరేఖాయుతం బేని భర్తృసామ్రాజ్యసూచకం బయ్యెడిని చీవరం బష్టాదశాంగుళ విస్తీర్ణంబు సిరారోమవివర్జితంబు నగు నున్నతవక్షంబు ప్రశస్తంబయ్యెడిని వర్తులంబులు గూఢాస్థిగ్రంధికోమలంబులు ధమనీరోమరహితంబులు నగు భుజంబులునిదోషంబులు మృదుమధ్యోన్నతంబుశుభరేఖాయుతంబునల్పరేఖంబునరంధ్రింబు నగురక్తపాణితలంబు సుఖప్రదంబయ్యెడిని దీర్ఘంబులువృత్తంబులు సుపర్వంబాలు క్రమక్రమకార్శ్యలసితంబులు నగుకర

శాఖలు సుఖసంపత్తిహేతువు లయ్యెడిని మసృణంబులునున్నతంబులుఁ దామ్రంబులువృత్తంబులు నగుకరరుహంబులు భవ్యంబులయ్యెడిని వృత్తంబులు దృఢంబులు మాంసలంబులు సమంబులునగు వక్షోజంబులు భావుకంబులయ్యెడు నత్యల్పంబువిసిరంబు మృదుత్వచంబునగు నుదరంబుగలవెలందినిత్యంబు మృష్టాన్నసేవిని యయ్యెడినిగంభీరంబు దక్షిణావర్తంబు నగునాభి సౌఖ్యసంపాదినియయ్యెడిని కమఠీపృష్ఠంబు గజకుంభంబుంబునుణించుజఘనంబు మంగళకారిగజేంద్రశుండాదండంబుఁ గరభంబుఁ గదళీకాండంబుం దలఁపించుచు సిరారోమహీనంబయిన యూరుయుగ్మంబు వాసికెక్కు వర్తులంబు నంసలంబునగు జానుద్వయంబు ప్రశస్తంబుసమంబులు స్నిగ్ధంబులుఁగ్రమవర్తులంబులురోమహీనంబులు నగుజంఘలు రాజపత్నీత్వంబు ఘటియించు గూఢంబులు విసిరంబులు నవ్యంగములు వర్తులంబులు మనోహరంబులునగు గుల్భంబులు లగ్నగావించుమాంసలంబులు నున్నతంబులు విసిరంబులుఁ గమఠీకర్పరాకారంబులునగు ప్రపదంబులు రాజ్ఞీత్వంబుసూచించును నఖావృతంబులు మృదువులు సమున్నతమ్ములునగు పాదాంగుళులు మేలుఘటించు నిర్మలంబులుఁగోమలంబులు నర్ధేందుసదృశంబులునగు నఖంబులు మంగళకరంబులుమాంసలంబు మృదులంబు మసృణంబుసమంబు నుష్ణంబునరుణంబు నస్వేదంబునగు పాదతలంబు సర్వసౌభాగ్య కారణంబు వికచకమలకల్హారపాటలీచంపక పుష్పతుల్యగంధవంతం బగుశరీరంబు భవ్యకరంబు శుకవల్లకీకోకిలసన్నిభనినాదంబుసౌభాగ్యబోధకంబుతప్తకాంచన సంకాశశరీరకాంతి యుత్తమంబు మదుక్తలక్షణంబులకుం బెఱయవి దుర్లక్షణంబులని యెఱుంగునదిమున్ను త్వదుపదిష్టంబులై మదవధృతంబులైనసులక్షణంబులెల్ల నిపుడుదృష్టంబు లయ్యెస్వామీ యీకాంతి మతీకన్యసులక్షణకల్యాణి భవదాజ్ఞవలనంగుమారుండు చేపట్టం దగినయదియని

విన్నవించి యాంగీరసుండు భక్తిమెయి శంకరచరణయుగళిని మనోనే
త్రంబులిడినిశ్చలుండై మిన్నకుండె॥ (గీ) అంత సుందరప్యాంద్యేశుఁ-
డఖిలకర్మ।కుశలుఁ డఖలజ్ఞుఁడీశుఁడు, కొమరుమిగుల । నొక్క-సుము
హూర్తమందు శు,భోచిత్ర గ । హోళియుతమైన లగ్నమం,నందు నతఁ
డు॥౧౯౪॥ (చ)వ్రతములు స్నాతకక్రియయు,వారిజసంభవ ముఖ్యదేవ
తా।ప్రతతులతోడఁ దీఱిచిస,భార్యుఁడు సోమకులామనామభూ । ప
తివిధియు క్తమా నటులు, భాసురచంద్రనిభాస్యఁ గన్యక।న్మతిమతి శం
భుపుత్త్రునికి, మంత్రవిధంబున ధారవోసినఁ॥౧౯౫॥ (సీ) ఆకస్నియ
కుఁదన,య్యాత్మజునికిఁ గరగ్రహణక్రియలు సమ,గ్రమ్ముగఁ దీర్చి । పరి
ణయోచితవేష, భాసురాలంకారమండితు సుతునొక్క,మత్తగజము ।
నెక్కించికై సేఁత, నింపైనమధుర నూరేగించి వేడుక, లినుమడింప। నచ
టనిష్టప్రద, మమరేశసేవితం బన్వయోచితమైన, యాదిలింగ॥ (గీ) స
న్నిధికినేగికొమరుని, సవినయముగ।సాగి మ్రొక్కించి యాత్మీయ, సద
నమునకు।మగిడి చనుదెంచి శివుఁడు స,ను స్తమంగ । ళాకరుఁ గుమా
రుసతిఁబిలి,యందుఁ జేర్చి॥౧౯౬॥ (క) మనమున ముదంబు వొడమఁ
గఁ । గనకకలశసంభృతముల,గంగాముఖతీ । ర్థనిరఘుజలముల నభి
షే।చనముం జేయించెనపుడు, శాస్త్రోక్తవిధిఁ ॥౧౯౭॥ (క) ఇచ్చె
నుసితాతపత్రము।నెచ్చగు చామరయుగంబు, నితరములగుచుఁ । బొ
చ్చెములేని నృపాంకము । లిచ్చెను గల యన్ని శంభుఁ, డింపొదవం
గఁ॥౧౯౮॥ (సీ) శక్తియు వలయంబుఁ, జండాయుధము నీయఁ దొ
డఁగెను మేశుండు, బుడుతకపుడు । తాపసులార త,త్కారణంబెఱిఁ
గింతు నింద్రుండునబ్ధియు, హేమగిరియు । మున్నొక యప్పుడు,ము
క్కంటికపకృతిఁ జేసినవారైరి,చేవ మీఱి।దాన నయ్యాయుధ,త్రయ
మునవారలఁ గారింపఁదలఁచి శ్రీ,కంధరుండు ॥ (గీ) కాంచనవికార

మును జిత్రకర్మయుతము । భాస్కరాయుతసమమును, బ్రాజ్యర
త్న । మండితంబును దేవేంద్రమకుటతాడ । నంబు వలయంబుఁ ద
న పుత్రునకు నొసంగె॥ ౧౯౯ ॥ (వ) మఱియు దీప్తాగ్నిప్రభయు
నిశితధారయు మంత్రజాలాధిష్ఠితయు నయిన శక్తిని సాగరంబుం దే
కువఁ జేయుచు పొంటెను రిపుదుర్నిరీక్ష్యంబు నాయతసర్వాంగంబుఁ
బ్రభాభాసురంబు నతవదనంబు భీకరాకారంబు నైన చండాయుధం
బును గిరిభేదనంబు పొంటె నొసంగి॥ (క) వీనిఁ గొని వారి నొంచు
ము । మానితతేజమున నంచు,మఱిమఱిఁ బలుకన్ । ధీనిధియై యొ
ప్పెడు త । త్సూనుఁడు గైకొని యతండు, సుమనస్కుండై॥ ౨౦౦॥
(ఉ) బత్తిని దేవదేవపద,పద్మములం బడె వాని నీశ్వరుం । డెత్తి
కవుంగిలించికొని, యెంతయు మూర్కొని యాదలన్ వధూ । చి
త్రజుఁ బుత్రుఁ గాంచి యిలఁ,జెల్వగు నేలఁ గలం డఁటంచుఁ దాఁ।
జిత్తమునందు నుత్సుకత, నొందె స్వధామము చేరు కోర్కె చేన్॥
౨౦౧ ॥ (చ) జననుత పాండ్యభూవిభుఁడు, చక్కఁగ నవ్వది నా
ల్గువేలహా । యనములు రాజ్యమేలి సుతు,నందు మహీభరమెల్ల ని
ల్పి నీ । వనయము ధర్మపద్ధతి స,మాహితబుద్ధి సముత్సుకుండవై।
మనువుము మేదినిం బ్రకృతి, మాన్యుఁడవై యని పల్కె వేడుకన్ ॥
౨౦౨ ॥ (గీ) తెరలి శివుఁడు తటాతకా,దేవితోడఁ । బరమహర్షం
బు నందుచుఁ, బ్రమథగణము । తోడ నంతర్హితుం డయ్యెఁ,దుల్య
హీన । మైన హాలాస్యఘనలింగ, మందు నపుడు॥ ౨౦౩ ॥ (క) నాఁ
డు మొద లుగ్రపాండ్యరా । డీడెనయని కాంతితో మ,హీలోకమునన్।
బ్రోడ తన తండ్రి గఱపిన । జాడం బాలించె నుర్వి,సమ్మదయుతుఁ
డై॥ ౨౦౪ ॥ (వ) అమ్మెయి సార్వభౌముండైన యుగ్రపాండ్యుం
డు నేలం బాలించు నెడ॥ (క) ప్రీతమతులు సప్రజాసం । ఘాతం

బులు సద్గుణాళి, ఖనులై నిరతం । బోతపసు లార లోక । వ్రాత
ములెప్పుడును వెలసె, వదలినచింతన్ ॥౨౦౫॥ (క) విదితంబగుమధు
రేశుని । పదిరెండవ లీల యొక్కఁ, బరి విన్నానె తా । నిదిపురుషా
ర్థము లిచ్చెడిఁ । జదివిన నిఁకఁ జెప్ప నేల, సంయము లారా॥౨౦౬॥

—(*) ప దు మూ డ వ లీ ల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశ్వరుండబ్ధిని శ క్తితాడితముగ, సలిపెదాని।
నుగ్గడించెద వినుం, డుగ్రపాండ్యుండు సన్మార్గవర్తనుఁడు ధర్మ
నిరతుండు।సత్యసంగరుఁడు ప్రజాపాలనాసక్తుఁడై యుండన య్యెడ,
నఖిలమనుజులనిశంబు నిజధర్మమనుగమించుచు సంపదన్వితు లఘుర
హితాత్ములైరి॥ (గీ) నెమ్మినరపాలనంబున, నృపుఁడగుటను । రంజ
నంబున రాజౌట, రాజులకును। బరమధర్మంబు భువిఁ బ్రజాపాలనం
బ। యని యెఱిఁగి యిల నేలెఁ బాండ్యప్రభుండు॥౨౦౭॥ (చ) మనిచెద
రితిప్రసీగతి న,మాత్యసహాయతఁ బొందివానలన్।జనముల హేమభూష
లను,సస్యములం గుసుమంబులన్ సుగో।ధనముల దేవతాగృహాక్రదంబ
ములం గడునించి రాజ్యము । న్ఘనబలుఁడుగ్రపాండ్యుఁడు వినష్టసప
త్నముగా నొనర్చుచున్॥౨౦౮॥ (సీ) కుటిలసంచారము,చటియాపగల
యంద తమముయామినులంద, తపసులార। సుందరులంద రజోవిజృం
భణము కూడ్డాలాదులందునె, దండవార్త।యాపథంబులయంద, య
య్యెడఁగుష్ఠంబు విభ్రమ మానాటు, వెలఁదులంద । మాతంగముల
యంద,మత్తత పరికింపవనితలయంద కఠినహృదయత ॥ (గీ) బంభర
ములందునే మధు, పానవాంఛ । భంగము జలాశయము లంద, ప
రఁగుచుండుఁ।గాని జనములయందవి, గానఁ బడవు। మధురనతఁ డేలు
దినముల, మఱియునందు ॥ ౨౦౯ ॥ (ఉ) పెక్కులు పుణ్య భూజ
ములు,పెంపెసఁగ న్బనసాదులందు న । ల్దిక్కులఁ జూడనెప్పుడుల,

లిగ్గుసుమించిఫలించి యెంతయుఁ । నెక్కొని యున్నవవ్వేడల,
నీటుగఁదోఁటలు పూలరాసులు।న్నికుట్టమై తటాకములు, మీటెనుగ
ల్వలఁదమ్ములం గడుఁ॥౨౧౦॥(క) ఈమొదలగు గుణములు గల।భూ
మినిధర్మంబుతోడఁ, బాల్పుగనేలెఁ । సోమజుఁడుగ్రుం డాదా ।
ర్యామేయపరాక్రముఁడు నృ, పాభినుతుండై॥౨౧౧॥ (వ) అట్టియెడఁ
బ్రాణులకందఱకుఁ దద్దయువృద్ధి ఘటిల్లె (ఉ) ఉగ్రుఁడు సార్వభౌముఁ
డిర,నొందఁగఁ జేసెయథావిధి న్నృపా।రాగ్రణి రాజసూయముఖ, యా
గములఁ బహుదక్షిణంబులఁ।విగ్రహమందు బాణముల, వేగము చాప
మునందుఁ గూర్చుచ । త్యుగ్రవిపక్షసైనికుల, నొంచుచుఁ బాఱఁగఁ
దోలులీలగాఁ॥౨౧౨॥(క)ఉగ్రశ్రవసుని పోల్కిన । మగ్రశ్రీయుక్తుఁడంత,హయమేధము లా । యుగ్రుండొనరిచె శివునియ।నుగ్రహమున నాల్గుదక్కనూటని వరుసఁ॥౨౧౩॥ (సీ) భయము నసూయయుఁ, బ్రతిఘముఁబెనఁగొని మానసమందుండ,మఘవుఁడపుడు। ప్రజల మంచుటయయీ, పార్థివోత్తమునికిఁ గల్మిపొంపిరివోవు, కారణంబు । దానివేలార్పఁగఁ,దగువెర వెయ్యదియతనిసంపద లెట్టు,లడఁగు వేగ। నట్టుసేయంజను,నని నిశ్చయించిరత్నాకరు రావించి,యనియె నిట్లు ॥ (గీ) నాకపురిమించు సుగుణిని, నగరి మధుర । నమితకల్లోలమాలాన్వి,తాప్రవాహ। మగ్న నురువడిఁగావింపు, మనుజకోటి। పెల్కుఱి యడంగునందని,పల్కె నపుడు॥౨౧౪॥ (క) సురనాయకు నానతిఁదన । శిరమునఁదాలిచిపయోధి, శీఘ్రింబునఁదా । నరుదెంచె మధుర కప్పుడు । హరమహిమాధిక్య ముల్ల,మందుఁ దలఁపకఁ॥౨౧౫॥(క) నడిరేయినటకు రాఁగా।గడలి మహాశైలతుల్య, కల్లోలములఁ । జడిసి జనులెల్ల దోడ్తోఁ।గడఁగిరి పరువెత్తిపోవఁ,గళవళపడుచుఁ॥౨౧౬॥ (క) హాలాస్యేశ మహేశ ద । యాళుండా జనుల కాదవు,నంగదగనిభూ । పా

పాలుని కుగాౖఖ్యునికి సు । శీలునికినీ స్వప్నమందుఁ, జెప్పెను వేగన్ ॥
౨౧౬ ॥ (గీ) లెమ్ములెమ్ము తృతీయ పురమ్ము ౖమింగఁ । దొడఁగె
ను మహాబ్ధిభూపాల,పుడమి జనుల । నరసి రంజింప కున్ననీ, కగునె
రాజ । నామ మనుదును మఱియుభూ,నాథుతోడ॥ ౨౧౭ ॥ (గీ)
జనుల క్షతహీనుల నొనర్ప,క్షత్రియుఁడని । పాలనము సేయు కత
న నృ,పాలకుఁడని । యవనిపతి పేరొ్కనంబడు, నట్లుకాక । బ్రి
తుకు చునికి నీకియ్యది, పాడియగునె॥ ౨౧౮ ॥ (క) మధిరాచలచ్చి
పయునీ । వాదవింపవు రాత్రివేళ,నుర్వీనాథా । నిదురించెద వేమి
స్వడు ౯ వదలింపుము జనుల కబ్ధి, వలని భయంబున్॥ ౨౨౦॥ (మ)
జనసంరక్ష కుపాయమేఁ దెలిపెదన్,ధాత్రీపాల యాలింపుమా । ము
ను నేనిచ్చిన శక్తిఁ గైకొని వడిం, బొల్పారఁగా నేయుమీ। వనధిందద్ఘ
నతాడనంబున నమూ,పారంబు నిస్తేజమై । చనెడి న్నీవటు లేగ కిచ్చ
ట నయి,చ్చన్ సుప్తిమై నుండినన్॥ ౨౨౧ ॥ (చ) సకలజనాఢ్య నీ
మధురఁ, జయ్యన నిన్నును ముంచు నబ్ధి యం । చకలుషుఁ డీశుఁ డా
త్మజుని, యందపు ఫాలమునందుఁ బేమిఁ భూ । తిక నిడి కేలమేలొ్క
లిపి, తీవ్రముగాఁగను బొమ్ము పొమ్ము నీ । వికఁ మసలంగ రాదను
చుఁ, బ్రేరణ సేయుచుఁ గన్మొఱంగుడున్॥ ౨౨౨ ॥ (గీ) అతఁడు
మేలొ్కని వడిలేచి, యపుడు మంత్రి । వరుల కాస్వప్న మెఱిఁగిం
ప, వారుదాని । విని సవిస్మయులై యుమా,విభుఁడు నిన్నుఁ । బ్రే
రితుం జేసె నన్య లె,వ్వారుఁగారు॥ ౨౨౩ ॥ (క) కలనిపుడు విన్న
తెఱఁగునఁ । దలఁగక యొనరింపు మవని, ధయితా యనివా । రలు
వలుకుడు నుగ్రమహా । బలతేజుఁడు శక్తిఁ దాల్చి, భాసురశక్తిన్ ॥
౨౨౪॥ (వ) అమ్మెయి ససంభ్రముఁడై యతండు సోమసుందరోప
దిష్టంబూహించుచు సంభస్సంఘట్టనోద్భూతతూర్యధ్వనిసమాకులంబు

దుష్టసత్వానేకభటపూరితపార్శ్వకంబుఁ బ్రవాహసంఘట్ట శంఖఘోషకలితంబుఁ బద్ధీకృతోర్మివ్రాత పురోగామి జృంభితంబు నిజరాజ్యగ్రహణసముద్యుక్త సమాగత పరసైన్య భయప్రదంబు నగు పాథోధి నాలోకించి సాధ్వసంబు వీడి క్షణకాలంబు నిలిచె నాంబుం డయ్యెడ. సిద్ధవేషధరుండై తోడం జనుదేరఁ దత్కారుణ్య కటాక్ష చోదితుండయి యుగ్రేందు జలప్రవాహంబు వేలార్చు బొంగె సువర్ణకింకిణీ జాల కోలాహల విరాజితయుఁ గాలాగ్నిసమజ్వాలామాలామంత్రాభి మంత్రితయు నగుశక్తి న్నిగిడ్చిసింధువుం బాష్పీకృదధ్నంబుగా నొనర్చుడు సుందరేశ్వరుండతని నాలోకించి ముదిత స్వాంతుం డైవరంబులు పెక్కొసంగి యచ్చోట విద్వద్బృందంబుం గల్పించి మధురనుండు పండితు లుత్తమమధ్యము లయ్యెద రియ్యాధములు గంగా తీరమందు జనియింపం గలరని వచించి జీవన్ముక్తి పురీశ్వరుండు కోటి శీతాంశుసన్నిభంబును జ్యోతిర్మయంబు నగు మెయిందాల్చిప్రత్యక్షంబుగ నెల్లరుదర్శించి యచ్చెరుపడు చుండ నభోమార్గమ్మునఁ జనుదెంచిమూలలింగమం దంతర్హితుండయ్యె నమ్మెయిందచ్చిత్రంబు విలోకించియుగ్రపాండ్యుం డమాత్యులతో మూలలింగసన్నిధికిం జని ॥ (క)
వినుతించి బహువిధంబుల । వినయంబున మ్రొక్కిమ్రొక్కి, విశ్వేశునికిన్ । ఘనలింగపురోభాగ । మ్మునఁ గడలియతుదగఁ,గల్గు భూమినొసంగెన్॥ ౨౨౫॥ (క) ఈయుది పదుమూడవదగు। శ్రీమొనఁగెడి లీలవిన్నఁ,జేటు తలఁగువే । పాయును నిరయభయం బఖి। లాయుతఫల సిద్ధిగల్గు,నది మదినున్నన్॥ ౨౨౬॥

—* పదునాల్గవ లీల. *—

సీ॥ ఏలీలచే సుంద,రేశ్వరుం డింద్రునిమకుటంబు విదళించె, మానులార।యద్దానివచియింతు, నాదృతి మెయి వినుండెంద్ర పాండ్యేశుల, కి

రువురకును। వైర మించుకక ల్గెఁ, గారణింబ ద్దాని కేమొకో యెవ్వారు, నె
ఱుఁగరైరి। వినయంబుతో గుహుఁ, వేఁడినా యెఱిఁగిన యర్థం బెఱింగిం
తు, నది వినుండు॥ (గీ) చేరచోళపాండ్య, భూరమణుల రాజ్య। తలము
లందుమున్ను, తడసె వృష్టి। భువిఁగలట్టి జీవు, లవిసిరి సెల్లుగఁ। గొల్చు నీ
రుఁబిల్లుఁ, గోదువ యగుట॥౨౨౭॥ (క) తరులాదిగలవి యెండెను। సర
గఁదపన మొండెనపుడు, సర్వజనములి। ష్కిరములు మెగములుఁదర్భా।
వరులాయ ఆ్వాతముఁ గని, వనరు చొకయెడఁ॥౨౨౮॥ (చ) కలసిమ
హీశులొండొరులు, కాఁదగు చెయ్దము నెంచి కొర్చ్చటన్। మలయగిరీంద్ర
మధ్యగత, మందిరమం దిరవొందుచున్న యా। కలుషవనానలుఁ గరళ,
కంఠుఁగదంబవనేశు నెమ్మదిం। దలఁచుచు రాత్రియుంబవలుఁ, దద్దయుఁ
బూజయొనర్చు నన్నటన్॥౨౨౯॥ (క) వినయంబుతోడ వారలు। గని
వృష్టియభావ మగుటఁ, గడఁకం బలుక। న్వినుచు। గ్రహప్రతికూలగ। తిని
గాఁగలవాని దివ్యదృష్టిం గనుచున్॥౨౩౦॥ (క) [illegible]డ్య చేరచోళ
మ। హీపాగ్రణులార యిప్పు, డెన సెను గ్రూర। వ్యా[illegible]మైన క్షామం।
బేపుగ రెండాఱు లేఁడు, లేఁచఁ గలదియై॥౨౩౧॥ (వ) వెండియు సర్వ
గ్రహములలో భౌముండు భాస్కరుండు భార్గవునికిం బురోగాములు
గా భార్గవుండు మహావక్రగమనుండుగా నయ్యెఁగావున వృష్టి కవకా
శంబు గలుగ దయ్యె నైననొండువెర పుగ్గడింతు హాలాస్యనాయకుండు
భోగమోక్షప్రదుండు విపన్నజనసేవనీయుండు మీరద్దేవుని సమాహిత
చిత్తుల్లరై యారాధించి తత్ప్రసాదంబునై నీప్సితం బొందుండనుడుఁ బ్రీ
తులై తత్సేవనంబు తెఱంగెట్టిది మాకెఱింగింపు మనుటయు సోమవా
రమహావ్రతంబు వారి కుపదేశించితి॥ (ఉ) దానిప్రభావము న్వినిము, దం
బుమదింబొదలం దలరించుచుం। బూనిక సోమసుందరుని, బొల్పగు క్షేత్ర
ముఁజొచ్చి భక్తిమై। స్నానము హేమపుష్కరిణిఁ, జయ్యనఁ జేసి పవిత్రులై

మహీ।జానులు భూతిమాలికలఁ, జక్కఁగఁ దాలిచి నిశ్చలాత్ములై ॥
౨౩౨॥(మ) దినకృత్యంబుల నెల్లఁదీర్చి యుమా, దేవీశసంతుష్టికా।
దినిదానంబగు శంకరవ్రతము భ, క్తింబూర్తిగావించి త। ద్ఘనలింగం
బిటుగొల్చి యంతపయి భూ, కాంతుల్నుతు ల్సల్పిమ। న్ననఁజేమోడిచి
వృష్టిలబ్ధికి శివుం, బ్రార్థించుచున్నంతటన్॥ ౨౩౩॥ (ఉ) ఆసమయంబు
నశ్శివుని, యానతి నప్పుడె వారికెల్ల ను। ల్లాసముఁ గూర్చుపల్కు చద,
లన్ జనియించివిధించె వృష్టికి। న్వాసవుఁ డయ్యెఁ గర్త నృప, వల్లభు
లార చనుండు మీరు మ। చ్ఛాసనశక్తిమై దివికి, శక్రుని వేఁడ్కదుపూ
ర్ణవృష్టికై॥ ౨౩౪ ॥ (గీ) చదల నేగఁడు శక్తి మీ, కొదవు నని నెడు।
నిట్టి యమృతోపమానము, హేశఫణితి। విని ముదము నొంది మానవ,
విభులు వేగ। గగనచరులయి పురుహూతు, కడకుఁ జనిరి॥ ౨౩౫ ॥
(క) తొలుతనె వారల రాకడఁ। దెలిసి సురేశ్వరుఁడు జ్ఞాన, దృష్టి
నిముసటన్। దళములగు భద్రపీఠ। మ్ములఁ గల్పించెను నిమేష, మున
నిజసభలోన్॥ ౨౩౬ ॥ (వ) అయ్యెడఁ జేరచోళభూవల్లభులుమం
దరిగి పురుహూతునికిం గేల్మోగిచ్చి తదనుజ్ఞ వడసి పీఠంబు లధిష్ఠించి
రి పాండ్యాధీశ్వరుండు నమ్మయి వాఁడు గాక ॥ (క) తనకొఱకుఁ
గల్పితంబయి। తనరెడి నున్నతపుఁ బీఠిఁ, దృజియించి సురేం। ద్రు
ని యున్నతంపు సింహా। సనతలమునఁ గూరుచుండె, సరసఁ జెలువు
గన్॥ ౨౩౭ ॥ (గీ) వారిఁ గని వజ్రి మోదిత, స్వాంతుఁ డగుచు। స
త్కృతి యొనర్చి మీర లి, చ్చటికి నేమి। పని గుఱిచి వచ్చితిరి ప్రీతిఁ,
బలుకుఁ డనుచుఁ। జేరచోళులు చాటువు, లారఁ బలికి॥ ౨౩౮॥ (మ)
తమదేశమ్ముల వృష్టి లేమియును న, ద్దాన న్సముత్పన్నదుః। ఖములం
జెప్పుడు దాని దేవపతి యా, కర్ణించి పంచెంబయో। దములన్వారి
ఘాసంగఁ బాండ్యుఁడు లస, న్మానంబుగా పాదుకొం। చమరం జెప్పక

యూరకుండె నిజరాజ్యపోషిద్ధతత్క్షామముల్ ॥ ౨౩౯ ॥ (క) వేలుపు
తేనికి నోర్వమి । చాలఁ గలిగె నప్పుడతఁడు, స్వల్పాదరుఁడై । తేలిక
యగు భూపుల భూ । పాలురకుం జేరచోళ, పతుల కొసంగెన్ ॥
౨౪౦ ॥ (సీ) అవల మోవనశక్య,మైన దానిని మహాభార రత్న వికా
ర,హార మొండు । దెచ్చి యాయుగు్రని,కిచ్చె నిందు్రఁడువాని శక్తిఁ
జూడంగ నా,త్క్ష్మాధిపుఁడును । దన్మాలఁ దాలిచెఁ, దానది గనుఁ గో
ని విస్మయస్వాంతుఁడై,విబుధనాథుఁ । డీర్ష్యాయుతుండయి, యిట్ల
ను నో పాండ్య దేశనాయక కడు,దిట్టవుగ్ర॥ (గీ) వంశ్యునితనంబువిస్మ
యా,వహముగ మది । కెఱుకపడె నిక్కమవనిఁ బాం, డ్యేశ్వరుండు।
హారధారియనం బడు,నట్టి పేరు। వడసెదవు సుమ్ము నీవు వి,స్పష్టముగ
ను॥ ౨౪౧॥ (క)సుందర పాండ్యుండను పే। రొందఁగలవు నావచించె,ను
గ్రనృపతి దా । బృందారకనాథునియా । నందమునకు నద్భుతవచ,నం
బులనంతన్॥ ౨౪౨॥ (వ) వేగంటివేలు పాముప్పురతేఁడుల నిజదేశం
బులకనిచెఁ జేరచోళుల దేశములందుఁ గాల వర్షంబులు చక్కఁగాఁ
గురిసెఁబాండ్య దేశమం దొక్కడను గురియవయ్యెఁ జేరచోళుల దేశ
ములందు ధాన్య రాసులు వర్ధిల్లుటయుఁ బాండ్యుండు లజ్జాక్రాంతుం
డయ్యుధీరత్వవిభాసితుండయియుండె నిట్లింద్రపాండ్యుల కొండొరుల
కుల్లంబులందు వైమనస్యంబు నిచ్చలునుండె నట్టియెడ ॥ (చ) వనము
లఁగ్రూరజంతువులు, వానిరిలేమినొకప్డు వేఁటకై।చని మలయాద్రియం
దలయ,శస్త్ర మృగాదులతోడ నంతటన్।బనివడి సంచరించుచును, బల్మి
నినల్వురఁ బుష్కరాదులన్।ఘనపతులం దదీయకట, కంబున నుండెడు
వారిఁ బట్టియున్॥ ౨౪౩॥(గీ) దిట్టతనము మెఱయఁ,గట్టించి వారలఁ।
బురికిఁదెచ్చి యపుడె,పావ రడంగ। నిగళయుతులఁ జేసి, నెవ్వడిఁ జెఱ
సాల। యందుఁద్రోచెనింద్రుఁ,డయ్యదివిని॥ ౨౪౪॥ (క)కలహమునకు నే

తెంచెను। దోలఁగక రోషంబుతోడఁ, దోడనె పాండ్యుం। డులుకకతిధీ
రుఁడై దా। వెలువడె నంతఃపురంబు, విజిగీషుండై॥౧౪౫॥ (గీ) సోమ
సుందరాఖ్య, సుభగలింగమునకు। మీననేత్రఁగూడి, మెలఁగు స్వామి। కల
రుభక్తితోడ, వలగొనినుతియించి । చేమొగిడ్చి పోరు, పై మనమున॥
౨౪౬॥ (పంచచామరవృత్తము) విమానమెక్కి వచ్చి యింద్రుఁ, వేగఁ
దాఁకి యుద్ధము। న్నమానహీన తేజుఁ డుగ్ర, నాముఁడంతఁ జేయఁబూ।
నె మేఘయాన పాండ్యదేశ, నేత లిర్వురిట్లుని। క్రమించిపోరి రుజ్వలచ్ఛ,
రవ్రజంబుల న్వడిన్॥౨౪౭॥ (సీ) ఆగ్నేయమును వారు, ణాస్త్రంబుచేత
నువారుణంబును గంధ, వహముచేత। నాగంధవహము నా, గాస్త్రంబు
చేతను నాగాస్త్రమును సుప, ర్ణంబుచేత। సౌపర్ణము ఘనపా, శం
బుచేతనుఘనపాశ మిభాస్త్రప్ర, భావమునను । సరగ నిభాస్త్రంబు,
సైంహంబుచేతను సైంహంబు శారభా, స్త్రంబుచేతఁ॥ (గీ) ద్రుంచి
యనుదమకరముల, మించియున్న। విండులను దీవ్రశరములఁ, జెండిచెం
డి। క్రుద్ధులైపూని రటుమల్ల, యుద్ధమునకు। దేవతానాయకుఁడుఁ బాం
డ్య, దేశవిభుఁడు॥౨౪౮॥ (ద్రుతవిలంబితము) కులిశనిష్ఠుర, గోపతిముష్టు
లన్ । బలసపత్నక, బంధురనేత్రమం। డలయుతాంగము, డస్సెను ద
ద్దయున్। బలయుతుండయి, వాసవుఁ డయ్యెడన్॥౨౪౯॥ (గీ) హైమగి
రితుల్యసారవ, జ్రాయుధంబు । బాహువునఁ దాల్చి కాలుని, భంగి వెల
సె । నర్కకోటిపరిభావల, యాయుధంబుఁ। బట్టి పాండ్యేశ్వరుఁడు
చక్రి, భాతిఁ గ్రాలెఁ॥౨౫౦॥ (వ) అత్తఱి మఘవుండు దంభోళిని బాం
డ్యుపైవైవ నయ్యుగ్రుండు వలయాయుధంబును బిట్టు త్రిప్పి యతని
పైఁబఱపె॥ (క) పలుమంటల నురువడిను। జ్వలగతి నేతెంచు పవిని, బ
డఁగొట్టి ధరా। తలమున నింద్రునిమౌళిని। దోలఁచెను వలయాయుధం
బు, ధూర్జటి కరుణన్॥౨౫౧॥ (మత్తకోకిల) సోమసుందరలింగభక్తిమ,

హిమాన్నతిందగుచున్న యా। భూమినాయకు సుగ్రీపాండ్యునిఁ, బోర
నోర్వఁగనోప నం। చో మునీశ్వరులార తానుది,నూహసేయుచు భీతిసు।
త్రాముఁడప్పుడు దేవలోకము,దారి పట్టిచనెన్వడిక్॥౨౫౨॥(చ) అని
మిషనాథునోర్చి చతు,రంగబలాన్వితుఁడై. శివాత్మజుం।డనువుగఁ దూ
ర్యఘోషము లు,దగ్రజయారవము ల్సెలంగఁగాఁ। జని మధురాపురిం
దనరు,శర్వుని కానతుఁడై ముదంబుమై। దనసిలయంబుఁ జేరెఁబ్రిమ,దా
మణులోలిఁనివాళు లెత్తఁగ॥౨౫౩॥(మ) అమరేశుఁడు కిరీటశూన్య
శిరుఁడై, హాలాస్యనాథుఁడు గా। చెమదీయంబు శిరంబు నంచు మిగు
లం,జింత్రించి సం దేహతా। న్యమతిం జేరె స్వకీయపట్టణము మం,దాత్మా
నతగ్రీవుఁడై। యమర స్మేఘవిమోచనమ్మునకునై యామీఁదఁ జింతింపు
చుఁ॥౨౫౪॥(సీ) పాండ్యమహారాజ, పరికింపనీవు మహాబలుండవు మ
హీ,యందునీకు। సముఁడులేఁడు త్వదీయ,శక్తులుత్సాహాదికమ్ములుదు
ర్నిరీ,క్షములు నాదు। మొగుళులవిడిచినా,మోలకు వేగంబుగాఁ బంపు
మిఁక యథా,కాలమునను। నీదేశమున వృష్టి, నెట్టనఁ గురియింతు సందియ
పడకుము, డెందమందు॥(గీ) ననిలిఖించి పత్రి,కను బాండ్యభూపతి।
కని పెదూతవలన, నవుపుదానే। నెఱిఁగి యుగ్రనృపతి,యెద నంతసూ
హించి। యెవఁడుపూట కాఁపు, వృష్టికనియె॥౨౫౫॥(వ) అప్పుడు సప్త
గ్రామాధిపులలో నొక్కండు శంభుభక్తియందు శౌర్యంబునందు య
శంబునందు సంపత్తియందుఁ బ్రఖ్యాతుండగు నేకవీరుండను సార్థక
నామధేయుండు పురుహూత ప్రీత్యర్థంబు పూటకాఁపు నేనైతినని ప
ల్కుడుఁ బాండ్యమహీపాలుండు పుష్కలావర్తకాది మేఘనాయకుల వీ
డుకొల్పె నాఁడు దొడంగి యద్దేశంబు సువృష్టిగల్గి సుభిక్షం బయ్యె నెల్ల జ
నంబులు ముదితాత్ములైరి పదునాల్గవలీల యిట్టిది॥ (క) వేగ సువృష్టి
కరంబగు । నీగిరిశు నిలీల విన్న, నెవఁడైనఁ గనుఁ। భోగములయశ్రే.

ష్టంబుగ । రాగిలుఁ బురుషార్థముల ని,రంతర మవనిన్ ॥ ౨౫౬ ॥ *

—(*) పదునైదవ లీల. (*)—

సీ॥ ఏలీలనుగ్రుండు, హేమాచలమును జండాయుధంబున మోఁది,
యమితధనముఁ । గైకొనెనద్దాని, మీకు నెఱింగింతు వినుఁడు మునీంద్రు
లు విమలభక్తి । శాస్త్రచోదితముగ,సలిపినయట్టి యాయురుసోమవా
రవ్ర,తోత్సవమున । సరోక్కదయమున సా,యంకాలమున సోమదేవు
నికొనరించు, సేవనమున ॥ (గీ) సర్వభాగ్యవీర్య, సంపత్తులు యశం
బులనుగ్రపాండ్యునిని స,ముచ్ఛ్రయముగఁ। బొరసె నిత్యమనుడు, మును
లుకుంభజుఁ గాంచి । యిట్టులనిరి కుతుక, ముట్టిపడఁగ॥ ౨౫౭ ॥ (క)
నుతచరితసోమవార । వ్రతవిధి మాకెఱుఁగఁ దెల్పి, వాంఛలలరఁబ ।
స్తుతలీలఁ జెప్పుమావల । గతకల్మష నానగస్త్రీ,కడఁగి యిటులనున్ ॥
౨౫౮ ॥ (క) మీరడుగు ప్రశ్నమదికిం। పాగెడు లోకమునకుహితమౌ
తనిపుడు నేఁ। బేరిమిఁ జెప్పెదఁబుణ్యా। పారం బగుచున్న సోమ,వార
వ్రతమున్ ॥ ౨౫౯ ॥ (గీ) శంభుసాయుజ్యరూపంబు, సర్వజంతు। దుర్ల
భంబగు మోక్షంబు, తోడఁగి దేని। నాచరించిన సులభంబ,యగునో య
ట్టి। సోమవారవ్రతమ్మును, బ్రేమవినుఁడు ॥ ౨౬౦ ॥ (ఉ) సర్వసుపర్వులం
దుఁగన,శంభుఁడు వర్యుఁడు సర్వదేవులం । బార్వతి వర్య మెట్లటుల,
భాసిలు నెల్ల వ్రతంబులందు నీ । యుర్విని సోమవాసరస, ముల్లసిత
వ్రతముత్తమం బగున్ । శర్వకథాసుధాభరిత,సచ్ఛ్రితి కుంభకులా
కర యారయున్ ॥ ౨౬౧ ॥ (ఉ) త్న్మాతలమందు సోమదివ,స వ్రత
ముందమశక్తి కహర్ణమౌ । రీతిగ నేరు సేయుదురు, ప్రేల్మిడి వారల
సర్వశాత్రవ । వ్రాతము నామయంబులును,వారల యిక్కలము న్న
శించుఁబు । న్యాతత గౌరవమ్మునను మహాసుఖము ల్గనఁగొందు రెల్లె
డన్ ॥ ౨౬౨ ॥ (గీ) అమవస న్విధువాసర,మరుగుదెంచె। నేనితద్వి

త మతిఫల, మిచ్చు నంఘు । ము న్పురాతనపుణ్యాని,త్పురుషు లెల్లఁ। జె
ప్పఁగా వింటినే మౌని,సింహులార॥ ౨౬౩॥ (సీ) మేరుముఖాఖిల, మే
దినీక్షేత్రములందుఁ జేయుంబడి, నట్టి సోమ । వారవ్రతము కంటె,వా
మదేవక్షేత్రమైన శ్రీహాలాస్య,మందు సోమ । సుందర సన్నిధి, యం
దుఁజేయుంబడి నద్ది తతోఽకటిగు,ణాన్వితఫల । మొగి నిచ్చు నిశ్చయం,
బుగను గావున నిజహితము గోరెడు నతం, డెవ్వఁడేని॥ (గీ) సుందరే
శునికట,మందెందు వాసర । వ్రతేమఁ జేయు నదిక,పదిఁ యుమను।
గూడి సోముఁడయ్యెఁ, గుతలమందావార । మమితఫలమునిచ్చు, నం
డ్రుబుధులు॥ ౨౬౪ ॥ (వ) వెండియు నేతద్వ్రతంబు సంకల్పించి యు
పవాసం బొండె నక్తభోజనంబొండె నేకభుక్తంబొండె నొక్క నియ
మంబు నరుం డవలంబించు నది నియమంబున ఫలం బొందు ననియమం
బున లగ్గొదవదు॥ (క) ఘనపుణ్యసోమవాసర । మున సోముం గూ
ర్చిఁ జేయు,పుణ్యమనంతం । బని తెల్పితి నీకవినుఁడో । మునులారా
వ్రతవిధాన, మును వచియింతుక్ ॥ ౨౬౫ ॥ (వ) అయ్యది విన్న
మాత్రంబున నందఱకు సర్వైశ్వర్యప్రదాయకంబు కార్తికమంచేని
మార్గశీర్ష మంచేని యితరమాసమ్ములంచేని కర్తకుఁ బ్రియంబ
యి శూన్యాదిదోషరహితంబగు నామాసమందు సోమవారవ్రతంబు
ప్రక్రమించు నది యేతద్విధికిఁ జాంద్రమానమాసంబు లుత్తమంబు లం
దు దేవదైత్యమునీంద్రాదిస్తూయమానంబు శివప్రియంబు శుభావహం
బు వారావతంసంబు నగు మొదలి సోమవారమం దుషఃకాలంబున
లేచి మీనాక్షీదేవీయుక్తుని సోమసుందరుని శ్రీహాలాస్యమందున్నవా
నిఁగాఁ దలంచు నది దంతధావనపూర్వకనిత్యకృత్యమ్ములు దీర్చి స్నా
నాదినైమిత్తికకర్మములారంభించునది భస్మంబు బిల్వవృక్షమూలమృ
త్తికయు గోమయంబుఁ దిలలు దర్భలు నాదల నిడికొని హేమ

పద్మాకరమందుఁ బవిత్రము కేలం దాల్చి సంకల్పించి పిదపనోసుం
దరేశ్వరా సర్వేశ్వరా భుక్తిముక్తిప్రదంబయిన యీతీర్థమందు ము
నుంగ నాకనుజ్ఞ యిమ్మా యెవ్వనికేశంబులు మేఘంబులో సర్వావ
యవసంధులు నదులోఁ గుక్షి చతుస్సముద్రంబులోయట్టి యుదకస్వ
రూపుండవైన నీకు నమస్కారంబని యుగ్గడించియుపస్పర్శంబు సేయు
నది వేదమంత్రమ్ముల రుద్రసూక్తంబుల జపించు నది స్నానానంత
రంబు శ్వేతవస్త్రధరుండును సమాహితమనస్కుండుఁ గామక్రోధాద్య
హంకారద్వేషపిశునతావర్జితుండునై మాలతీమల్లికాది శ్వేతకుసుమం
బులచేఁ గుందకేసరన మేరు శుక్లార్కకుశేశయంబులచే నఖండబిల్వప
త్రమ్ములచే సాక్షతతిలలచే సోమసుందరు నర్చించునది॥ (సీ) దీక్షావిహీ
న సూ, దేవులు దీక్షితక్షత్రియపరిభృతులు, శంభులింగ। పూజకనర్హు
లు, పాసఁగవారెల్లను నర్హావిప్రులచేత, హరసపర్య। గావింపఁగాఁ జ
నుఁ, గాదేని వెలుపల స్వేష్టలింగంబుఁ బూజింపఁదగును। బూజాపరుం
డేక, భుక్తవ్రతుఁడు తాను మధ్యాహ్నమందును, మానులార ॥ (గీ)
వరుసనక్తవ్రతుఁ డుప, వాసి రేయి। నల్పవలె శంభుపూజను, సర్వమం
త్ర। ములకుఁ బంచాక్షరియు నెల్ల, పుష్పపత్ర। ములకుబిల్వంబు మిన్న
యై, వెలయుఁ గాన॥ ౨౬౬॥ (గీ) హరుని నారెంటనర్చించు, నధి యుమే
శ। వదనగహ్వరమున వెలు, వడిన యట్టి। సప్తకోటిమంత్రంబులు, సవతు
గాపు। హరుని పంచాక్షరీషోడ, శాంశమునకు॥ ౨౬౭ ॥ (వ) ఇదియు
నుంగాక దీక్షితుండేని యదీక్షితుండేని యథాక్రమంబున నేని కొండొ
క విధంబున నేని పంచాక్షరంబు జపించువాఁడు శంకరునికిం గింకరుండ
గు బ్రహ్మహత్యయు భ్రూణహత్యయు మఱియులాంటి పాతకంబులా
నర్చినవాఁడు నమ్మనువుం జపించె నేనితోడ్తో ముక్తుండగు నిటసందియం
బువలదు పుణ్యశ్లోకంబులం దింకకు సేష్యనస్కారకృత్యంబు దోఁపఁజని యె

తింగి విద్వాంసుండు జ్ఞానహేతువు శుభకరంబు నగు పంచాక్షరి జపి యించునది స్త్రీలింగోచ్చారిత యయ్యేనేని యియ్యది యదేవీమంత్రం బనగుంగాన నిజ్జప్యంబునన పార్వతీపరమేశ్వరుల నర్చించునది.॥ (క) పంచాక్షరమంత్రంబునఁ। జందన్నాలార పత్రచయమున శివుఁబూ।జిం చినమనుజుఁడు దొరకొను । నెంచ నలవి గాని యట్టి, యీశ్వరపద ముగ॥ ౨౬౮॥ (క) రాతిరి పవలు నొనర్చిన। పాతకము లడంగ బిల్వ; పాదపమును దాఁ। బ్రీతిం గాంచుటఁ దాఁకుట। నోతాపసులార దా ని, నుర్వి నెఱుఁగుటగ॥ ౨౬౯ ॥ (క) ఏనరుఁ డత్య సమయమున। మేనఁ గలయ బిల్వమూల, మృత్తు నలఁది పా। పానిలముఁ బాయు వాఁడీ । శానపదముఁ బొందఁ గలఁడు, సత్యము సుండీ॥ ౨౭౦॥ (క) మారేడుచెట్టు డగ్గఱ । జేరి పదియు రెండు నాళ్లు, చెలువుగ నన్నం। బారోగిం మొనరించినఁ । గూరంబగు బ్రహ్మహత్య, గొబ్బునఁదొ లఁగుగ॥ ౨౭౧ ॥ (వ) వెండియు బిల్వభూజంబు డగ్గఱం జేరి త్రి రాత్రంబుపవసించి విమలచిత్తంబున శివనామంబు లక్షవారంబులు జ పింప భ్రూణహత్య నశియించును సోమవాసరమందుఁ గాపురుషుండు నియతాత్ముండై యఖండబిల్వదళంబుల సోము నభ్యర్చింప బ్రహ్మ హత్యవాయు॥ ౨౭౨ ॥ (గీ) తల్లిదండ్రుల దుంచిన, క్రౌర్యవం తుఁ । డేని సకలాఘసంయుక్తుఁ, డేని భక్తి । మానివై బిల్వదళము ల, మారవైరిఁ । బూజ సేసినముక్తుఁడై, బొరయు సుగతి॥ ౨౭౩॥ (సీ) పరఁగ శుష్కము లేని, పర్యుషితము లేని మారేడుదళముల, మా రవైరి । నెవఁడర్చ సేయునో, యెల్లదోషంబులు వానినంటఁగ లేవు, మానులార । కేశదుష్టంబులు, గీటకకృత రంధ్రికములు లూతాతం తు,కలితములును । గళితంబులై భువిం, గ్రాలెడు నవియును నగు బి ల్వదళములు, హరుని పూజ॥ (గీ) కనుచితంబులు గావున నవలఁ ద్రో

చి। భవుని గొనరింపు మాలూర, పత్రపూజ । యఖిల సౌభాగ్య ములనిచ్చునని యెఱింగి। వలయు నట్టులు సేయంగ, వలయు నెలమి॥ ౨౬౩ ॥ (వ) అమ్మెయిం బూజోపక్రమణకాలంబునఁ గరచరణంబులు ప్రక్షాళించి భస్మంబలంది రుద్రాక్షమాలికలం దాల్చి ప్రాణాయామం బొనర్చి సంకల్పించి పుణ్యాహవాచనంబు సేసి వినాయకు నర్చించి నిర్విఘ్న మగుంగాకయని ప్రార్థించి సాంబ శివుని కెరంగి బద్ధాంజలియై యో సోమసుందరా భవదనుజ్ఞం గైకొని సోమవారవ్రతంబొనర్చువాఁడ నని సంకల్పించి పిదప ధ్యానాద్యుపచారంబులఁ బూజావిధానంబు సేయునది ॥ (సీ) కోటిభాస్కరతేజుఁ, గోటిశీతమయూఖశీతలు గారీస, మేతు వరదుఁ । బంచాసనాసీనుఁ, బంచాననాంచితు దశభుజాసంయుతు, ధవళదేహు । వజ్రఖడ్గాభయ, పరశు త్రిశూలవిభాసితదక్షిణ, పాణిచయునిఁ । బాశనాగాంకుశ, పావకఘంటావిభాసితేతర పాణి, పంకజాతు॥ (గీ) సోమసుందరుస్వాయంభువోరులింగ। మందు ధ్యానించుచున్నాఁడ, నాత్మయందు। ననుచుఁ దలఁకొని సేవార్థ, మయి వచించి। పుష్పములచేత వలయునఁ, బూజ సేయ॥ ౨౬౪॥ (క) రమ్ము మనోన్మనితో వే। గమ్మునఁ గరుణారసంబు, గడలుకొనంగన్ । నెమ్మనమున శంభుఁడ ప్రే। మమ్మునఁ గయికొమ్ము పూజ, మధురానాథా॥ ౨౬౫॥ (క) ఘనవిశ్వరూప నీపవి। పినవాసీనీకు ప్రొమొక్కు, పెంపగు దయతన్। వననిధిరతనవుసింహా । సనమొసఁగుచునున్నవాఁడఁ, జయ్యనఁగొను మా॥ ౨౬౬॥ (క) శర్వాభిధాన శంకర । గర్వమ్మంతయును మాని, కై మొగిడింతున్ । సర్వశుభాలయ హిమవ। త్పర్వతకన్యేశ కొనుము, పాద్యం బిదిగో॥ ౨౬౭॥ (క) లోకాధార నిరాధా। రాకారా నీకొసంగు, నాచమనంబున్। గైకొనుము నమస్కారము। నేకార్తివినాశ సుంద, రేశ మహేశా॥ ౨౬౮॥ (క) ఫలము

లనొసఁగెదు సామీ । సలలిత మధురాపురీశ, శమనవిపక్షా । వల
నుగనర్ఘ్యం బొసఁగెద । నలరుచు నీకేను ద్వాద, శాంతనివాసీ॥ ౨౮౦॥
(క) కనుమాత్రమ్మున నందఱ । కునభీష్టము లిచ్చు వేల్పు, కుధరధను
ష్కా । నినుస్నానము చేయించెద । ఘనమతిఁ బంచామృతాది, కద్ర
వ్యములన్॥ ౨౮౧॥ (క) గజశార్దూలాజినధర । త్రిజగన్నుత నీకు మొ
క్కి, దిగ్వసనా యో । యజవస్త్రయుగము నొసఁగెద । సుజనావన కో
మ్మమేయ, సుగుణనిధానా॥ ౨౮౨॥ (గీ) జంగమస్థావరాత్మక, జగద
గణిత । రత్నగుంభితసూత్రధ, రా గిరీశ । నీకును పవిత మొసఁగెద, నే
నుదండ । లోకయజ్ఞోపవీత త్రి, శూలధారి॥ ౨౮౩॥ (క) శరణాగ
తవత్సల యా । భరణముగై కొమ్ము సర్వ, భాసితభూషా । వరజీవన్ముక్త
పురీ । వరయోపరమేశ దేవ, వందితచరణా॥ ౨౮౪॥ (గీ) అంధకాసుర
వైరి సు, గంధదేహ । యిష్టదాయక నీకు మొ, క్కిడి పరిమళ । గంధమ
ర్పించుచున్నాఁడఁ, గైకొనుమిది । సోమసుందర మహిమ సంయుత
గుణాఢ్య॥ ౨౮౫॥ (గీ) సుందరేశ యక్ష, సురసిద్ధపూజిత । నీకు మొ
క్కి ధవళ, నిర్మలాక్షతలనొసంగినాఁడ, దయయుంచి వానిఁగై । కొ
నివరప్రదాయ, కుఁడవు గమ్ము॥ ౨౮౬॥ (క) ఇనచంద్రవహ్నినయనా ।
మనసిజమదహరణనిపుణ, మఘవద్వరదా । నినుఁదలఁచి యర్చసేసెద ।
మనవినవధరింపుమయ్య, మధురానాథా॥ ౨౮౭॥ (వ) తదనంతరంబ స
హస్రనామంబులచే బిల్వపత్రపుష్పంబులం బూజించి ధూపంబు సమ
ర్పించునది॥ (గీ) ఇంద్ర ఘోరాఘహారి త్రి, హేతుహేతు । భూతనీకు
నమస్కృతి, పురవిరోధి । పెద్దభక్తిని నేసమ, ర్పించుచున్న । సఘృ
తగుగ్గులుధూపంబు, సదయకనుము॥ ౨౮౮॥ (క) జ్యోతిర్గణాకరా
యో । జ్యోతిర్మయలింగ జ్ఞాన, శుభదీపక శ్రీ । దాతా దీప మొ
సంగెదఁ । జేతో మోదంబు తోడఁ, జేకొనుము హరా॥ ౨౮౯॥ (గీ) ష

డశీసోపదంశ,సంయుతంబు నపూప । ఫలపయోదధిఘృత,భాసురంబు। నాయొసంగునట్టి, నైవేద్యమునుగొను।మభవ సుందరేశ,యాదరమున॥ ౭౦॥ (క) మలయజఘనసారంబుల । వలపుగలిగి సుందరేశ, స్వచ్ఛంబగుశీ। తలపానీయంబును నీ।కెలమినొసఁగుచున్న వాఁడ,నిదిగైకొనుమా॥౭౧॥ (క) పూగీఫలములతోడను।నాగలతాదళసితాభ్రి,వవ్యధవళచూ।ర్ణాగణ్యావస్తుసంపద।తోఁగూడిన తమ్మలమ్ము,ధూర్జటికొనుమా॥ ౭౨॥(క) పరమేశ్వర ఘనపాపము। లురులుటకుత్తమవరంబు, లొనగూడుటకున్।గిరిశా ప్రదక్షిణంబేఁ। దిరిగెద నీకుంగృపార్ద్రి,దృష్టింగనుమా॥౭౩॥ (గీ)సోమసుందర శంకర,క్షేమరూప। సచ్చిదానందమూర్తి యో,సర్వరూప।యభవ హాలాస్యనాథ నీ,కతివినయము। మీఱసాగిలి మ్రొక్కెద, మేరుధన్వి॥౭౪॥ (వ) అనియిట్లు శివపూజగావించునది మఱియును॥ (క)డేన సకలసౌభాగ్యము । లూనత లేకుండునట్టు, లొదవు ధరిత్రికిన్ । దాని నవయవార్చ సలుపఁ । గాన గుమానీందురిలార, కడు భక్తిమెయిన్ ॥ ౭౫ ॥ (వ) తదనంతరంబ భవానీభవులకు నమస్కరణంబు సాంబుని పాదంబుల నర్చించువాఁడని మ్మెయిం బ్రణవాదినమోంతంబులగు నుమామహేశ్వరుల నామంబుల మొదలనుచ్చరించి పాదాది ద్వాదశాంగంబుల నోలింబూజించునది మఱియు మహాదేవుండు మహేశుండు శంకరుండు వృషభధ్వజుండుశూలి కామాంతకుండు దేవుండు శ్రీకంఠుండు నీశ్వరుండు నంబికానాథుండురుద్రుండు శివుండుననిపల్కం బడు ప్రణవాదిచతుర్థ్యంతంబులగునీపంద్రెండు నామంబులచే బిల్వపత్రాక్షతాన్వితదూర్వార్చనంబు సేయునది॥ (క) శివపూజనమ్ము భువిమా। నవులకు సకలేష్టసాధ,నమయి జయమునా। యువునారోగ్యము నొసఁగెడి। నవబోధింనౌటినివేగ,నపమృత్యుగతికిన్॥౭౬॥ (గీ) సోమనాథ జగన్నాథ, వా

మదేవ। భూతిదానాడు దారిద్ర్య,మునుహరించి। కామముల నించునిం
చుశ్రీ,కంఠ యనుచు। వేఁడిచేయఁగవలె నుమా,విభుని పూజ॥ ౨౯౭ ॥
(వ) పిదప భవాద్యష్టనామంబులచేతను శివాదిషోడశ నామంబులచే
తం బూజించునది॥ (సీ) గగనదిక్ఛరీర, గ్రహతారమాలికా । యమ
రసిద్ధనిలయ,యర్ఘ్య మొసఁగి। నాఁడనంచు నిట్లు, మూఁడర్ఘ్యము లొ
సంగి। వేఁడవలయు నీశు,వృషతురంగు॥ ౨౯౮ ॥. (ఉ) పనోవరించు నట్టి
యది, యెక్కువ యేనియుఁ దక్కువేనియున్ । శ్రీశైలమయం ద్వదీయ
కృప,చేఁ బరిపూర్ణతఁ గాంచుఁ గావుతన్ । నేనొనరించు నేరము
గణింపక సైరణ గల్గిధారుణిన్। సూనుసిఁ దండ్రియట్లునను, జూచు
చుఁబ్రోవుము సుందరేశ్వరా॥ ౨౯౯ ॥ (వ) అని ప్రార్థించి యిమ్మె
యి సోమసుందరపూజాసమాప్తిం జేయవలయు దీననెట్టి తలంపుం జే
కుఱఁ గలదు॥ (క) అవిరళసమస్తకల్మషము। లవియును గలిమి యును
బొదలు,నభవుని దయమై। నవనీస్థలి నీవ్రతవిధి। చెవినిడు నతనికిని జదివి,
చెప్పునతనికిన్॥ ౩౦౦ ॥ (సీ) తమసత్త్రికోలఁది వి, త్తమునకుఁ దగినట్లు
వ్రతులావ్రతము సేయ,వలయు నింక । వినుఁడు క్రమంబుగ, వినుతు
నేతద్వ్రతోద్యాపన కర్మము, నళినియతిని । సోమవాసరమున, శు
భ్రవస్త్రంబులఁ బరిమళగంధపు,ష్పముల మఱియు । నైవేద్యములజ
గన్నాయకునర్చించి సర్వోపచారము, ల్సలుపవలయు॥ (గీ) నిట్టిమె
డవిత్తశాఠ్యంబు, నెడలిన్యాయ । సంచితధనంబు చేతన,సకలకార్య ।
వర్తనం బొప్పునది మాని,వర్యులార । వృషభవాహన భక్తిగ,రి
ష్ఠులార॥ ౩౦౧ ॥ (క) ముందుగనిందు నివాసర । మందున్ సమ్మార్జ
నాదు,లభవునినిలయం। బందొకొపరి సేసినవాఁ। డందున్మితిలేనిఫలము,
హరభక్తిమెయిన్॥ ౩౦౨ ॥ (క) ఆవారమందు సోముని । యావా
సముఁజితస్త్రీములగు, నంశుకమ్ముల శో । భావహముగాఁగఁ జేసిన ।

యావరమతి నుద్ధరించు, హరుఁ డాదరణన్ ॥ ౩౦౩ ॥ (వ) వెండి
యు సోమవారమందు సోమసుందరేశ్వర ప్రాసాదబహిరంతఃప్రదేశం
బుల నిర్మలంబుగఁ బ్రక్షాళించి వలపుగందపుంగర్దమం బలందు వాఁ
డు దురితముక్తుండై నిఖిలకామంబులం బడయు ॥ (క) హాలాస్యేశు
ని కప్పుడు । తైలంబే నాజ్య మేని, తగ నంటుటయు । న్శీలంబుతోడఁ
జేసిన । యాలరితాత్ముండు పొరయు, నడఁగని సిరులన్ ॥ ౩౦౪ ॥ (క)
ఆనాఁడు పంచగవ్య । స్నానము శివున కొనరించి, సప్తజననజా । నూ
నసమస్తకలుషములఁ । బోనడఁచును నరుఁడు మాని, పుంగవులారా ॥
(క) సోముని కావారమునం । దేమనుజుఁడు పాలఁ దాన, మెలమి సలు
పు నో । భూమిఁ గల యరుల నడఁచి । నాముదితాత్ముండు గెల్చి,
యందుఁ గలుములన్ ॥ ౩౦౫ ॥ (క) మధురానాయకు నొకపరి । ద
ధిచే నభిషిక్తుఁ జేయు, ధన్యుఁ డఖిలస । ద్బుధ గుణసంయుక్తుఁడ
గు । న్బుధులారా సర్వశుభస, మూహము పొందున్ ॥ ౩౦౬ ॥ (క)
ఎవఁ డసితగోఘృతమ్మున । శివు నభిషిక్తునిగఁ జేసి, చెలఁగును వాఁడీ ।
భువి భోగమ్ములఁ గుడిచియు । భవు సాయుజ్యంబు పిదపఁ, బడయు
నిజముగన్ ॥ ౩౦౭ ॥ (క) మధురానాయకు నొకపరి । మధువున న
భిషిక్తుఁ జేయు, మనుజుఁడు తేజో । నిధియును భోగియు నగుచు వ ।
సుధలో నుత్కృష్టుఁ డగుచు, శోభిల్లునొగిన్ ॥ ౩౦౮ ॥ (గీ) సోమ
వాసరమందున, సోమసుంద । రేశునకుఁ బంచదారచే, నెవఁడుస్నా
న । మొనరిపించును వాఁ డఖి, లోరుసంప । దాకరంబగు శత్రుజ,
యంబు నొందు ॥ ౩౦౯ ॥ (గీ) ఇక్షురసమున నెవనిచే, నిందువా
ర । మందుఁ దల్లింగమభిషి, క్త, మగును భక్తి । సార్వభౌమత్వమం
దు నా, సత్పురుషుఁడు । శీఘ్రకాలంబుననె మాని, సింహులార ॥
౩౧౧ ॥ (సీ) ఆవారమందు మ, హాలింగము నెవండు నారికేళోద

క, స్నాతముగను । జేసెడినో వాఁ డ, శేషభోగంబులఁ గుడిచి కా
మము లెల్లఁ, బడయుఁ గలఁడు । ద్రాక్షా పనసచూత , రంభాఫలా
నీతసారంబుచే గుడ, సహితముగను । దల్లింగమునకు ను , ద్వర్త
నం బావారమం దొకమఱి సేయు, నన్నరుండు॥ (గీ) వసుధ నేలును
శ్రీగంధ, వారిచేత । నీళ్ల నాడించు మనుజుండు , నిరవధీ యగు ।
దుఃఖవారిధి తరియించి, తోడుతోన । పడయు సౌభాగ్య మారోగ్య,
వంతుఁ డగుచు॥ ౩౧౨ ॥ (వ) వెండియు నమకాదిసహస్రాంతమం
త్రస్థాపితకలశోదకంబుల నభిషేకించు వాఁడు సర్వకామంబులం బొం
దు॥ (క) హాలాస్యేశునికి సుగం । ధాలేపన ముక్క తేప, నవ్వా
రమునన్ । లీలం జేసిన వాఁడెప్డు । డోలి స్సుఖ మందుచుండు, నో
మునులారా॥ ౩౧౩ ॥ (క) ఆవ్వాసరమందుననా । నావిధవస్త్ర
ముల భూష, ణంబులఁ బూల । న్నావిభుఁ బూజించిన వాఁ । డా
విష్ణుఁడ యగును నిశ్చ, యంబుగఁ దలఁపన్॥ ౩౧౪ ॥ (గీ) కామ
రిపు నప్పు డేవాఁ డ, ఖండబిల్వ । పత్రపూజితుఁ జేయు నో, వాఁ
డు బలము । నాయువును సిరియును మఱి , నర్థములును । బసు
లును న్గల వాఁ డగు, భవ్యముగను॥ ౩౧౫ ॥ (గీ) సఘృతగుగ్గులు
ధూపం బొ, సంగ సోమ । వారమున సోమసుందరుం, డౌర దప్పి।
దముల వేయింటిమన్నించు, దయ వహించు । సందియము లేదు తా
పస,చంద్రులార॥ ౩౧౬ ॥ (క) ఘృతదీపం బాదిన మే। హితమతిచే
నొసఁగఁ బడునో, యిలలో నాప్తి । స్తుతగుణుఁ డొందును గొబ్బు
న । నతితేజముతోడ మీఱి , యడఁగని లక్ష్మిన్॥ ౩౧౭ ॥ (క) ఏ
వాఁడు సభక్ష్యాదిక । నైవేద్య మ్మభవునికి ని, నయమున నిడునో।
యావాఁడు సముద్రంబుల । తో వెలిఁగెడు భూమి నేలుఁ, దొడఁగ
ని వేడ్కన్॥ ౩౧౮ ॥ (కో) అప్పుడు శివున కొసంగిన । కప్పురపు

విడెమ్ము చేసు,గంధాత్ముఁడుగా । మెప్పగు సురూపిగా శ్రీ । యొ
ప్పు గలుగు వాఁడుగనతఁ, డుర్విజనించుఁ॥ ౩౧౯ ॥ (వ) వెండి
యు నన్నంబుఁ బాయసంబు గుడంబు శర్కరయుఁ దిలలు సాక్షతఫ
లంబులుఁ బుష్పమిళితదూర్వాంకురంబులు నఖండబిల్వపత్రంబులుఁ గు
సుమ కలితగోధూమయవశాల్యాదితండులంబులు నిందు వేని చే నేని మ
హాలింగంబును భక్తిమెయి న్నించువాఁడు రాజ్యాధిపతి యగును దం
డుల గణంబులు నన్నాదిసంభవంబులు నెన్ని యగు నన్నివేలయుగం
బులు శివలోకంబున వసించువాఁడు సవేదికలింగంబునకుఁ గర్పూరచం
దనం బలంది సుమమాలికలం జుట్టి పత్రపుష్పఫలాదులచే సోమసుంద
రు సోమవారంబుననర్చించు నది యిట్లు సేయుట భోగమోక్ష దా
యకంబు॥ (గీ) అమితపుణ్యప్రదోషరా, గాదులందు । సోమసుంద
రునికిఁ జేయు,నుజ్వలంపుఁ । బూజ లిందు వాసరకృత,పూజలోడ ।
నరయఁ గోట్యంశమును బోల, వార్యులార॥ ౩౨౦ ॥ (క) పలుమా
టలేల తనకుం। గల సత్తి కొలంది యెవఁడు, గడఁగి వ్రతంబుం । ద
లఁగక చేయును వాఁ డు । జ్వలగతి సుఖమందు వస్తు, సంపన్నుండై॥
౩౨౧ ॥ (గీ) సోమవారమందు, సుందరేశ్వరుఁ బూజ । వేయినా
మములను , జేయు వాఁడు । దురితదూరుఁ డగుచు , దుష్టారుల జ
యించి । సంతతంబు భోగ , వంతుఁ డవును॥ ౩౨౨ ॥ (సీ) సో
మవాసరమున, సోమసుందరమూర్తి సప్రదక్షిణనమ, స్కారనుతుల।
సంతుష్టుఁడగు నట్లు, సలిపిన వానికి సిద్ధించు నణిమాది, సిద్ధు లెల్ల ।
భక్తిమై ఫలపుష్ప, పత్రతోయంబుల భవునిఁ బూజించిన, పావనుం
డు । వాని కన్న నధిక, తరఫలమందు నివ్యోడఁ గారణము భక్తి ,
యేతలంప॥ (గీ) బ్రహ్మఘాతుకుఁడును సురా, పాయి కనక । త
స్కరులు మఱియు గ్గురు, తల్పగుండు । వీరియం దెవ్వఁ డేని గా ,

రీరమఁదున । కర్చసేసినఁ బాపము, లడఁగు నవుడే॥ ౩౨౩ ॥ (క)
గిరిశుని నిర్మాల్యంబును । శిరమున భక్తిని ధరించు, శ్రీమంతుఁడు
తా । వరరాజసూయవిదితా। ధ్వరఫలముం బొరయఁ గలఁడు, తా
పసులారా॥ ౩౨౩ ॥ (క) ఏనరుఁడు స్వశిరమున నీ । శానుని ని
ర్మాల్యములను, సమ్మతిఁ దాల్చు । న్మానక వాఁడేశుఁడియును ।
జ్ఞానియు నగు భోగమోక్ష, సంపత్ఖనియై॥ ౩౨౪ ॥ (వ) ఇదియు
న్గాక పృథూదకమహాతీర్థంబును గంగాయమునాసరస్వతీ నర్మదా
గోదానదీప్రముఖనదులును శంభు వభిషేకోదకం బందు సన్నిహితం
బులగుటనుసర్వతీర్థమయంబగు సోమసుందరస్నానోదకం బందఱకు
సేవ్యంబు తత్సేవనంబున మహాపాపంబులు వాయు॥ (సీ) ఏకభుక్త
వ్రత, మెక్కుడు నక్తవ్రతం బధిక మగు న, ద్దానికంటె । నుపవా
స మద్దాని, కుత్తమం బగు దానికంటె జాగరణాది, కంబు మేలు ।
యామచతుష్టయా, భ్యర్చనం బద్దాని కగ్గలం బయ్యె ని, ట్లైదు తెఱఁ
గు । లైన యీసర్వోత్త, మాధికవ్రతము సేవాఁడేని యొక్క సం,
వత్సరంబు॥ (గీ) రెండు మూడుపంద్రెండేఁడు,లొండె నియతిఁ। బూ
ని కోరక లొనగూడు, పొంటె నడుప । వలయు మఱియు శరీరం
బు, వదలు దనుక । వలయు నది యాచరింప న, వశ్యముగను॥ ౩౨౫॥
(వ) స్వసంకల్పితకాలంబు సమాప్తిం జెందినతోన యావ్రతియుద్యా
పనంబు సేయునది॥ (క)తను వుండు దనుక నీవ్రత।మును జేసెడు వాఁ
డు ఫలముఁ, బొందుటకుద్యా । పనకృత్యం బొనరింపం । బనిలే
దరయంగ మౌని, పరివృఢులారా॥ ౩౨౬ ॥ (క) ఇతరుం డుద్యా
పనమును । మతి నెదరక చేయ వలయు, మానితసంక । ల్పితకా
లావధిఁ దప్ప । ద్ధతిసంక్షేపముగఁ బలికె, దను సేవినుఁడీ॥ ౩౨౭ ॥
(వ) సోమవారవ్రతాంతమందు నంబాసహితయురజతమయయుఁ జ

తుర్భుజయుఁ ద్రినేత్రయు మృగపరశుధారిణియు నభయవరదోపేతయుఁ జంద్రరేఖావతంసయు నగు శంభుప్రతిమను శిల్పిచే నొనర్పింపవలయు నది దశనిష్కకృతం బయ్యేనేని యధమంబు వింశన్నిష్కకృతం బయ్యే నేని యుత్తమం బగుఁ దత్ప్రతిమావామభాగమందు భుజద్వయవిరాజితయు ధృతఫుల్లకల్హారయుఁ బ్రసృతాన్య హస్తాంబుజయు నగు భవానీప్రతిమ నొనర్పించి పిదప యథావిధానంబుగఁ బూజాకృత్యంబు లాచరింపవలయుఁ దొలిదినంబు దినమం దేకభుక్తం బొనర్చి జితేంద్రియుండై మఱునాఁటి సోమవారమందుపవసించి నవహస్తప్రమాణంబును షోడశస్తంభసంయుతంబును జతుర్ద్వారవిరాజితంబు నగు మంటపంబు నిర్మించి తన్మధ్యంబున వేదికం గల్పించి యుల్లోచాదుల మంటపమ్ము నలంకరించి తొలిదెస నొండె నీశాన్యదిశ నొండె వృత్తం బేని చతురశ్రం బేని మేఖలాత్రయసంయుతం బేని కుండం బొకండు సలక్షణంబుగం గ్రొచ్చి సాధకుండు ప్రాతస్స్నానాదినిత్యకృత్యంబులు నిర్వర్తించి పురాణశ్రవణాదులచేఁ బగటి ప్రొద్దు గడపి రాత్రియందుఁ బ్రతియామంబు శివార్చన సేయం దొడంగు నది మంటపంబున వేదికోపరిపీఠమం దుండు లింగమం దొండె స్థండిలప్రదేశమం దొండె స్వర్ణంగాజాలకుంభమం దొండె నుంచిన సువర్ణశివప్రతిమలందు సోమసుందరు నావహించి పంచగవ్యంబులచేతఁ బంచామృతంబులచే నభిషేకించి గంధాద్యుపచారంబులచేఁ దొల్లింటివలె నర్చించు నది చతుర్యామంబులఁ బూజాంతమందు హోమకర్మంబులు స్వసూత్రోక్త మార్గమ్మున నిర్వర్తించి యగ్నిమధ్యమందు మనఃకల్పితాసనమం దుమాసహితుని మహాదేవుని సమావహించి గంధాదులచే నర్చించియుఁ ద్ర్యంబకమంత్రంబున నష్టోత్తరశతవారంబులును గౌరీమంత్రంబున నష్టోత్తరశతపర్యాయంబులును హోమంబు సేయ వలయుఁ బ్రథమయా

మమం దాజ్యంబుచేతను ద్వితీయ యామమందు శర్కరచేతనుదృతీయ మందు సాజ్యతిలలచేతను జతుర్థమందుఁ బాయసంబుచేత నిట్లు వి ధ్యుక్తంబుగ వేల్వ వలయు॥ (క) తరువాత వేగఁ దీఱిచి । కరమా ప్లావాదినిత్య,కార్యంబుల సుం । దరనాయక ప్రపూజను। సరవినిబొన రించియు ఘన,సాధకుఁ డాపైౕ॥ ౩౨౮ ॥ (గీ) సాజ్యభక్తంబుచే త నా, ర్యామహేశ । మంత్రములచేత వేత్వేఱ,ఘనులార।నూట యెనిమిది మాఱులు, నూటిగాను । వేల్చి యగ్నికార్యము నెఱి, వే ల్పవలయు॥ ౩౨౯ ॥ (వ) శాంతుండు వేదాధ్యాయియు విద్వాం సుండు శివశాస్త్రవిశారదుండునగు గురువును వరించి తదుక్తంబాదృ తిం జేయు నది ధవళవస్త్రద్వయమండితంబులు క్షీరపరి పూర్ణంబు లు నగు త్రయోదశఘటంబుల స్థండిల ప్రదేశంబునం దిడి యన్నఘృత శాకగుడంబులచే భక్ష్యంబులచే నించిన వేణుపాత్రంబుల వానిపై నుంచి శివభక్తియుతులుఁ గృతోపవాసులు నైన విప్రుల గంధమా ల్యవస్త్ర భూషణంబులఁ బూజించి వ్రతసంపూర్తికయి యాపదు మూడు కలశంబుఁలు బదుమూడు వెల్ల నావులును బాదుకాచ్ఛత్రిక లశంబులు నొసంగవలయుఁ బిదప గురువును బీఠమందు నాసీనుం జే సి గంధపుష్పాంబరాభరణంబుల నర్చించు నది॥ ౩౩౦ ॥ (క) గు రుఁ డర్చితుండు కాఁగాఁ । బురవైరియు భార్యతోఁ బ్ర,పూజితుఁ డ యగుం । బొరయదు సందియ మియ్యెడఁ । బరికింపగ నవనిదే వ,పరివృఢులారా ॥ ౩౩౧ ॥ (వ) మఱియు సోమవారము నాఁటి రేయి రెండవ యామంబున దంపతులనర్చింపవలయు మఱునాఁడు భానూదయంబున నాచార్యుండు నిత్యకృత్యంబులు నిర్వర్తించి షోడ శ స్తంభమంటపంబున నున్న ప్రతిమ నభిషేకించి గంధపుష్పమాల్యాదు లఁ బూజింపవలయు నట్లు పూజితంబగు నాప్రతిమను సవస్త్రదక్షి

ణాకంబుగ నాచార్యునికి సోమసుందరుండు ప్రీతుం డగుఁ గాక యం
చు నొసంగవలయు ॥ (క) వ్రతి యెపు డచరించునో పా । ర్వతిఁ
గూడిన యభవు నపుడు , భార్యాయుతుని । న్మతిమంతుని గురునిం
బూ । జితుఁ జేయఁగ వలయు నిందు, శేఖరుఁ డలరన్॥ ౩౩౨ ॥
(వ) వెండియు గోహేమక్షేత్రగ్రామపట్టణాదులు నన్యాభీష్ట ద్రవ్యం
బు లెల్లయు నొసంగవలయు నేయే నియమంబు సేయం బడునాయా
ఫలంబులు ప్రాప్తించుటకు సోముం గుఱిచి యొసంగం జను నియ్యది
సనాతనధర్మంబు పంచామృతనియమంబున గోదానంబును బుష్పని
యమంబున సౌవర్ణకుసుమదానంబును ధాన్యపూరణ నియమంబున
ధాన్యదానంబును ఫలనియమంబున సువర్ణ ఫలదానంబును ఘృతక
బళపూజానియమంబున ఘృతదీపదానంబును సర్వనియమంబుల వలన
స్వర్ణదానం బేని యొనర్ప వలయు దీనసిద్ధి గలుగు లేనిచోఁ బడ
య రాది ట్లుద్యాపనవిధి నిర్వర్తించి యనంతరం బావ్రతి బంధుల
తో విప్రులతోఁ బారణ యొనర్ప వలయు॥ (చ) ఇటు విధియుక్తుఁ
డౌ మనుజుఁ, డెల్లజగంబులఁ బూజకహర్షుఁడై । జటివరులారభోగ
ములఁ , జాలిన యట్లుగఁ బొందు నప్సరః । పటలముఁ గూడి నిచ్చ
లు న,పారముదంబునఁ దాఁ జరించు మి । క్కుటముగ స్వర్గమం
దు శత, కోటియుగంబుల నిక్కువంబుగన్ ॥ ౩౩౩ ॥ (క) అతఁ
డంతసోమవార । వ్రతమహిమం దుదను ముక్తి,వడయును మునుదు।
ష్కృతదూరవ్రత మియ్యది । కృతపడియెం జక్కగాను , గృష్ణునిచే
తన్॥ ౩౩౪ ॥ (వ) వెండియు నట్లు కమలసంభవుచేతను దేవదాన
వగంధర్వపిశాచోరగరాక్షసులచేతను మునులచేతను స్వాయంభువ
ప్రముఖమనువులచేతను నితరమానవులచేతం బరిశుద్ధాస్తికులచేత ధ
ర్మతత్పరులచేత నాచరింపఁ బడియె వేదవిప్రాచార్యులను దేవవ

హ్నాతీర్థంబులను వ్రతశాలులను సతులను నిందించు వానికి దుష్టచి
త్తునికి శ్రద్ధాహీనునికి శాస్త్రధర్మద్వేషికిడాంబికునికి నొక్కప్పుడును
పదేష్టవ్యంబు గాదు దుర్లభం బగునేతద్వ్రతంబుత్యజియింపం జన
దు దాన మహాదోషం బని యెఱింగి సమాచరింపవలయు నిరంతరం
బు గురుసన్నిధిం జేయునది యట్లు కానిచో గురుహీనుని వ్రతంబు ని
ష్ఫలం బగు నతని కెల్ల చెయువుల సందియంబు పొడముం గావున నె
న్ని జతనంబులనేని గురు నాశ్రయింప వలయు॥ (ఉ) దీనిని భక్తిమై
నెవఁడు,ధీవరులార సమాచరించు నో॥ వానికి శోక మింతయున,వ
శ్యముగల్గ దతండు భాములం । గానఁడు లేమియుం దెవులు,గల్గ దు
వంశము వృద్ధి పొందు వై । జ్ఞానికమై తదీయకుల, జన్మలదేయగు
నాకమెప్పుడున్॥ ౩౩౫ ॥ (గీ) నిద్రలేచిన తోడనే,నియతి మీఱ।నను
దినం బీవ్రతంబు మా,హాత్మ్యమెవఁడు । వినునో వినిపించునోభక్తి,
వెలయనతఁడు । కింకరుం డగు నెప్పుడు,శంకరునకు॥ ౩౩౬ ॥ (మ)
హరసంప్రీతికి మూల మీవ్రతముఁ జే,యంగాంచు మర్త్యుండుని। భ
రభక్తి న్విని మోద మందు నతఁడు, న్భావింప నద్దాని యా । చర
ణోద్యుక్తునిఁ జేయునట్టి యతఁడున్, స్వర్గంబునందుందురా । నరు
లం దజ్వాది నల్వు రింద్రులు దివిన్, బాలించు పర్యంతమున్ ॥౩౩౭॥
(సీ) ఇట్లుమహాధీరుఁ, డీశ్వరసుతుఁ డుగ్ర రాజాఖ్యుఁ డిందువా, రవ్ర
తంబు । సోమసుందరమహా,స్వామిసన్నిధియందుఁ బొనరించెఁదద్వ్ర
త,భూరిమహిమ । నతనికిఁ బరమేశ్వ,రాంఘ్రియుగంబునభక్తి నిశ్చ
లమయి, పరిఢవిల్లె । నాయుగ్రపాండ్యేశుఁ, డఖిలసద్గుణయుతు వీ
రపాండ్యాఖ్యుఁ గు, మారునపుడు॥ (గీ) గాంచెఁ గాంతిమతీనామ,
కాంతయందు । నమరపతి శచియందు జ, యంతు మాడ్కి । నా
కుమారునిఁ గని నట్టి, యానుహిమషియు । వీరమాతయనన్మహిఁ ,

దేరు వడసె॥ ౩౩౮ ॥ (క) దేనను దేవాదుల కిం। ఘానంగానోడ
మె వొడమె,నోయట్టి మహే । శానపదభక్తి మహిమం । బేనరుఁ
డు వచింప నోపు, నిలలో నరయన్॥ ౩౩౯ ॥ (క) శితికంఠపాద
భక్త్యు । న్నతి దుర్లభ మగును బుడమి, నరులకు దాని । న్గత
నంబునఁ బడసిన స। న్మతులకు దుర్లభము గాదు, మహి నెయ్యది
యున్॥ ౩౪౦ ॥ (క) అనలం బింధనరాశిం । బొనుఁగుపడం జే
యుకరణిఁ బొలియించు సుమా । వనితేశ్వరపదభక్తియ । ఘనదు
ష్కృతసుకృతరూప, కర్మప్రతతిన్ ॥ ౩౪౧ ॥ (క) భవభక్తియు
తస్వాంతుం । డవు మ్లేచ్ఛుని నేనిఁ బోలఁ, డగ్నిష్టోమా । దివివిధ
సవములఁ జేసిన। యవనీసురుఁ డఖిలవేద, హర్షితమతియున్॥ ౩౪౨॥
(క) తుదయు న్మొదలును నడుమును । బొదలని మధురేశుపైని,
బుధవరు లెపుడు। న్వదలని భక్తి న్నిలుపం । గఁదగు స్సుమనులారయి
దిమె, కార్యము సుండీ॥ ౩౪౩ ॥ (క) నిరతం బతిఘోరములగు। దు
రితమ్ములఁ జేయుచున్న, దుర్జనుఁ డేని । న్హరభక్తియుక్తుఁ డైన।
న్దరువాత న్వాని నంటఁ, దలఁకు నఘంబుల్॥ ౩౪౪ ॥ (క) ఒకపరి
హాలాస్యేశ్వరు । నికి భక్తిం బూజసేసి, నెగడెడు పురుషుం । డ
కలుషుఁడై హయమేధా । ధికఫలముం బొందు నిజము, ధీవరులారా॥
౩౪౫ ॥ (వ) మఱియుఁ గాశీశ్రీశైలాదిపుణ్యక్షేత్రంబులందుఁ బు
ష్కరప్రభాసాదితీర్థంబులందు నివసించు వారికి లభించు ఫలంబు హా
లాస్యక్షేత్రవాసుల కేకదివసంబుననే జనింపఁ గలదు॥ (క) భువనత్ర
యంబునందు । న్భవహరహాలాస్యనాథ, పదపూజకు నె । క్కువ
పుణ్యము లేదని తలఁ। చి వివేకి స్వశక్తికొలఁదిఁ, జేయుఁ దదర్చన్॥
౩౪౬ ॥ (వ) ఇదియునుం గాక చతుర్దశియం దష్టమియందుఁబూ
ర్ణిమయందు వ్యతీపాతయోగమునందు సూర్యచంద్రగ్రహణములందు

సంక్రాంత్యాదిపుణ్యకాలంబులందు సోమవారంబునందు నెవ్వఁడు భ
క్తిమై సోమసుందరుం బూజించునో వాఁడు మహాపాతకముక్తుం డ
యి దివ్యపదం బందు॥ (గీ) ఇట్టిపుణ్యదినంబుల, నీశ్వరునికి । వివిధ
పూజల నుగ్రభూ, విభుఁడు మఱియుఁ । జేసి కోర్కెలఁ బడసియు,
శేషరిపుల । ద్రొల్చి యాతండు కడు ధన, వంతుఁ డగుచు॥ ౩౪౭ ॥
(మ) చిరకాలంబు సుఖంబు నొందెఁ గలిత, శ్రీవీరపాండ్యాఖ్యుఁడై ।
ధర నిట్లుగ్రమహీశుఁ డాదరమునం, దా నేలుచుండంగ దు । ర్భర
మౌ క్షామము క్రమ్మెఁ బాడమె స, ర్వప్రాణిహింస స్భయం । క
రమై యాసమయంబునం దతఁడు సం, ఖ్యావంతులం బిల్చుచున్ ॥
౩౪౮ ॥ (సీ) ఏనికతంబున, నెడసె వర్షంబునా వారిట్లనిరి భూ
మి, వరునితోడ । నర్యమాద్యఖిలగ్ర, హములు దుస్థితములు వక్రశీ
లములుగ, వఱలుచుంటఁ । బట్టి యనావృష్టి, వాటిల్లె రాజేంద్రయ
ని పల్కి తదనుజ్ఞ, నంది యచట । ధాన్యంబు గలుగమి, నన్యదే
శంబున కవనీసురులు చని, రవల నృపతి॥ (గీ) బలువగపు గల్గి పత్నై
ను, బ్రగ్గడలను । గాంచి పాఱుల వేల్పులఁ, గలిమిగలుగు । వార
లర్చించు నప్పుడు, వర్ష ముర్విఁ । గురియు నని మున్ను నుడివిరి,
గురువిబుధులు॥ ౩౪౯ ॥ (శా) నాదేశంబున దుర్లభంబు ధనము,
ధ్ధాన్యంబు వర్షార్థమై । యేదేనిం బొనరింప నోపుదును భ, క్తే
ష్టప్రదానంబునం । దాదిత్యద్రుమతుల్యమై యలరు మీ, నాక్షీశకా
రుణ్యదృ । క్ఛ్రీ దేనం గలదం దొకించుకయు నే,న్జింతాభరంబుండు
నే॥ ౩౫౦ ॥ (వ) అనుచు నుగ్రపాండ్యుండు॥ (క) ఈవిధమున
నాతురుండై । తా విలపించి శయనించె, ధరణీస్థలిపై । దేవేశుఁడ
పు డనుగ్రహ । భావంబున స్వప్నమందుఁ, బలికె నతనితోన్॥ ౩౫౧॥
(క) నీయాశ్రితులను సేనలఁ । బాయక సంరక్ష సేయఁ, బరమో

పాయం । బీయది వచింతు నిపుడు మ । దీయప్రియయాలకింపు,దృ
ఢచిత్తుఁడవై॥ ౩౫౨ ॥ (సీ) జవమున నీవేగి, చండాయుధంబున నా
మహామేరువు, నడలఁ గొట్టి । కావలసిన సొమ్ము, గ్రక్కునఁ గైకొ
ని బొక్కసంబును బోలెఁ, బొసఁగ దాని । పయి ముద్ర వేసియా,
బహుధనంబులఁ దెచ్చియా పుత్తులాశ్రితు లార్యు, లాది గలుగు । వారి
కందఱ కిచ్చి, వసుధలో సౌఖ్యంబు నీవెనయుచుఁ జిరం, జీవి వగుదు॥
(గీ) వెఱువ కొకయేఁటనే యనా, వృష్టిభయము । పొలియు నిస్సం
శయం బొక, ధూమిసుమని । నిలిపి నన్నుఁగ భావించి, నియతితో
డ । సుగ్రపాండ్యేశ యతని బ, హూకరింపు॥ ౩౫౩ ॥ (వ) అని
వచియించి కన్మొఱఁగె, హైమవతీపతి యంత రాజు మే । ల్కనివ
డిలేచి యవ్విధమెు, కానొక మానిసికేని తెల్ప కే । ఘనబలయుక్తుఁడై బ
హున, గంబుల నేఱుల దాఁటి మేరు పా । ర్శ్వనగరమందు సేననిడి, చండ
తరాసివిభాసిహస్తుఁడై॥ ౩౫౪॥ (వ) అమ్మెయి మేరువునకుఁ బ్రదక్షిణం
బు సేసి యుగ్రుం డెదుర న్నిలుచుండె॥ (మ) కనకాద్రీశ్వరుఁ డూర
కుండె నపుడు, గ్రస్వామి చండాయుధం । బున వానిం బ్రహరింపఁ
గంతుకగతిన్, బొల్చార వతిఁణపుచున్ । మనమందు న్భయ మంది
మేరుగిరి ద, న్గాన్పించె నాభూపుఁ డా । తనికి న్సుందరనాథ భాషిత
ము నం, తం దెల్పె సాంతంబుగన్॥ ౩౩౫ ॥ (వ) అట్టి యెడ దే
వతాస్వరూపుఁడగు నామహామేరువు దాని నాకర్ణించి యతని కిట్లని
యె జంగమస్థావరాత్మకరూపద్వయంబు నాకుఁ గలదు ప్రత్యహం బు
దయకాలంబున జంగమస్వరూపంబుతోఁ జని హాలాస్యేశ్వర సేవ న్ని
యమంబునఁ జేయువాఁడ నేఁడు మోహితుండనై యట్లు సేయనైతిం
దత్ఫలంబు చేసేఁతంగుడిచితిఁ బాండ్యనాయకా నీవు తత్స్వామి పుత్రుం
డవు శంభుభక్తికీర్తిసంపత్పరాక్రమంబుల భవత్సమానుండు జగత్త్రి

యంబున లేఁడు భ_క్తిమంతుల కెల్లెడలి నలభ్యంబు లేదు మదీయ స్థావ
రరూపంబు నిర్మలం బని సమలం బని రెండు తెఱంగులు తరుణారు
ణసంకాశంబు నతిశుద్ధంబు నగు మదీయనిర్మలస్థావరరూపం బు_త్త
మంబు దానిని భేదించినం గనకం బుండు స్థపతిసంఘుంబుచే బలుతా
లం బగిల్పించి పలువితంబులగు ను_త్తమధనమ్ముల యథాకామంబుగఁ
గైకొను మని పల్కి మేరు వంతర్ధానం బొందె॥ (సీ) మేరువు వాక్యం
బు, మేదినీశుఁడు విని యతిముదితుండయి,యపుడు స్థపతి । బృందం
బుచే శిలా, భేద మొనర్పించి స్వర్ణఖండంబుల,వలసి నన్ని।గొనిభా
రవహులైన, జనులఁ బల్వుర మోవఁ బంచి యాబిలమును, బ్ర_స్తరము
ల । చే దిటముగఁ గప్పి, చెచ్చెఱ నాతఁడు మీఁదచిహ్నద్వయ, మిళిత
మైన॥ (గీ) తనదు చండాయుధంబున, దాని పైని । ముద్ర వేయిం
చి ధనముల, మోయు వార । లాదిగాఁ గలవారితో, నాత్మసైన్య।
శిబిరమును జేరె మదిలోన, శివుఁ దలఁచుచు॥ ౩౫౬ ॥ (క) తెచ్చిన
హాటక మంతయుఁ । గ్రచ్చఱ గిరితుల్యరాశి, గా నొనరింప । న్వ
చ్చికని దానినిం దా । మచ్చెరువడి మోద మంది, రందఱు జనముల్॥
౩౫౭॥ (క) కనకం బాసంగ నొక హా। యనభు_క్తికిఁ జాలునట్టు ,
లందఱు కర్దా । నినిగైకొని సుందరనా । థునిఁ బొగడిరి సర్వజను
లు,తోరపుబ_త్తిక॥౩౫౮॥ (సీ) పెక్కు పెటికలందు,నకాంచనము
నించి హయవారణోష్ట్రిఖ,రాదులందు।నె_త్తించి యుగ్ర పాం,డ్యేశ్వ
రుండు విమాన మెక్కి క్రమం బేమి,మెఱుఁగకతఁడు । సపరివారం
బుగఁ,జని మధురాపురి కెలమిఁ గదంబవ,నేశు గృహము । హేమమ
యంబుఁ జే,యించి సూర్యాంగారకాదిగ్రహంబుల , నవని సురులఁ॥
(గీ) బ్రీతుల నొనచెఁ నవు డనా, వృష్టి వాసి । యదను దప్పక వ
ర్షించె,నభ్రసమితి । పాఱులను వేలుపులనుద, త్పాండ్యవిభుఁడు।

మఱిమఱియుఁ బూజ సేసె స,మ్మదము పడఁగ॥ ౩౫౯ ॥ (క) పా
లించె నెల్ల జనులన్ । లాలించెను రాజ్యలక్ష్మి,లలితోగ్రమహా। పా
లుఁడు తత్కృతనీతిన్ । దేలెను జగ మెల్ల మోద, దివ్యపయోధిన్॥
౩౬౦॥ (వ) సర్వసద్గుణసంపన్నుం డతండు పూర్ణకాముం డగుచు॥
(మ) విగతద్వేషిణిఁ.గాను భూమిని జతు, ర్విఖ్యాతపాథోధిమ। ధ్య
గఁ బాలించి స్వకీయరాజ్యమున క, ధ్యక్షుండుగాఁ జేసె సొం।పుగఁ
బుత్రుండగు వీరపాండ్యుఁ బొరసె •, న్భూతేశసాయుజ్యమున్। జగ
దుద్ధారకసోమసుందరమహా, స్వామిప్రసాదంబునన్॥ ౩౬౧ ॥ (ఉ)
సుందరనాథు పంచదశ,శోభనలీలను జెప్పినాఁడ దీ నిం దగు భక్తి
విన్నతఁడు, నిశ్చయబుద్ధిఁ బఠించు నాతఁడున్ । డిందఁగఁ జేయుదుః
ఖముల, నిత్యసుఖంబుల నిందు వర్తిలుం । బొందు శివుం దుదన్ముని
వి, భూషణులార యశంబు రాజిలన్॥ ౩౬౨ ॥

—(*) పదునాఱవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు కణ్వాది తాపసేశ్వరులకు, ధర
ణిఁ గల్గు । విద్యల కన్నింటి, కాద్యంబునాఁబడు వేదంబు నర్థంబు,
వినిచెఁ బేర్మిన్ । నద్దాని నేసంగ్ర,హంబుగ వచియింతు ఋషులా
ర బ్రహ్మాండ,సృష్టివేళ । నుర్వి నాదిమకృత,యుగమున శంకరవాచ
కప్రణవంబు, వలన సకల॥ (గీ) వేదములుపుట్టె నవి యెల్ల,విప్రుల
భవ । కరుణవలనను గఱచిరి,గాని వాని । యందు వెలసిన యర్థ
మ,య్యఖిలమౌని । పుంగవులు తుద ముట్ట నె, ఱుంగ రైరి॥ ౩౬౩॥
(వ) తత్సమయమందు నైమిశారణ్యవాసులు కణ్వశాండిల్యాది మహ
ర్షు లభ్యస్తాఖిలవిద్యులై యొక్కెడం జేరి చింతించుచు॥ (మ) మన
కభ్యస్తము లయ్యెఁ గాదె సకలా,మ్నాయంబు లాఖ్యాతలాం।ఛనయు
క్తంబులు వాని యర్థము లవి, స్పష్టమ్ము లయ్యె న్గురుం । డన్నవా

వాఁడు లభింపఁ డయ్యె నిఁక నె,ట్లాచార్యునిం గొల్చి క్రి । న్నన జ్ఞా
తార్థుల మాదు మంచుఁ దమలో,నం దాము చింతింపుదుర్॥ ౩౬౪॥
(క) వారల యెదురం గనుపడె । హరప్రభుఁ డుత్తమర్షి, హరభ
క్తుం డ । న్పేరు గల వాఁడు వాని । స్గౌరవమున నఖిల మునులు ,
గాంచి ప్రణతులై॥ ౩౬౫ ॥ (క) ఆసన మొసఁగినఁ దానవు । డా
సీనుండై తదాన,నాబ్జమ్ములను । ల్లాసమునఁ గాంచి నేపఁగు। బా
సను దా నిట్టులు హర,భక్తుం డనియెర్ ॥ ౩౬౬ ॥ (గీ) అతులపు
ణ్యాత్ములార స,మస్తకర్మ । దక్షులగు మీరలే నిమి, త్తమునఁజింత।
నందుచున్నారు నావుడు,నాలకించి । యందఱు ముదన్వితులయి యి,
ట్లనిపలికిరి ॥ ౩౬౭ ॥ (మ) కర మామ్నాయవచోర్థకాము స్విసుట
క్తై,కాంక్షించి యున్నార మో । కరుణావారిధి యేయుపాయము
నఁ ద, త్కార్యంబు చేకూరెడిర్ । గురుతం దాని వచింపు నాఁగ
హరభ, క్తుం డప్పు డాలించి సా । దరుఁడై వారికి నిట్లనె న్వచన
మై, దర్ధ్యంబు పెంపొందఁగర్॥ ౩౬౮ ॥ (క) వినుఁడు మునీంద్రు
లు సర్వభు । వనహితమును దుర్లభమనఁ,బడు నెద్దియు దా।నినిసా
ధింపఁగఁ జనుఁ దప । మున జటులకు సర్వకార్య,ములు సేకూఱుర్॥
౩౬౯ ॥ (క) ఇతరస్థలమునఁ జేసిన । మతి మీఱిన తపము కంటె,
మించెడు పుణ్యో । ద్ధతభూమిఁ జేయఁ బడునది । వితతంబై సిద్ధి
నొందు, వేగమ యచటర్ ॥ ౩౭౦ ॥ (వ) కావున మీరట్టి యుత్త
మతపంబు సేయుండు॥ (సీ) ఇలను బుణ్యక్షేత్ర,ముల కెక్కుడౌ శివ
క్షేత్రంబు లెల్ల వి, శిష్టములయి । తారతమ్యంబునఁ, దనరియున్నవి
నిగమాంతచోదితములౌ, నభవు పుణ్య । దేశంబులందుఁ గీ, ర్తిఁ గ
న్న హాలాస్యమందు ధర్మార్దిప, దార్థములును । యోగంబువిద్య
యు,నొదవు సమష్టివిద్యానగరంబునా,నందుఁ బురము॥ (గీ) వెలయు

నచ్చోట దుర్లభ, విద్య లిష్ట । సిద్ధియును దక్షిణామూర్తి, సేవఁజే సి । పడయుచుందురు గాన నా, పట్టణమున । కమరెఁ దన్నామధే యమీ, యవనియందు॥ ౩౨౧॥ (వ) మీరు నట కరిగి మీనాక్షీ సుందరేశు లకుం బ్రణమిల్లి స్వామి దక్షిణభాగమందున్న దక్షిణామూర్తి సన్నిధిం జేరి॥ (క) తపము చర్యింపుఁడు వేదా।ర్థపరిజ్ఞానార్థమునకుఁ, దాప సులారా । యపుడే తెలియును వేద్యా । నుపమార్థము లెల్లమీ కు, నొగి వివృతమ్ముగన్॥ ౩౨ ॥ (మ) అన నాలించి నమస్కరిం చి హరభక్తాభిఖ్యావాచంయమీం । ద్రునిఁ బ్రార్థించి పురస్కరిం చుకొని వా, రుఁ బ్రాప్తహాలాస్యులై । కనకాంభోజిని నీళ్లనాడి వి లస, ద్గౌరీశ్వరాంఘ్రిద్వయం । బునకు న్మ్రొక్కి నుతించి వా రిరు పురం, బొల్పారఁ బ్రార్థింపుచున్॥ ౩౨౩ ॥ (సీ) శివుని విమాన ద, క్షిణభాగమున కరుదెంచి మునులు వట, దివ్యమూల । మందు వ్యాఖ్యాపీఠ, మందు వసించి బ్రహ్మాదినిర్జరతాప, సాళిఁ గూడి। వే దార్థముల నెల్ల, వివరించువాఁడును నయనత్రయంబును, నాల్గు బా హు । లలరు వాఁడును మౌక్తి, కాక్షమాలయు సుధాపూర్ణకుం భము జ్ఞాన, ముద్రికయును॥ (గీ) పుస్తకంబును గరములఁ, బొల్చు వాఁడు । పటికముం బుఱుడించెడు, పసగలాఁడు । నవ్యయుండును వరదుండు, నయిన యట్టి । దక్షిణామూర్తి దేవునిఁ, దారుగాంచి॥ ౩౨౪ ॥ (గీ) మదిని వెలఁ గందుచును మ్రొక్కి, మగుడ మగుడ। వి నుత వేదోక్తలౌకిక, వివిధనుతులఁ। జేసి తత్సన్నిధిని సమా, సీనులయి రి । తన్మునీశ్వరు లందఱు, దారభక్తి॥ ౩౨౫ ॥ (వ) అత్తఱి స ర్వజ్ఞానప్రదయు ద్వావింశద్బీజరూపిణియు దుర్లభయు హరభక్తోప దిష్టయు నగు దక్షిణామూర్తి మేధావిద్యను జపించుచుఁ ద్రికాలంబు లందు గంధాదులచే భక్తిపూర్వకంబుగ నర్చించి యథాసంఖ్యంబు

గఁ దర్పణంబును హవనంబును బ్రాహ్మణభోజనంబుం జేయుచుఁ బం
చాంగోపాసనంబుచేత నిట్లుపవాసపరాయణులై వేదార్థసిద్ధికి మ
హాతపంబు కార్తికపూర్ణిమయం దుపక్రమించి మఱలఁ దత్పూర్ణి
మాంతంబు దనుక నిరంతరాయంబుగ సల్పి రట్టియెడ ॥ (సీ) హాలా
స్యనాయకుం, డభవుఁడు దక్షిణామూర్తి కన్పట్టె నా, మునుల న
డుమ । నుత్తరీయోష్ణీష, యుక్తుండు పుండ్రత్రయాంకితాశేషశు ,
భాంగుఁ డమల । రుద్రాక్షమాలికా, రుచిరుండు షోడశసంవత్సరవ
యశ్శ్రీప్ర, శస్తతనుఁడు । కుండలాదిపరిష్కృ, తుండు సస్మితుఁడును
నగు నొక్కబ్రాహ్మణుఁ, డై యతండు॥ (గీ) శ్రుతివచశ్శ్రేణి స్ఫుట
ముగ, సుస్వరముగఁ । బలుకుచుండఁగఁ గణ్వాది, పారికాంక్షు। లె
ల్ల రావిధిఁ గనుఁగొని , యెంతయు మది । నబ్బురముపడిని శ్రేష్టు,
లైరి మఱియు॥ ౩౭౬ ॥ (క) వననిధి పూర్ణేందూదయ । మును
గనుఁగొని యెసక మెసఁగు, పోలిక వెలసెం । బెనుపై మౌనుల మో
దం । బను నిర్ఝర మంత కంత, కాశ్చర్యముగన్॥ ౩౭౭ ॥ (గీ)
మౌను లందఱు భువి నొక, మాటు మ్రొక్కు । జనుల సకలాపదలఁ
బాపి, సత్యముగను । విద్య నొసఁగెడు పాదార, విందములకు। మ్రొ
క్కు మ్రొక్కని సాగిలి, మ్రొక్కి రపుడు॥ ౩౭౮ ॥ (మ) కరుణా
దృష్టిని గాంచి వారలకు న,క్కాణించె లోకోజ్జ్వల । ద్గురుఁ డింపొం
దఁగ మీ యభీష్టవరముం , గోరుండు శీఘ్రంబుగా । వరవాచంయ
ములార మచ్చరణశ, శ్వద్భక్తులారా యనన్ । ధరణీదేవత లానుడి
న్విని ప్రమో,దప్రస్ఫుటస్వాంతులై॥ ౩౭౯ ॥ (సీ) అపు డుత్థితులు
ను బ,ద్ధాంజలిపుటులును నగుచు నిమ్మెయిఁ బల్కి,రఖిలగురుఁడ।సర్వ
హితార్థంబు, సకలవేదార్థంబు నిప్పు డెఱింగింపు , మీశ యను
కుఁ। గరుణాకరుండగు,గురుమూర్తి హాలాస్యనిలయమహాలింగ,నికట

మందు । నాసంయమీశ్వరు , లందఱు వినుచుండ నతిగూఢమైన వే ,
దార్థ మెల్లఁ॥ (గీ) బలుకఁ దొడఁగె నతఁడు , భవ్యవాగ్వైఖరి ।
వినిన మాత్ర నఖిల, వృజినములను । బాప నోపు వేద , పరమరహ
స్యంబు । నాలకింపుఁ డనుచు , నాదరమున॥ ౩౮౦ ॥ (వ) ఈప
రతరలింగంబు స్వాయంభువోత్తమోత్తమంబునిఖిలనిగమంబులకుఁగా
రణంబుం దదర్థస్వరూపంబు నగును వేదాంతంబు లెల్ల నొక్కండు
నద్వితీయుండుఁ బరబ్రహ్మంబుఁ బరాత్పరుండు సచ్చిదానందస్వరూపుఁ
డుఁ బరిపూర్ణుండుఁ బరమజ్యోతిర్మయుఁడు ననిసనాతను సుందరే
శు నుగ్గడించెడు వేదం బొక్కటియ వేదార్థం బొక్కటియ మైనను
శాఖాభేదంబున బహుభేదసమన్వితంబులయిన వేదంబు లనంతంబు ల
య్యె వాని యర్థంబులు నట్లయ్యె నిట్లగుట సుందరేశ్వరుని మాయనే
కాని స్వరూపంబునం గావు హాలాస్యనాయకదేవుండు తొలుత నలు
వను సృజించి సస్వరూప సముద్భవంబులగు సకలవేదంబుల నొసంగె
నవల వాని కతంబున జగంబు లెల్ల వేదవిజ్ఞానవంతంబు లయ్యె నేమ
హాలింగంబు జ్యోతిర్మయంబౌ యాదిమధ్యాంతవర్జితంబౌ యాకా
శశరీరంబౌ యయ్యది పరబ్రహ్మం బని ప్రతిపాదితం బయ్యె సృష్టిస్థి
తిలయంబులకుఁ గారణం బౌట స్మృత్యంగుల నది విభాజితం బయ్యె
మఱియును నద్దానికిం గ్రమంబుగ నధోభాగమం దాత్మ తత్వంబును మ
ధ్యభాగమందు విద్యాతత్వంబు నగ్రభాగమందు శివతత్వంబు నున్నయ
వి యీభాగంబులం దెల్లను సర్వతత్వంబను నది సముత్థితం బయ్యెబ్ర
హ్మయు విష్ణుండు రుద్రుండు సర్వకారణంబగు నీశుండుం దత్వాధిపు
లుగ సర్వవేదంబులందుఁ బ్రోక్తంబయ్యె నిదియునుంగాక యాత్మత
త్వంబున నకారంబును విద్యాతత్వంబున నుకారంబును శివతత్వంబున
మకారంబును సర్వతత్వంబున సబిందునాదంబు నుద్భవించె నిట్లు ప్ర

ణవోత్పత్తి వల్కం బడియెసమస్తంబగు నాప్రణవంబువలన వ్యస్త
మంత్రంబులును సమస్తమంత్రంబులును వ్యక్తంబు లయ్యె భూరాది
వ్యాహృతులు శివాజ్ఞ మెయి జనియించె వానివలనం గ్రమ్మఱసమష్టివ్య
ష్టిరూపిణియుఁ ద్రిపదయు వేదజననియు వాంఛితార్థప్రదయు నగు
గాయత్రి సముద్భూత యయ్యె దానివలన ఋగ్యజుస్సామాథర్వవే
దంబులు హాలాస్యేశ్వరాజ్ఞ వలన నుత్పన్నంబు లయ్యె మఱల బహుభే
దంబుల వేదంబులు విస్తారితంబు లయ్యెఁ బ్రణవాదిమహామంత్రంబులు
ను గామికాద్యాగమంబులును హాలాస్యేశ్వరు నూర్ధ్వముఖంబు నుం
డి జనించె మఱియు నేకవింశతిభేదయుక్తంబగు ఋగ్వేదంబు దేవదే
వుని తత్పురుషాఖ్యముఖంబు నుండి యుద్భవించె నేకశతభేదాన్వితం
బగు యజుర్వేదం బఘోరముఖంబు నుండి యుత్[illegible]బయ్యె సహస్ర
భేదపూరితంబగు సామవేదంబు వామదేవముఖ[illegible]ండి పొడమె న
వభేదాంచితంబగు నధర్వవేదంబు సద్యోజాతము[illegible]బు నుండి నిర్గ
తం బయ్యె వేదవైభవంబుచేఁ జతుర్విధవర్ణాశ్రమధర్మంబులును వి
విధయజ్ఞంబులును బ్రవృత్తంబు లయ్యె వానిని వేదార్థంబుగా బుధ
శ్రేష్ఠు లెఱింగెదరు సమస్తవేదభాగంబు ద్వివిధంబు మొదలిది కర్మ
కాండాఖ్యంబు రెండవది జ్ఞానకాండాఖ్యంబు నయ్యెఁ గర్మకాండగ
తవాక్యంబు లేతన్మహాలింగపూజను బోధించుచున్నవి జ్ఞానకాండగత
వాక్యంబులు సచ్చిదానందాత్మకహాలాస్యనాయకరూపంబు నిరూపిం
చుచున్నవి విష్ణ్వాదిసర్వదేవతలు నీశ్వరు నంశంబులు సర్వవ్యాపియగు
మహాదేవుండు తా నంశిగాఁ బ్రకీర్తితుం డయ్యె సర్వదేవతలకు నే వి
విధహవిస్సులు వేల్వం బడు నవియన్నియు నంశియై గ్రహించుచుఁ ద
త్ఫలముల నొసంగుచున్నాఁడు అగ్నిష్టోమాది హయమేధావసానయ
జ్ఞంబులును వేదోక్తంబులైన సర్వనిత్యనైమిత్తికకృత్యంబులును గా

మ్యకర్మంబులును సర్వతత్వాలయుండగు హాలాస్యనాథుని నానావిధసపర్యలు నాఁబడు నిందుఁ జర్చింపం జనదు వెండియు నొక్కరుండు బ్రహ్మంబు నద్వితీయుండు సచ్చిత్సుఖాత్ముండు నిష్కలుండు నిర్మలుండు శుద్ధుండు శివుండు సూక్ష్ముండు నిరంజనుండు దేవాదిభూతుండు రుద్రుండు విశ్వాధికప్రభుండు సర్వజ్ఞుండు సర్వకర్తయు సర్వకారణంబు నీశ్వరుండు ననాదినిధనవస్తువుఁ బరాపరవిహీనుండుఁ బరమాత్మస్వరూపుఁడుం బరమజ్యోతియుఁ బరతరుండు నిష్ప్రాప్యుండుఁ బరతత్వంబు నప్రమేయుండు ననుపముఁడు నని ప్రామినుకులు జీవన్ముక్తిపురీశ్వరుని వక్కాణించు నవి యెవ్వారలు గురుకారుణ్యంబున మహాలింగస్వరూపియుఁ గదంబవననాయకుండు నగు నీశుండ తత్వమస్యాదివాక్యంబులచేఁ బ్రతిపాద్యుం డని యుపనిషత్తుల వలన నెఱుంగుచున్నారో వార లెల్లరు హాలాస్యేశ్వరానుగ్రహంబుమై శోకవర్జితులగుచున్నారు గానఁ గాండద్వయార్థంబు సర్వలోకోత్పత్తికి మున్నె సముత్థితుం డగు మీనాక్షీనాథుండ యగును॥ (క) వేదోక్తసకల కర్మము । లాదరణంబున నొనర్ప, నగు నట్టిఫలం । బీడెస నొందును మీనా ।క్షీదేవీశ్వరుని పూజ, చే జనుఁ డరయన్॥ ౩౮౧ ॥ (క) వేదాంతజ్ఞానజఫల । మీదేవునిఁ దలఁచి నంత, నే సమకూరు । న్నేదెంతయు సిఁదియ మిట । భూదేవతలార సత్య , ము వచింపఁబడెన్ ॥ ౩౮౨ ॥ (వ) వెండియుఁ గర్మాచరణంబు వలనఁ జిత్తశుద్ధి గల్గు నద్దాన ధర్మంబులు శమదమాదులు యమాద్యష్టాంగయోగంబులు నాఁ బడుజ్ఞానాంగంబులు వొడము నఖిల జ్ఞానాంగంబులలో భక్తిమై శివలింగంబు ప్రతిష్ఠించి దాని నర్చించుటయు శివస్థానంబు నర్చించుటయు శివభక్తుల సేవించుటయు మూర్ధంబునం దొండెఁ గంఠంబునందొండెఁ గర్ణంబులం దొండె రుద్రాక్షంబు

ల ధరించుటయు నగ్నిరిత్యాదిమంత్రంబులచే భస్మోద్ధూళనంబు సేసి
కొనుటయు లలాటాదిప్రదేశంబులందుఁ ద్రిపుండ్రంబుధరించుటయు వే
దవేదాంగనిష్ఠుండైన గురుని కుపచరించుటయు వరిష్ఠమ్ములని నుడువం
బడియె నిట్లు మతిమంతుండు జ్ఞానాంగంబుల నెఱింగి సతతం బనుష్ఠిం
చునది యితరమార్గోదిత ధర్మమ్ముకంటె స్మార్తధర్మంబు మే
లుస్మార్తంబుకంటె వైదిక ధర్మంబు శ్రేష్ఠంబు దానికి నుత్తమంబు
కానం బడదు ముక్తికారణంబగు ధర్మాధర్మ విభాగంబుం దెల్పు
స్మృతిశ్రుతియు ననుగమించుటం జేసి వేదంబె ప్రమాణం బయ్యె॥ (క) స
ర్వం జగచ్ఛివమ్మను న । ఖర్వజ్ఞానం బొసంగుఁ, గడుభోగముల।
న్నిర్వాణంబును దత్సమ । మ్మర్విని లేదరయ నధిక, మాజటులారా॥
౩౮౩ ॥ (చ) అని గురుమూర్తి పల్కె ముని, హంసమనమ్ములనం
టి యింక మీ । కనఖిల వేదపుంజముల, గూఢతరార్థ మెఱుంగుజ్ఞా
న మ । బ్బ ననివచించి లింగమునఁ, బొల్పగు శంభుఁడు భూమిదే
వతా । తనుఁ డపిధాన మొందెనటఁ, దాపసు లందఱుఁ గాంచుచుం
డఁగనె॥ ౩౮౪ ॥ (గీ) పిదపఁగణ్వాదిభూసురు, ల్మదము మీఱ।
నానిమేషంబునన కర, స్థామలకము । భంగి నెఱిఁగిరి కడు సుల,
భముగ మిగుల । నద్భుతంబైన సర్వవే, దార్థ మచట॥ ౩౮౫॥ (క)
ఇది హాలాస్యనివాసుని । పదియాఱవ లీల యొక్క, పరి విను సుగు
ణా । స్వదజనములకు శివజ్ఞా । నదము వచించితిని మౌని, నాయకు
లారా ॥ ౩౮౬ ॥ (వ) అని యగస్త్యుండు దెల్ప విని వసిష్ఠాదుల
వ్వలి లీల నెఱింగింపుమనుటయు॥ (మ) అపవర్గోన్నతసౌధసంచర
ణవాం, ఛాంచత్స్వభక్తవ్రజా । నుపమాగణ్యకృపాదృగాకృతిమనో,
జ్ఞోదగ్రనిశ్రేణిదా । తపనీయాంశుకవిద్యుదంగజలదో, ద్భాసిప్రభావు
జ్యావ । జపిపాపప్రకరార్తినాశకరవా, త్సల్యాకరా శ్రీకరా॥ ౩౮౭॥

(క) సచ్చిత్సుఖాత్మ సకలవి । యచ్చరరాక్షసరోజ, హంసనిశే
శా । సచ్చరితవిమలితత్రిజ । గచ్ఛయ రాధామనోజ్ఞ, కాంతాకాం
తా॥ ౩౮౮ ॥ (మాలినీ) నవకనకసుచేలా, నందగోపాల బాలా। ర
విశశియుగనేత్రా, రాధికాప్రాణమిత్రా । వివిధగుణనిధానా, వృష్ణి
వంశప్రధానా । భవహృదయవిదారీ, పాండవాభీష్టకారీ॥ ౩౮౯॥

(గద్యము)

ఇది శ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రవేశ శ్రీరాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమలశెట్టి సుబ్బన్నదాసపౌత్ర శ్రీనాదన్నదాసపుత్ర సుగుణావాసజగన్నాథదాసప్రణీతంబయిన శ్రీహాలాస్యమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందుఁ దటాతకాజననంబును విద్యావతి జనకోపదిష్టయై మీనాక్షీదేవి ప్రసాదంబు వడయుటయుఁ బతంజలిముఖమునీశ్వరులు సోమసుందరనృత్తంబు దర్శించుటయుఁ గుండోదరభుక్తియు నన్నగర్తాపగానయనంబును సప్తసాగరావిర్భావంబును మలయధ్వజదర్శనంబును నుగ్రపాండ్య జననంబును వలయాద్యాయుధప్రదానంబును సముద్ర తాడనంబును వాసవమౌళిభేదనంబును సోమవార వ్రతవిధియు సోమవారవ్రతోద్యాపనంబును మేరుకాంచన హరణంబును గణ్వాదిమునీశ్వరులకు వేదార్థంబుపదేశించుటయు ననువృత్తాంతంబులం గల

ద్వితీయాశ్వాసము

సమాప్తము.

శ్రీరస్తు

హాలాస్య మాహాత్మ్యము.

తృతీయాశ్వాసము.

—(*) పదునేడవ లీల. (*)—

(క) శ్రీమద్వేంకటగిరిపుర । ధామా రాధామనోజ్ఞ, ధా
మా లోక । స్తోమాదికారణావ్యయ । ధామా శ్రీకృష్ణనామ, దై
త్యవిరామా॥ ౧ ॥ (వ) చిత్తగింపు మగస్త్యమునిపుంగవుండు వసి
ష్ఠాదులం గాంచి దయాకరుండగు హాలాస్యనాథునిచేఁ జేయంబడిన
నవరత్నవిక్రయరూపలీలను సంగ్రహంబునం జెప్పం దొడంగె॥ (సీ)
వీరపాండ్యాఖ్యమ,హారాజు భూమిని.బాలించె నితనికిఁ, బల్వురైన।
యన్వయరత్నంబు,లగు మహిషులు గల రాతండు వారల, యందుసు
తునిఁ । గనకయవిధివశం,బున నంతిపురవుకాంతలయం దసద్గుణ,తన
యులఁ గనె । నంతట నష్టమి, యందుఁ జతుర్దశియం దిందువార
ము,నందు మిగుల॥ (గీ) భక్తిమీనాక్షి హాలాస్య,పతిని బూజ। సేసి
లక్షణయుక్త న, శేషసుగుణ । యుతునిఁ దనయుని రాజ్ఞియం, ద
తులు భూమి । పతి వడసె సుందరేశకృ, పాబలమున॥ ౨ ॥ (ఉ)
ఆగత మయ్యెఁ బుత్రునికి, నైదవవత్సర మంత వేఁటపై । రాగిలివీ
రపాండ్యనృప, రత్నము కానఁ జరించు నొక్కచో । నేగ సురాల
యంబునకు, నెంతయు వ్యాఘ్రహతిప్రమీతుఁడై । భోగినులందుఁ గ
ల్గిన కు, బుద్ధి కుమారు లనేకు లాపయిన్ ॥ ౩ ॥ (గీ) నాయకుఁ
డు లేమిఁ గోశంబు,నం జెలంగు । ద్రవ్య మెల్లను మెల్లనఁ, దస్కరిం
చి । స్వాపరాధంబుఁ దలఁచుచు,నన్ని దిశల । కరిగి రప్పుడుసాధ్వ

సా, క్రాంతు లగుచు॥ ౪ ॥ (సీ) కొందఱు మంత్రు లా, కొమరు
నిఁ గొని వచ్చి యోలమునం బెంచు,చుండి రట్లు । ఆదొమ్మి యంత
యు, నడఁగిన పిమ్మటఁ గొన్ని గజమ్ములఁ,గొన్ని యశ్వ । ములను
గొందఱు సుయో, ధులఁ గూడి మూలసైనికు లేగుదెంచి రా,నృపకు
మారు । నభిషేకమునకయి, యపుడు మంత్రులు కిరీటమును జేయిం
ప ను,ద్యములయిఘన॥ (గీ) భాణ్డనిలయంబునకు నేగి,పడయక ధన।
మించు కేనంత నందఱు,మేమి సేత •। మిప్పు డేరీతి ధనము చొ, ప్ప
డును మనకు । మఱు లెచట దొరకొనెడు నో , మన మెఱుఁగము॥
౫ ॥ (చ) ఇతని ధరిత్రికిం బతిగ,నిప్పుడు సేయక యున్ననాసుధ్వం।
సితముగ రాజ్య మీవసుధిప, శేఖరపుత్రుఁడు మీనలోచనా । న్వితుని
యనుగ్రహంబున జ,నించెను గావున నాతఁ డన్నియున్ । గృత మతి
నైమె యొసంగ కెట,కేగడు రండని యంద ఱప్పుడున్ ॥ ౬ ॥ (మ)
కొమరు న్దోడ్కొని వచ్చి స్వామి కడకుం , గొండాడుచు న్మౌళికి
తా । ము మహాదేవునికి న్సుభక్తమతిఁ జే,మోడ్పించి యాపుత్రుచే।
నమర న్సన్నిధిఁ గూరుచుండిరి యశే,షామాత్యు లత్యంతచిం । తమ
నోబ్జంబు మొగుడ్చుచుండ సదయా, త్మ న్శంకరుం డత్తఱిన్॥ ౭ ॥
(శా) సాలంకారమునై మనోజ్ఞ మగు వై,శ్యాకారముం దాల్చి ర।
త్నాళీపూరితభస్త్రి మూపుపయి నొ, య్యం దాల్చియే తెంచి తా। లీ
ల న్మంత్రుల కెల్ల నిట్లనియెఁ గా,ళీభర్త నేర్పొప్ప మీ । రేలా శో
కసమేతు లైతి రన వా,రిష్టంబునుం దెల్పుడున్॥ ౮ ॥ (క) మీ శెట్టి
శ్రేష్ఠ మణులను । గోరితిరో వాని నెల్లఁ,గొనుఁ డిచ్చెద నా। వార
ది విని పలికిరి ముద ।, మారెడు నుల్లముల వైశ్య,హంసుని కంతన్॥
౯॥ (క) మకుటమున కుచితరత్న । ప్రకరముల నొసంగు మాకు ,
గ్రక్కున నని యా । యకలుషమంత్రులు వలుకఁడుఁ । బ్రకటాన

ఘ్యణాంబులైన, పావనమణులకు॥ ౧౦ ॥ (గీ) చూపి చెప్పంగఁ దొ
డఁగ వై, శ్యుండు వాని । లక్షణమ్ముల నిట్లని, లలితభణితి । వలుఁ
డు నాముస్న దానవ, వరుఁ డొకండు । ముజ్జగంబులఁ బాలించె,
ముదితుఁ డగుచు॥ ౧౧ ॥ (సీ) వాని శల్యం బయ్యె, వజ్రంబు గాను
దంతంబులు ముక్తాఫ, లంబులుగను । క్షతజంబు పద్మరా, గంబుగ రో
మము లై వైడూర్యములుగఁ గ, వ్యమ్ము విద్రు । మముగ నేత్రములు
నీ, లములుగఁ బిత్తమ్ము మరకతముగ నయ్యె, మంత్రులార । కఫమ
య్యెఁ బుష్యరా, గంబుగ మేదస్సు గోమేదకంబయి, కొమరు మిగిలె॥
(గీ) వజ్రమౌక్తికములు విప్ర, వర్ణజములు । శోణరత్న ప్రవాళము,
ల్సొబగు మీఱు । రాజజాతీయములు నని, రత్నవిదులు । పలుకు చు
న్నారు మఱియును, వార లరసి॥ ౧౨॥ (సీ) ప్రకటంబుగాఁ బుష్య, రా
గగోమేధికవైడూర్యములు వైశ్య, వంశ్యము లని । యింద్రనీలము రు
చి, యుండు మరకతంబు శూద్రజాతి యఁటంచు, సూరు లంద్రు। వానిస
త్వగుణోద్భ, వములు ముక్తాస్ఫటికములు రాజసజని, తములు విద్రు। మ
మ్ములు గోమేద, మాణిక్యములు తామసభవమ్ము లంజనా, శ్మ ప్రభృ
తులు॥ (గీ) వాని రాజసజనితము, ల్వజ్రపుష్య । రాగవైడూర్య
ములు మఱి, రాజసమ్ము । తామసమువలన న్మర, తకముసత్వ । సం
కలితమయి జనియించె, సచివులార ॥ ౧౩ ॥ (వ) ఇట్లువలాహ్వ
య దానవు నంగభేదంబుల వలన రత్నము లుద్భవించెననవుడు నామం
త్రు లాకర్ణించి సాద్భుతులై యిట్లనిరి॥ (మ) వలనామాసురుఁ డె
ట్లు సంపఁబడెఁ ద, ద్వర్ష్మప్రతీకంబుల । న్గలిగె న్సన్మణిబృంద మెవ్వి
ధమున, నైవ్వశ్యోత్తమా యున్న రూ । పెలమిం జెప్పఁ గదయ్య మా
కు విన్నఁగా, నిష్టంబు సంధిల్లెనాఁ । బలుకం బూనె నతండుమం
త్రులకు వా, క్ప్రౌఢిగల్భశ్రీ మేపారఁగన్॥ ౧౪ ॥ (మ) దను

జేంద్రుండు వలాభిధానుఁడు మహా, దార్యుండు బాల్యంబునం । దు
నుమానాథుని భక్తి గల్గి కవిస, ద్బోధ న్దపంబుం బూన । ర్వను దాఁ
బూని సితాద్రి కేగిహరుని, న్ఫాలాక్షుని న్గూర్చి చే । సెను నిష్క
ల్మషచిత్తుఁడై హరునికి, న్సేవల్మనీంద్రాళితోఁ ॥ ౧౫ ॥ (క) గం
ధము మొదలగు కాన్కల । నిందుమకుటుఁ బూజసేసె, నీశ్వరుఁడు
ముదం । బందియపుడు వలదానవు । ముందట నావిర్భవించి, మురి
యుచుఁ బలికెన్ ॥ ౧౬ ॥ (గీ) దానవేశ్వర నీదగు, తపముఁ బూజ।
నమును భక్తినిగనఁ గల్గె, నాకుఁ బ్రీతి । నిపుడు నీవాంఛితం బెల్ల,
నిత్తు దాని । నడుగు మన రెండు వరముల, నతఁడు వేఁడె ॥ ౧౭ ॥
(చ) కలహమునం దవధ్యుఁడను, గావలయు న్మఱియు న్ఘనంబు లౌ।
వెల గల లోహ గావలయు, వింతగ మత్తనుజాతధాతువు । ల్వలసి
తి వీని రెంటి నన, వానికి నట్లవుఁ గాక యంచుఁ దాఁ । బలికియదృ
శ్యుఁడయ్యెను శు, భప్రదుఁ డీశ్వరుఁ డంత మీఁదటన్ ॥ ౧౮ ॥ (చ)
హరుదయ వాఁ డవధ్యుఁడుగ , నయ్యెవిరోధులకుం దదంగజా । త
రుచిరధాతువు ల్మణులు, తప్పక నయ్యె వరంబు నీగతిం । బౌరసివ
లుండు లోకములు, మూటికి ఱేఁడయి యేలె వాని ని । జరపతి
పోరులం గెలువఁ, జాలక యోటమిఁ జెందుచుండఁగన్ ॥ ౧౯ ॥ (వ)
ఆసమయంబున వీరపత్నియగు శచీదేవియు గర్వంబు దక్కి చిరకాల
ముండె సమస్తదేవతలకు నవధ్యుండు నజేయుండును మహా బలంబున
నైరావతవిషాణంబు పగిల్చిన వాఁడును నగు వలాసురుం దగిన వెర
వునఁ జంపందలంచి యింద్రాదిదేవత లందఱు బవరంబునకుం జొచ్చి
వాని మగంటిమికి నెంతయు నోర్వక యాయుద్ధంబుల వదలి వాని డ
గ్గఱం జేరి యిట్లనిరి ॥ (సీ) వలదానవా నీవు , బలపరాక్రమములఁ
గన్నాకవైతిజ, గత్త్రియమున । మేము నీదు మగంటి, మికి మెచ్చి

నారము కోరుము వరమొన, గూతుఱ మనిన । వేల్పుల వాక్యంబు,
విని నవ్వు చసురుండు కయ్యమునం దెంత, గలదో శక్తి । వరదా
నమందును, వఱలు నంతియ మీకు నేనిత్తును వరమ్ము, నిక్కముగ
ను॥ (గీ) వేఁడుఁడీ మీరు నావుడు, వేగ వాస । వాదివిబుధులు వ
లికిరి, యతనిఁ గాంచి । మామఖశ్రేష్ఠమం దగు, మా పశువుగఁ। ద
ప్ప కీవన విని వల, దానవుండు॥ ౨౦ ॥ (మ) ననుఁ బ్రార్థింపుచును
న్న వేలుపులకు, న్సాధ్యుండఁగాఁ నైతి ని । త్తనువుం జూడఁగఁ జంచ
ళంబు, పౌరయు, స్థాన స్వరఖ్యాతి యి । ట్లని చింతించుచు మాటిమా
టికి మది, స్థానంబున న్మించి తా । ననియె న్సర్వ బుధావతంసు
లకు దై, త్యాధ్యుండు గంభీరతఱ॥ ౨౧ ॥ (ఉ) ఈరలు కోరినట్టి
వర, మిచ్చితి నిక్కముగాను జన్న మిం । పారఁగఁ జేయఁ బూనుఁ
డుర, యంబున నేనును వత్తు మీమఖా । పారఫలంబు సిద్ధిఁగనఁ, బా
కవిరోధిముఖప్రసిద్ధబృం । దారకులార యంచు వల, దానవుఁ డిట్లు
వచించి యాపయిఱ॥ ౨౨ ॥ (మ) సరగం బుత్రునియందు నాత్మ
విభుత, న్సంధించి యాపై వలా । సుఱుఁ డాత్మీయపురంబు వెల్వడి వ
డి, న్సుత్రామసంయుక్తని । జఱరు లెచ్చోటి మఖం బొనర్చుఱటకు
వాం, ఛం బూని రప్పాండుభూ । ధరముం జేరి సుపర్వులం గనిమ
హా, దారుండు దా నిట్లనుఱ॥ ౨౩ ॥ (గీ) ఏతదధ్వరకర్మఱమ్మం,
డేఁ బశువుగ । నగుచు నున్నాఁడ ననుఁ గట్టఁ, దగిన యూప । ము
నరుపుఁడు నాఁగ నెల్ల ది, వౌకసులును । విని యతనిథైర్య మహిమ
కు, వెఱఁగుపడుచు॥ ౨౪ ॥ (క) వలుఁదా సత్యమె వ్రతముగఁ। గ
ల యాతఁడ వైతి వీజ, గత్త్రియి నీకుం । దలఁపఁగ సముండు లేఁ
డను । చలరించిరి వాక్ప్రమత్త్రి, యన్నేర్పరులై॥ ౨౫ ॥ (గీ) ఆ
పురుషమేధనామక, యాగమందు । యష్టగా వజ్రి సప్తమ, హాషఱ

లు వర । ఋత్విజులుగాఁగ నయి ముని, వృషభు లార్యులు । గడఁ
గిరొనరుప వేదో క్త, కర్మ ములను॥ ౨౬ ॥ (మ) దనుజుం డావల
యూపబంధవిధికిం, దానీతుఁడై సంస్మరిం । చెను యజ్ఞప్రభు నిం
ద్రిమూర్తిని విరిం, చి శ్రీశముఖ్యార్చితుం । దిననాథేంద్వన లాంబకు
న్హరుఁ బర్హు, న్దివ్యప్రభావాఢ్యు నం । త నుమానాథుఁడు భక్తవ
త్సలుఁడు ప్ర, త్యక్షంబుగా సత్కృపన్ ॥ ౨౭ ॥ (గీ) యూపబం
ధానుమతి వాని, గొసఁగె నపుడు। దర్భమయ దామమున దృఢ,తరము
గాను । గట్టఁబడి యూపమున వాఁడు, గ్రాలెనూలి । దారమునఁ
గట్టఁబడు మృగేం,ద్రింబుఁ బోలె॥ ౨౮ ॥ (సీ) ఆవల్లఁ బశుమార,
ణార్థ మాజ్ఞాపింపఁ బడియెడు దృఢతర,బలుర చేత । మిగుల బాధి
తుఁ డయ్యు,మించెను బ్రీతుఁడై వలుఁ డప్డు విశసింపఁ, బడుచు నుం
డ । నింద్రియస్తోమస,హితుఁ డయ్యు నాతఁడు సుప్రసన్నముఖుఁడు,
సురుచి రాఖి । లాభరణపరిష్కృ,తాత్ముఁడునై కల్పభూజంబు పగి
దిని,భువిని బ్రాలెఁ॥ (గీ) గుసుమవర్షంబు గురిసెను, గులిశభిన్న।వ
లుని దృఢతర దేహంబు, వలన నుండి । వపను గష్టంబుచేఁ దీసి , వ
హ్నియందు । వేలిచిరి ఋత్విజులు వేద, విహితరీతి॥ ౨౯ ॥ (క)
దనుజుఁడు తేజోమయుఁడై । చనియె నజునిలోకమునకుఁ, జయ్యన ది
వ్యాం । గనలు దనుఁ గొల్చి రాఁగా । ఘనరత్నవిమాన మెక్కి ,
కడువేడుకతోన్॥ ౩౦ ॥ (వ) సత్యవిశుద్ధుండగు దానవుని పరిశుద్ధ
కర్మపున వాని శరీరావయవమ్ము లెల్లరత్న మ్ము లయ్యె నిట్లు వాని
మేనం గలిగిన యీపావనరత్న మ్ములు తొమ్మిది రాజులకుం దాల్పఁ
దగిన వయ్యె నశుద్ధంబులగు నస్థిమాంసాదులు తాఁకందగని వగు
చుండ నవి పావనమ్ము లెట్లయ్యె నని యందు రేని వచింతు వినుండు॥
(క) ఏనాఁడు ధర్మమునకై । జీవితమును విడుచు వలుని, చెల్వాన

భువిలో । నావాఁడు పుణ్యుఁ డగుటం । బావనములు వాని వైన, ప్రకటాంగంబుల్ ॥ ౩౧ ॥ (వ) ఇఁక వారక్రమంబున మాణిక్యాదిమణుల వచించుచున్నాను భానువారమందుఁ గెంపును సోమవారమందు ముత్తియమును భౌమవారమందుఁ బవడంబును బుధవారమందు మరకతంబును గురువారమందుఁబుష్యరాగంబును శుక్రవారమందుఁ వజ్రంబును మందవారంబునందు నీలంబును భానువారమందు గోమేదకంబును సోమవారమందు వైడూర్యమును బరీక్షింప వలయుఁ బద్మంబును మాలతీపుష్పంబును రక్తకైరవంబును గదళీపుష్పంబునుజాతికుసుమంబును గమలంబును గృష్ణచందనంబును గల్హారమ్మును శ్వేతమందారమ్మును శిరస్సునందు శుచిధర్మపరాయణుండై పరీక్షకుండు దాల్పవలయును పరిశుద్ధచేలంబు గప్పిన పీఠమ్ము నొకనిర్మల ప్రదేశమ్మునం దుంచి దానియందు మాణిక్యాదిరత్న మ్ముల వలయాకారమ్ముగ నుంచ వలయును పద్మరాగమును మధ్యముననుంచి ముత్తియములు మొదలగు నవి పూర్వాది దిక్కులందుఁ గ్రమంబుగ నుంచి యచ్చటచ్చట వాని నర్చింపవలయును సూర్యాదిగ్రహంబుల నియమంబున నర్ఘ్యో పుష్పంబుల నర్చింప వలయును ॥ (సీ) పద్మరాగమునకు, భానుఁడు విమలముక్తాఫలంబునకు న, క్షత్రవిభుఁడు । పగడంబునకుఁ దగ, భౌముఁడు మరకతమునకు బుధుండును , బుష్యరాగ । మునకు గురుఁడు వజ్ర,మునకు శుక్రుఁడు వినిర్మలనీల మణికిని, మందుఁడు మఱి । గోమేదవైడూర్య, నామరత్నములకు రాహుకేతువులును,రమణ మీఱ॥ (గీ) నయిరి యధిదేవతలు గాఁగ,నాదరమున । నేనిఁక వచింతుఁ బూర్వోక్త,నిఖిలరత్న । లక్షణంబులఁ దద్జ్ఞాన,లాభమునకు । మం త్రివరులార వినుఁ డప్ర, మత్తబుద్ధి॥ ౩౨ (వ) ఇల నేరత్నము లున్నవో యరయఁగా, నేలోహసద్ధాతువుల్గల

ంబో వానిని వజ్రమన్నిటిని వేగం బ్రదెంచు నాయన్నియు । నృపులిమి న్వ
జ్రముఁ బ్రదెంపఁ జాల వగుట, న్వజ్రంబు రత్నవ్రజం । బులలో నె
క్కు డటంచుఁ బల్కిరి తగం బ్రోద్యన్మనీషాయుతుల్ ॥ ౩౩ ॥ (గీ)
వలదధీచుల శల్యము, ల్వడెనొ యెచట । నెచట నచ్చట నచ్చట, నెసఁ
గు కోస । లాదిబహుదేశములయందు, నమలవజ్ర । ఖనులు గా
నంగఁ బడె వివేకధనులార ॥ ౩౪ ॥ (వ) కోసలదేశజనిత వజ్రమ్ము
శిరీషపుష్పశోభంబు కళింగభవమ్ము పీతవర్ణంబు మతంగ జనితమ్ము
మల్లికాసమంబు హిమవద్గిరిజమ్ము శ్వేతవర్ణంబు మహారాష్ట్రోద్భ
వమ్ము రక్తవర్ణంబు సౌవీరజనితమ్ము నీలవర్ణంబు పౌండ్రసంజాత
మ్ము త్పలవర్ణంబు మగధజమ్ము పింగళవర్ణంబు దేవతాభేదంబుల
వజ్రంబులు పలువిధంబులఁ గీర్తితమ్ము లయ్యె నెట్లనిన శిరీషకదళీ వే
ణుపుష్పవర్ణంబు గల వజ్రంబు విష్ణుదేవతాకంబు పాండరమ్మయి ష
ట్కోణము గలది యింద్రదేవతాకంబు శాల్మలీకింశుకపుష్పవర్ణంబు
గలది వాయుదేవతాకంబు కర్ణికారపుష్పవర్ణము గలది వరుణదే
వతాకంబు తోయవర్ణంబు గలది బుధదేవతాకంబు నింద్రగోప వ
ర్ణంబు గలది సూర్య దేవతాకం బగ్నివర్ణంబు గలది యగ్నిదేవ
తాకంబు స్ఫటికతుల్యంబగు వజ్రంబు విప్రజాతీయంబు శశనేత్రసమం
బు క్షత్రియజాతీయంబు కదళీపత్రసంకాశంబు వైశ్యజాతీయంబు కర
వాలసన్నిభంబు శూద్రజాతీయంబు విప్రక్షత్రియవిట్ఛూద్రులు యథా
క్రమంబుగఁ దమతమజాతీయవజ్రంబును దాల్ప వలయు బ్రాహ్మణుం
డు సర్వజాతీయ వజ్రంబులఁ దాల్ప నర్హుండు ఇంద్రగోపోపమంబు
సూర్యదేవతాకంబును నమూల్యంబును శ్రీకరంబు నగు నుత్తమ వ
జ్రంబు రాజుల కారోగ్యవిజయంబుల నొసంగుట నేరాజు స్వజా
తివజ్రఖచితమకుటంబును దాల్చునతండు నరేంద్రారాధితపాదుం డ

గును గులస్త్రీల మంగళసూత్రమందు వజ్రంబు గూర్పం జనదు అ
ల్పవర్ణంబు నల్పరేఖయుఁ ద్రాసంబును గాకపదంబును బిందువున
ను నీపంచమహాదోషంబులువజ్రంబుల కుదహరింపంబడె॥ (చ) అ
వల బెడంగు మిన్కులఁ దొ, అంగని యాభరణంబుఁ దాల్చి పా। ర్థి
వుఁడు రణాగ్రమందు రిపు,తీక్ష్ణశరాళి నవిద్ధగాత్రుఁడై । యవియక
తాను బొందు జయ, మల్పమహీపతి దానిఁ దాల్చియ । ర్ణవపరి
వేష్టితంబగు ధ, రాస్థలి నేలి సుఖించువేడ్కమై ॥ ౩౫ ॥ (గీ)
అనల మురగంబు దారిద్ర్య, మును బిశాచ । గణము నపమృత్యు
వును వానిఁ గాంచి భీతి । దవ్వులనుజేర వీఁకను ము, క్తాఫలముల ।
లక్షణము పల్కెద వినుండు,దక్షులార॥ ౩౬ ॥ (వ) ముత్తియమ్ము
లు స్థలజమ్ములనియు జలజమ్ము లనియు రెండు విధంబులుకులిశవిభిన్న
వలాసురదంతపఙ్క్తి-శంఖమును మత్స్యశిరమ్మును మేఘమ్మును స్త్రీగ
ళమును వేణువును సూకరదంష్ట్రియును సర్పఫణమును గజదంతము
ను బలాకకంఠమును తెల్లచెఱుకు కణువునువరిగంబంబును శుక్తియు
ను గరటివాజిభుజంబును నను పదుమూడు చోటులం బడ నయ్యవి
ముక్తాజనకంబు లయ్యె శంఖజనితవరమౌక్తికము తెల్లనిదియును చా
వురవు గ్రుడ్డునుం బోలు నదియు నగును మత్స్యశిరోజాతమ్ము పాట
లీపుష్పముం బోలు మేఘజనిత మ్ముదయసూర్యప్రభం బోలు వనితా
బలాక కంఠములవలనను గరటవాజిభుజమ్ములవలనను జనించిన మౌ
క్తికములులేవు మిగుల నవి దుర్లభంబులు వంశోద్భవమ్ము వరమ్ముక
రంబుం బోలు సూకరదంష్ట్రాసంజాత మ్మరుణమ్ము సర్పజమ్ము నీల
ప్రభాయుతమ్ము ఏనుఁగు దంతమును తెల్లచెఱుకును వరికంబమునువీ
నివలన జనించినవి పీతమ్ములు శుక్తిజమ్ము చంద్రసన్నిభమ్ము ఇట్లు ప
దుమూడు చోటుల వలన ముత్యమ్ములు జనించు శుక్తివలనను శం

ఖంబులవలనను ముత్త్యము లనేకములు పుట్టుచున్నవి శుక్తిజంబులు
పెక్కు లౌట నధికగుణవంతము లౌటను స్తవనీయములు వైష్ణవము
నీలమౌక్తికమ్ము మహేంద్రమ్ము పీతమ్ముయామ్యమ్ము జలనిభమ్ముమా
యవ్యమ్ము రోహితమ్ము వారుణమ్ముశుభ్రిమ్ము ఆగ్నేయమ్మరుణప్రభ
మ్ము నని దేవతాభేధమ్ములవలన వన్నెలు వరుసగఁ బల్కంబడెసుతా
రత్వమును సువృత్తిత్వమునునిర్మలత్వమును ఘనత్వమును స్నిగ్ధత్వము
నుస్ఫటికత్వము నను షడ్గుణములు వీనికిఁ జెప్పంబడె॥ (మ) ఎవఁ డీస
ర్వగుణాఢ్యమౌక్తికముమై, నింపారఁగాఁ దాల్చునో । యువనిన్వా
నికి వృద్ధిఁ బొందు వడిగా, నాయుర్యశోలక్ష్మ ల । ...ద్ధివిధిం గెంపు
ల లక్షణంబు లిటపైఁ, జర్చింతు నాలింపుఁడీ । ప్రవిరాజన్మతిధిక్కృ
తేంద్రగురులా, రా మంత్రులారా యొగిన్॥ ౩౭ ॥ (వ) మక్కంబు
ను గాళపురంబును దుంబురువును సింహళంబు నను దేశంబులు వలుని
శౌర్యంబునఁ గెంపుల గనులుగఁ జేయంబడెఁ బద్మకల్హారఖద్యోతతా
రకానీలప్రభ గలవి గను దీపదాడిమబీజార్కదాడి మీకుసుమాకృతి గ
లవి గను నింద్రగోపసమంబులుగను జనించిన పద్మరాగంబులు ప్రశ
స్తంబు లయ్యె బ్రహ్మజాతి పద్మరాగము జాతరంగం బనియు క్షత్రి
యజాతిపద్మరాగము కురువిందం బనియు వైశ్యజాతిపద్మరాగముఃసౌ
గంధికం బనియు శూద్రజాతిపద్మరాగము నీలగంధియు ననియుఁజె
ప్పంబడుఁ దొలిజాతికిఁ జాయలు పది విధంబులును రెండవజాతి కె
నిమిదివిధంబులును మూడవజాతి కాఱువిధంబులు నాలవజాతికి నాల్గు
విధములు నుక్తము లయ్యెఁ బద్మకల్హారఖద్యోత దహనకోకిలాక్షులను
దీపదాడిమబీజార్కదాడి మీప్రసవంబుల నింద్రగోపంబులను బోలుచా
య ల్గలవి తొలిజాతి వనియు లోధ్రికింశుకబంధూకజపాకుసుమంబు
లను గుంజాశశరక్త సిందూరతప్తలోహంబులను బోలు చాయ ల్గల